THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Thirty-second day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 26th July, 1972.

The House met at Half-past-Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair)

BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—I am to announce to the House the following decisions of the Business Advisory Committee taken at its meeting held on 25th July 1972 :—.........

Sri C. V. K. Rao (Kakinada) :—I raise a point of order. According to Rule 266 of the Rules of Procedure and Conduct of Business:—

"The time table in regard to Bill or group of Bills as settled by the Committee shall be placed on the Table of the House by the Leader of the House or in his absence, by any member authorised.''

The decisions of the Committee should be placed by the Leader of the House or authorise some member to place it before the House, and the hon. Speaker will see that it is complied with.

(Pause)

Mr. Speaker :—Your Point of order is correct and is valid. I uphold it. Let us go to the next item.

Sri C. V K. Rao :—Leader of the House is absent in the House He should have been present in the House.

Mr. Speaker :—I am not the Custodian of the Leader of the House.

(Pause)

Sri A. Sriramulu (Eluru):—We are anxious to know the Time-table

Mr. Speaker :—A point of order has been raised It has been found valid and upheld. So, I did not proceed with it further.

Sri A. Sriramulu :—Subsequent to the formation of the Business advisory Committee two groups have been formed. We would like to know whether we shall also get representation on the Business Advisory Committee.

Mr. Speaker :—If the requisite number of people under the Rules are there, they may be recognised. Otherwise, it will not be possible for me to do it. Still, there haee been certain conventions in the matter, but we are now in tha mood of observing rules. very strictly Mild laughter ....

Sri V. Srikrishna (Mangalagiri) :—We can follow the Precedents and Conventions.

Mr. Speaker :—Procedents and conventions prevail when all the Members follow them. If even one Member raises an objection, I am the last person to violate them..........

PETITIONS PRESENTED TO THE HOUSE
re —LAND CEILINGS

Sri V. Srikrishna :—Sir, with your permission, I present the petition signed by some petitioners regarding land ceilings, under Rule 193 of the Assembly Rules.

Mr. Speaker :—You can very briefly mention about it.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఈరోజు మాన్సివ్ డెమాన్స్ట్రేషన్సు జరిగి అన్ని గ్రామాలనుంచి, రాష్ట్రము మొత్తము మీద అన్ని జిల్లాలనుంచి లక్షలమంది ప్రజానీకము ఇక్కడ ప్రదర్శించి మన హౌసుకు ఇక్కడ మీద్వారా పిటీషన్సు ప్రెజెంట్ చేయాలనుకొన్నారు లాండ్ సీలింగ్సు గురించి. దీనిలో

1. వ్యవసాయ కమతాలపై పరిమితులు విధింపుటకు భర్త, భార్య, మైనర్ పిల్లలతో కూడ అయిదుగురు సభ్యులను కుటుంబ ప్రాతిపదికగా తీసుకోవాలని.

2. ఒక యేడాది స్థిర జలాధారాల క్రింద నీటితో పండే రెండు పంటలు లేదా నీటితో పండే ఒక పంట మరియు నీటి సరఫరా లేకుండా ఒక పంటతో రెండు పంటలు పండే భూములకు చెరుకు, తమలపాకు, పసుపు లాంటి రెండు కార్ల పంట భూములకు భూసార ప్రాతిపదికపై పరిమితిని 10–15 ఎకరాల పరధిలో ఉంచాలని.

3. స్థిర జలాధారాల క్రింద ఒక నీటి పంట భూములకు పరిమితి భూసార ప్రాతిపదికపై 15-20 ఎకరాల మధ్య పరిమితిని విధించాలి.

4. అస్థిర జాలాధారాల క్రింద ఒకే నీటి పంట భూములకు పరిమితి 20-25 ఎకరాల మధ్యన విధించాలి.

5. కొబ్బరి, నిమ్మ, నారింజ తోటల పరిమితి కుటుంబానికి 10 ఎకరాలుకంటే ఎక్కువగా ఉండకూడదు.

6. ప్రయివేటు ఫిల్టర్ పాయింటు మీద ఉన్న గొట్టపు బావులక్రింద ఉన్న భూములను ప్రభుత్వ జలాధారాలతో సమానంగా పరిగణించి తదనుగుణంగా పరిమితిని విధించాలి.

7. ప్రభుత్వ జలాధారాల క్రింద ఉన్న భూములకు నిర్ణయించిన పరిమితిని మించి మెట్ట బావుల క్రింద ఉన్న భూములకు పెసురుబాటు నివ్వాలి.

8. భూసారము సగటు వర్షాపాతము ప్రాతిపదికపై మెట్టభూములకు పరిమితి 25-54 ఎకరాల మధ్య నిర్ణయించాలి.

9. అయిదుగురు సభ్యులకు మించి ఉన్న కుటుంబములో ప్రతి సభ్యునికి పరిమితిని మించి కొంత అదనంగా అనుమతించాలి. ఏమైనప్పటికి, ఎంత పెద్ద కుటుంబమైనా, పరిమితిని మించి ఒకటిన్నర రేట్లకంటే ఎక్కువ భూమిని అనుమతించ కూడదు.

10. ప్రభుత్వ భూములకు కోకో, కాఫీ. టీ, రబ్బర్ తోటలకు మినహా పరిమితి చట్టములోని మినహాయింపులన్నీ తొలగించాలి.

11. 1970 జనవరి 1వ తేదీ నుంచి పరిమితి చట్టమును వర్తింపచేయాలి.

12. పరిమితి చట్టమునుంచి తప్పించుకొనే దృష్ట్యా జరిగిన బదలాయింపులన్నీ పరిమితులు నిర్ణయించే సందర్భంలో చెల్లనేరవని ప్రకటించాలి.

13. ఈ చట్టాన్ని అమలుపరచే బాధ్యత నిరంకుశ పరిపాలనా యంత్రాంగానికి వదలకూడదు. ప్రజాసహకారముతో ప్రజాకమిటీల ద్వారా అమలుపరచాలని కోరు తున్నాము.

ఇది మీ ద్వారా ఇస్తున్నాను. రేపు పెట్టబోయే బిల్లులో ఈ విజ్ఞాపము ఈ మాస్సివ్ డెమాన్‌స్ట్రేషన్ను దృష్టిలో పెట్టుకొని తగిన పద్ధతులలో ఉపకారంగా పెడతారని ఆశిస్తూ ఇది ప్రిజెంట్ చేస్తున్నాను.

Mr. Speaker :—Petition presented.

re : Allotment of vacant lands to labourers.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—అధ్యక్షా, నేను ఈ అసెంబ్లీకి మీ ద్వారా ఒక పిటీషనును సమర్పిస్తూ ఉన్నాను. ఈ పిటీషన్ 400 కార్మికులు కాకినాడ కార్మికుల ప్రతినిధులు సంతకముచేశారు. ఈ పిటీషన్‌ద్వారా నివాస స్థలాలు, వేకేంట్ సైట్సులో వారికి నివాసయోగ్యము అగు ప్రాంతాలలో ఏర్పరచాలని, మంచినీటి సదుపాయములేని పేదలకు అది వెంటనే కలుగజేయాలని, ఎలక్ట్రిసిటీ లైటింగు నిరు పేదలు ఉన్నప్రాంతాలలో కలుగజేయాలని, తరువాత బ్యాంకులద్వారా లోన్సు, తమయొక్క పనులు నిర్వహించుకోడానికి గాను, గ్రాంటుచేయాలని, కాకినాడ కార్మిక వర్గము ఇచ్చినటువంటి పిటీషన్ రూలు 143 క్రింద తమ ద్వారా శాసన సభకు నేను సమర్పిస్తున్నాను.

Mr. Speaker :—I would like to point out the Rule on petitions:

"A member presenting a petition shall confine himself to a statement in the following form :

" I present a petition signed...................petitioners regarding.........."

(2) No debate shall be permitted on such statement."

So, hereafter I shall not allow any statements after the presentation of the petition. There shall be no speeches.

శ్రీ సి. వి. కె. రావు :—నేను ఇపుడు చెసింది కూడ అదే.

మిస్టర్ స్పీకర్ :—లేదే, మీరు ఉపన్యాసముకూడ చేశారు. ఇకముందు ఉపన్యాసములు ఉండవు.

శ్రీ వి. శ్రీక్రిష్ణ :—అధ్యక్షా, వెంటనే ఇటువంటి రూలింగ్సు గనుక ఇచ్చేటట్లయితే మేము ఇబ్బందిలో పడతాము. అవసరమైతే రూల్సు మార్చుకొంటాము. అంతేగాని రూలు పట్టుకొని మాకు ఉన్న ప్రివిలేజన్ను పోగొట్టుకుంటే చాలా ఇబ్బంది పడతాము ఎందుకంటే పీపుల్సుకు సంబంధించిన విషయాలలో కోస్తా రెప్రజెంటేషన్ చేయడానికి అవకాశాలు మాత్రము అవిమట్టుకు కర్టెయిల్ చేసుకోవడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. అవసరమైతే రూల్సు మార్చుకొంటాము.

మిస్టర్ స్పీకర్ :— నాకేమీ లేదు. If the House follows certain conventions as a whole, as I said. I shall have the greatest respect for them and I shall be the last person to violate a convention. But a rule is a rule and when a rule is questioned, naturally I shall have to point out other rules....

శ్రీ సి. హెచ్. పరశురాము నాయుడు (పార్వతీపురం) :— పిటీషన్ అపజెంట్ చేసేటప్పుడు. పిటీషన్ చదవవచ్చు కదండి.

మిస్టర్ స్పీకర్ :— చదవకూడదు. ఒక ప్రోఫార్మా ఇచ్చినారు రూలులో మీరు చూడండి.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1972- 3

VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XVI - Mines and Archaeology etc., Rs. 51,02,700

Demand No. -XXVII - Other Miscellaneous, Social and Developmental Organisations Rs. 88,66,100.

Demand No. XXXIII - Public Works Rs. 19,59,74,000

Demand No. XLV - Capital Outlay on Improvement of Public Health Rs. 3,46,49,000

Demand No. LI - Capital Outlay on Public Works Rs. 5,18,46,900

Sri B. V. Subba Reddy :— I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 51,02,700 under Demand No. XVI-Mines and Archaeology, etc."

"That the Government be granted a sum not exceeding Rs 88,66,100 under Demand No. XXVII-Other Miscellaneous, Social and Developmental Organisations."

"That the Government be granted a sum not exceeding Rs. 19 59,74,000 under Demand No. XXXIII - Public Works."

"That the Government be granted a sum not exceeding Rs. 3,46,49,000 under Demand No. XLV - Capital Outlay on Improvement of Public Health."

"That the Government be granted a sum not exceeding Rs.5,48,46,903 under Demand No. LI-Capital Outlay Public Works."

Mr. Speaker :— Motions moved.

Demand No. Mines and Archaeology etc. Rs. 51,02,700

Sri A. Sreeramulu :—I beg to move :

To reduce the allotment of Rs. 51,02,700 for Mines and Archaeology etc. by Rs. 100

To discuss the Government's failure to undertake a comprehensive survey of mineral resources of the State.

Mr. Speaker :—Cut motion moved.

Demand No. XXXIII-Public Works Rs. 19,59,74 000.

Sri A. Sreeramulu :— I beg to move:

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works by Rs. 100

To criticise the bad condition of roads, the delay in drainage works.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

To criticise the failure of the Government in harnesing available resources to increase the powers potential of the State.

Mr.Speaker :—Cut motions moved:

Sri Syed Hasan :—I beg to move:

To reduce the allotment o Rs. 51,02,700 for Mines and Archaeology etc. by Rs. 100

To discuss the present state of affairs prevailing in the Salarjung Museum.

Mr. Speaker :—Cut motion moved.

Sri A. Hanumantha Rao :—I beg to move.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 1t0

రెండవ రైల్-కమ్ రోడ్డు బ్రిడ్జి యొక్క ఒక స్పేడ్‌కి సరివడే మెటీరియల్ కలకత్తాకు తరలించి పనిని ఆపుదల చేసినందుకు—

Mr. Speaker ;—Cut motion moved.

Sri B. Rama Sarma:—I beg to move:

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

నల్గొండ జిల్లా దేవరకొండ డెండి రోడ్డు బ్రిడ్జి నిర్మించుటకు నిరసనగా

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by 100

నల్గొండ జిల్లాలోని నల్గొండ-టు-దేవరకొండ (2) దేవరకొండ-టు-డెండిరోడ్డు (3) దేవరకొండ-టు-మహబూబ్‌నగర్ రోడ్డు పై తారు రోడ్డు చేయనందుకు నిరసనగా—

Mr. Speaker :-Cut motions moved.

Sri Y. Venkatarao :—I beg to move.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

For not taking proposed repairs for Vijayawada CentralFund Road by the R & B Department

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

To criticise the Government for not keeping roads in good repair

Mr. Speaker :—Cut motions moved.

Sri Shafi-ur-Rehman:—I beg to move :

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

To discuss (1) the present policy of Government in letting out contracts (2) the quality of work

Mr. Speaker :—Cut motion moved.

Demand No. XLV-Capital Outlay on Improvement of Public Health-Rs. 3,46,49,000

Sri A. Sriramulu:—I beg to move :

To reduce the allotment of Rs. 3,46,49,000 for Capital Outlay on Improvement of Public Health by Rs. 100

To criticise the failure of the Government in providing drinking water facilities to villages and towns.

Mr. Speaker :—Cut motion moved.

శ్రీ ఎం. నాగిరెడ్డి (గురజాల) : —అధ్యక్షా, ఈ పి. డబ్ల్యు. డి రోడ్స్, వీటి నిర్మాణము ఇవి ఎంత అవసరము అన్నది నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. కొత్తగా రోడ్స్ వేయవలసిన అవసరం కూడ ఎంతైనా ఉంది. ప్రాజెక్టులు కొన్ని తయారైన తర్వాత ఆయకట్టు ప్రాంతాలలో వారియొక్క సరుకు సామగ్రి చేర్చుకొనటానికి

గ్రామ గ్రామానికి మధ్య అతనంగా రోడ్స్ వేయవలసిన అవసరం ఇంకా పెరిగింది. మన అవసరాలకు తగినట్లుగా రోడ్స్ లేకపోవటమే కాకుండా భారతదేశం మొత్తంలో మన రాష్ట్రంలో రోడ్స్ పరిస్థితి ఎలా ఉన్నది అన్నది చూసుకొన్నప్పుడు చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో మన రాష్ట్రంలో రోడ్స్ పరిస్థితి ఉన్నది అన్నది ప్రభుత్వం ప్రకటించిన కంపారిటివ్ స్టేటిస్టిక్స్–65 లో ఇచ్చిన దానిలో స్పష్టంగా కనబడుతున్నది. అందులో పేజి 199 లో ఉన్నది ఒకటి రెండు పేరాలు మాత్రం చదువుతాను. Of the total cement concrete roads maintained by Public Works Department and Local Bodies as much as 22.·% was in Maharashtra followed by Gujarat 22 1%; Uttar Pradesh 12 %; Mysore 11.5%; Tamil Nadu 11.1% and Andhra Pradesh 9.8%. సిమెంట్ రోడ్స్ విషయంలో మొత్తం భారతదేశంలో మనం ఏడవ రాష్ట్రంగా ఉన్నాము. తారు రోడ్స్ విషయంలో కూడ అట్లాగే ఉంది. మొత్తం అంతా చదివితే చాలా టైమ్ అవుతుంది కాబట్టి చివర ఉన్నది చదువుతాను. Total unsurfaced roads in Indian Union amounted to 2 4 lakh kilometres, Uttar Pradesh accounted for 16 4% followed by Kerala 13.2%; Bihar 10.2% while Andhra Pradesh accounted for only 2·7% of the total. అంటే ఎంత అధ్వాన్నమైన స్థితిలో మన ఆంధ్రదేశంలో రోడ్స్ ఉన్నవో తెలుస్తుంది. 2.7 పర్సెంట్ మనం వేస్తున్నాము. హయెస్ట్ ఉత్తర ప్రదేశ్‌లో 16.4 ఉంది అంటే ఎంత తేడా ఉన్నదో స్పష్టంగా కనబడుతున్నది. అయితే వేసినటువంటి రోడ్స్‌లో కూడ సక్రమంగా యీ డబ్బు వినియోగించబడుతున్నదా అన్నది ఆలోచించినట్లయితే అందులో సగానికి సగం యీ రోడ్స్ నిర్మాణానికి ఉపయోగపడటం లేదన్నది మంత్రిగారితోసహా అందరూ అంగీకరించిన విషయమే. ఇవి కంట్రాక్టర్సుకు ఇస్తున్నారు. ఆ కంట్రాక్టర్స్ పెద్ద పెద్ద పలుకుబడి కలిగినవారు. ప్రభుత్వాన్నే తారుమారు చేయగలిగిన పెద్దమనుషులు వారు ఈ కంట్రాక్టు తీసుకొని అక్కడక్కడ రెండు మూడు ఫర్లాంగులకు యీ మెటల్, గ్రావెల్ తోలి–అక్కడ కొలత వేయించుకొని, తిరిగి అదే మెటల్ గ్రావెల్ అవతల ఇంకోచోట తోలి అక్కడ కొలతలు వేయించుకొనటం..4 అంగుళాలు మెటల్ వేయాలంటే, 2 అంగుళాలు మెటల్ వేయటం, 3 అంగుళాలు సోలింగ్ పెట్టాలంటే, 2 అంగుళాలు సోలింగ్ వేయటం జరుగుతున్నది. తెలంగాణాలో తారురోడ్స్ కొంచెం మంచిగా కనబడుతున్నవి. ఇక్కడి కంట్రాక్టర్స్ ప్రభుత్వాన్ని లొంగదీయగలిగినవారు కాదేమో, కాని ఆంధ్ర ప్రాంతంలో సర్కారు జిల్లాలలో వేసిన తారు రోడ్లకు–రెండు నెలల తర్వాత తారు ఉండదు, రోడ్ ఉండదు, ఆ రోడ్ అంతా గుంటలుపడిపోయి ఉంటుంది. అక్కడి కంట్రాక్టర్స్ ఇసుక గ్రావెల్‌యే కాదు, తారుతోసహా తినేస్తున్నారు. డబ్బు అంతా దుర్వినియోగం అవుతున్నది అన్నది స్పష్టంగా కనబడుతున్నది. అసలు యీ రోడ్స్ కొరకు చేసిన కేటాయింపులే తక్కువ. ఒకవైపున ఇంజనీర్స్ నిరుద్యోగులు అవుతున్నారు. ఇంకొక వైపున బ్లాక్‌మనీతో కంట్రాక్టర్స్ స్పెక్యులేషన్ బిజినెస్‌కు దిగుతున్నారు. ఇంజనీర్స్‌యొక్క నిరుద్యోగ సమస్య పరిష్కరించాలంటే, వారికి జీవనభృతి కలుగజేయాలంటే యీ రోడ్ వర్క్స్ డిపార్టుమెంటల్‌గా చేయించాలి. ఆ ఇంజనీర్స్‌కు దానిలో పని కల్పించాలి. ఆ విధంగా చేస్తే మనం కేటాయించిన

డబ్బు సద్వినియోగం చేయటానికి ఇంజనీర్స్‌లో నిరుద్యోగం పోగొట్టటానికి యీ రెండు విధాల ఉపయోగపడుతుంది. ఆ విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక రైల్వేల విషయం నేను చెప్పనక్కరలేదు. మనకు స్వతంత్రం వచ్చి 25 సం లు అయినా-యీనాడు జూబ్లి సంవత్సరం జరుపుకొంటున్నా-మన రాష్ట్రంలో యీనాటివరకు కొత్తగా వేసిన రైల్వేలైన్ లేదు. మొత్తం భారతదేశంలో మన ఆంధ్రదేశం విస్తీర్ణం బట్టి, పాపులేషన్ బట్టి మన రాష్ట్రంలో ఒక మనిషికి ఎన్ని గజాల లెంగ్త్ గల రైల్వేలైన్ ఉన్నది అని లెక్క వేసుకొంటే మనం అన్ని రాష్ట్రాలకంటె తక్కువలో ఉన్నాము. ఈ 25 సం.ల కాలంలో మన రాష్ట్రంలో ఒక్క మైలు కొత్తగా రైల్వేలైన్ వేయటానికిగాని, మీటర్‌గేజ్‌లైన్ బ్రాడ్‌గేజ్‌గా మార్చటానికిగాని యీ ప్రభుత్వం కృషి చేసిందా అంటే-ప్రతి శాసనసభలో యీ 20 సం.ల నుంచి ప్రభుత్వం చెప్పేది ఏమిటంటే—(ఇప్పటికి ముగ్గురు, నలుగురు ముఖ్యమంత్రులు మారినా, అనేకమంది మంత్రులు మారినా-వారు ప్రతిసారి చెప్పేది ఏమిటంటే) మేము కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేస్తున్నాము, మా వత్తిడి ఫలించటంలేదు అనే మాట తప్పితే ఇంతవరకు ఏమీ జరగలేదు. మంత్రివర్గం, రైల్వే డిపార్టుమెంట్, ఇక్కడ ఉన్న ఇంజనీర్స్‌తోసహా-అందరూ యీ నడిపూడి-బీబీనగర్ లైన్ చాలా రెమ్యూనరేటివ్ అని-ఆ లైన్ తొందరగా వేస్తే-ఢిల్లీనుంచి నార్తు ఇండియా నుంచి సౌత్ ఇండియాకు, సౌత్ ఇండియా నుంచి నార్తు ఇండియాకు వచ్చే ట్రాఫిక్, గుడ్స్ ట్రాఫిక్ విజయవాడ బ్రిడ్జిదగ్గర జామ్ అవటం తగ్గుతుందని, సరుకుల సరఫరా సక్రమంగా జరగటానికి వీలవుతుందని, దూరం కూడ తగ్గుతుందని ఎక్స్‌పోర్టు ఇంపోర్టు చార్జెస్ తగ్గుతాయని ప్రజలకు చాలా సదుపాయంగా ఉంటుందని అంగీకరించటం జరిగింది. కాని ఆ కొత్త రైల్వేలైన్ విషయంలో మన మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఆ కొత్త రైల్వేలైన్ నిర్మాణం యీ సంవత్సరం ప్రారంభిస్తారని, అందుకు కొంత టోకెన్‌గ్రాంట్ యీ సంవత్సరం వస్తుందని మనమందరం ఆశిస్తే-ఆ కొత్త రైల్వేలైన్ నిర్మాణం యీ నాలుగవ ప్రణాళికలో లేదనే వార్తలు వస్తున్నాయి. అంటే ఒక్క రైల్వేలైన్ కూడ కొత్తగా వేయటానికి ఇవాళ ప్రభుత్వం పూనుకోలేకపోయిందనేది స్పష్టంగా కనబడుతున్నది. సెంట్రల్ గవర్నమెంట్ రైల్వే లెవెల్ క్రాసింగ్‌లు ఉన్నచోట్ల ఓవర్ బ్రిడ్జెస్, అండర్‌బ్రిడ్జెస్ కట్టవలసిన అవసరం ఉంది. అందుకు కొన్ని గ్రాంట్స్ ఇస్తున్నారు. మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో ఏడెనిమిది ఇస్తున్నట్లు కనబడుతున్నది. మంత్రిగారు నెల్లూరు వెళ్ళేటపుడు చూసి ఉండవచ్చును. విజయవాడ గుంటూరు మధ్య ఎంత రోడ్ ట్రాఫిక్ ఉంటుందో అందరికి తెలుసు. గుంటూరు రైల్వే లైన్‌మీద మంగళగిరి రైల్వే లెవెల్‌క్రాసింగ్‌వద్ద-ప్రతి రైలు వచ్చినా, గూడ్స్‌బండి వచ్చినా-అటూ ఇటూ రెండు మూడు మైళ్ళు పొడుగున లారీలు బస్సులు జామ్ అవుతుంటే-అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించటానికి ఇప్పటికి యీ ప్రభుత్వం యీ సంవత్సరం ఇచ్చిన లిస్టులో లేదు. మంగళగిరి దగ్గర రైల్వే లెవెల్ క్రాసింగ్ కలకత్తా మద్రాసు నేషనల్ హైవేస్ రోడ్ మీద ఉంది. గుంటూరు విజయవాడ మధ్య ఎంత లారీ, బస్సు ట్రాఫిక్ ఉంటుందో తమకు తెలుసు. గుంటూరు దగ్గర, మంగళగిరి దగ్గర రెండు ఓవర్‌బ్రిడ్జెస్ కట్టటానికి యీ ప్లాన్‌లో లేదంటే-యీ ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ నుంచి చేయవలసినది

ఏ మేరకు చేస్తున్నదో స్పష్టంగా కనబడుతున్నది. నేషనల్ హైవేస్ తీసుకొనే దానిలో వాటి మెయిన్‌టెనెన్స్‌కొరకు—వర్కింగ్ చార్జెస్ క్రింద ఏమున్నర పర్సెంట్ ఇచ్చి మన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని సెంట్రల్ గవర్నమెంట్ కొన్ని గ్రాంట్స్ ఇస్తున్నప్పుడు—మన నేషనల్ హైవేస్ చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉండటానికి కారణం ఏమిటి? మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్ రోడ్స్ పెద్ద పెద్ద గోతులతో సరైన బ్రిడ్జెస్ లేకుండా చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నవి అన్నది మనకందరికి తెలుసు

మంత్రివర్యులు కూడ ఒక మేరకు దానిని ఒప్పుకున్నారు. దాని గ్రాంట్ అయినా పెరగడానికి ప్రభుత్వం తీసుకొన్న లెక్కలలో కనబడుతున్నదా అంటే అది కూడ తగ్గుతున్నాయి తప్పితే యింకోరకంగా నేషనల్ హైవేస్ బాగు అయ్యే పరిస్థితి లేదు. బ్లాక్ టాపింగ్ విషయంలో చెప్పాను. గుంటూరు నుంచి నాగార్జునసాగర్‌కు వేసిన బ్లాక్ టాపింగ్ రోడ్ చూస్తే అది బ్లాక్ టాప్ చేసిన రోడ్ అని అనుకోడానికి వీలులేదు. అక్కడ తారు కనబడే పరిస్థితి లేదు. మెయిన్ రోడ్, వేలమంది పిలి గ్రిమేజెస్ నాగార్జునసాగర్ హైదరాబాద్ రోడ్‌మీద వస్తున్నప్పుడు వాటిని సక్రమంగా చేయడం, వాటిని వైడెన్ చేయడం కూడ యిప్పటివరకు లేదు. వైడెన్ కూడ చాల విచిత్రంగా జరుగుతున్నది. వైడెన్ చేయడానికి అని అటు మూడు అడుగులు, యిటు మూడు అడుగులు గోతులు పెడతారు. ఒకసారి గ్రెవెల్ పోస్తారు, ఆ గ్రెవెల్ పోయింది అంటారు. మళ్లీ ఒకసారి సోలింగ్ అంటారు. ఆ సోలింగ్ మీద మెటల్ వేస్తారు. దానిని వెంటనే బ్లాక్ టాప్ చేయడం జరగదు. ఈ లోపల అది పోతుంది. మళ్ళీ మెటలింగ్, సోలింగ్ చేసి సరిగా చేస్తే తప్ప మళ్ళీ బ్లాక్ టాపింగ్ లేదు. ఈ రకంగా వైడెన్ చేసేదానిలో కూడ వెంటనే కాకపోవడం వల్ల రోడ్స్ అన్ని గోతులుగా ఉండడం కనబడుతున్నది. బ్లాక్ టాపింగ్ అవసరం ఏమిటో వేరే చెప్పవలసిన అవసరం లేదు. హెవీ వెహికల్స్, 12 టన్నులు, 10 టన్నులు, 7 టన్నులు లోడ్‌తో వెహికల్స్ నడుస్తూ ఉంటే ఈ రోడ్స్‌మీద దుమ్ము దుమారం లేస్తూ ఉండడం, రోడ్స్ కూడ త్వరగా పోవడం జరుగుతూ యున్నది. ఊరిలో నుంచి రోడ్ వెడుతూ ఉంటే, ప్రొద్దస్తమానం ట్రాఫిక్ పెరుగుతూ ఉన్నప్పుడు ఆ దుమ్ము అంతా ప్రక్కన ఉన్న యిళ్లలోకి పోతూయున్నది. కనీసం విలేజ్, టౌన్స్ లిమిట్స్‌లో అయినా బ్లాక్ టాపింగ్ చేయకపోవడం జరగకపోయి నట్లయితే ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరుగుతుంది. ఇమిడియెట్‌గా దానిని చేయాలని తమద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్ ట్రాఫిక్ రావడానికి అవకాశం ఉన్నమాట వాస్తవం. మద్రాస్ హైదరాబాద్ లైన్‌లో ట్రంక్ రోడ్, మిలిటరీ రోడ్‌గా ఉన్నటువంటిది వయా వాడపల్లి మిరియాల గూడెం, నల్లగొండ మీదుగా ఉన్నది. దానివల్ల 50, 60 మైళ్లు కలిపి రావడానికి వీలు అవుతుంది. అందుకని వాడపల్లి, పొందుగల ఈ రెండింటి మధ్య రోడ్ బ్రిడ్జి కట్టేటట్లయితే—ఒకవైపున దాచేపల్లి—నడికూడివరకు తారు రోడ్డు, సాగర్ రోడ్ యున్నది ఇటు మిరియాల గూడెం నుంచి నల్లగొండ మీదుగా బ్లాక్ టాప్ రోడ్ హైదరాబాద్‌కు యున్నది. మధ్యన ఉన్నటువంటి 10, 20 మైళ్ళు బ్లాక్ టాపింగ్

రోడ్ వేసి, కృష్ణమీద బ్రిడ్జి కట్టేటట్లయితే నల్లగొండ జిల్లాలో పండే పంటలు అటు సదరన్ స్టేట్స్‌కు వెళ్లాలన్నా, లేకపోతే గుంటూరుకు, నల్లగొండకు మధ్య ఉండే డిస్టెన్స్ 70, 80 మైళ్లు కలిసి వచ్చి మద్రాసునుంచి హైదరాబాద్‌కు వచ్చే ట్రాఫిక్ అంతా 50, 60 మైళ్ళు తగ్గి రావడానికి అవకాశం ఉంది. రైల్వే లైన్ వస్తుందని, రోడ్ కమ్ బ్రిడ్జి వస్తుందని ఆశించాము. రైల్వే లైన్ కనుచూపు మేరలో కనపడలేదు. ఈ పరిస్థితులలో రోడ్ బ్రిడ్జివేసి ఈ 20 మైళ్లు బ్లాక్ టాపింగ్ చేసినట్లయితే హైదరాబాద్ ట్రాఫిక్ చాల ఉంటుంది కనుక ఆ వాడపల్లి పొందుగల రోడ్ విషయం చూడాలని మనవిచేస్తున్నాను. ఆయకట్ రోడ్స్ అవసరం ఏమిటో వేరుగా చెప్పనక్కరలేదు. ఇదివరకు మెట్టగా ఉన్నప్పుడు బండ్లు, అరకలు ఎటు పడితే అటు వెళ్ళడానికి వీలు అయ్యేది. ఇప్పుడు కాలవలు అడ్డం వచ్చినాయి. వాటర్ వస్తున్నది. ఊరికి ఊరికి మధ్య మార్గాలు మూసుకొని పోయినాయి. కాబట్టి ఏదో ఒక రోడ్ ఉంటే తప్ప వెళ్ళడానికి వీలులేదు. ఆయకట్టు రోడ్స్ వేయడానికి కేంద్ర ప్రభుత్వం యిస్తుందని చెప్పినా, 70-71లో 45.31 లక్షలు శాంక్షన్ చేస్తే దుర దృష్టవశాత్తు దానిలో 25.92 లక్షలు ఖర్చు పెట్టినారు. 71-72 వచ్చేటప్పటికి 15 లక్షలు శాంక్షన్ చేసినారు. 72-73 వచ్చేటప్పటికి అసలే చేయలేము. మాకు అర్థమే కావడం లేదు అన్నారు. ఆయకట్ రోడ్ అవసరం యున్నది. ట్రాఫిక్ అంతా ఎటు పోవడానికి వీలు లేకుండా యున్నది ; సంవత్సరంలో 7, 8 మాసాలు. ఆయకట్ రోడ్స్ అవసరం చాల యున్నది. ఫుడ్ క్రాప్స్ అన్నీ చేరాలి కాబట్టి ఆయకట్ రోడ్స్ వెంటనే చేయవలసి ఉంటుంది. చేయకపోయినట్లయితే నాగార్జున సాగర్ ఆయకట్టుదారులు, అటు నల్లగొండ జిల్లాలో చాల యిబ్బందులకు గురి అవుతున్న విషయం మంత్రిగారికి తెలుసు. అవి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు రావలసిన అవసరం యున్నది. బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ఎకనమిక్స్ గురించి యిందులో చెప్పారు. దీనిలో ఒక విషయం చెపుతాను. బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ఎకనమిక్‌లో బ్లాక్ లెవెల్‌లో ప్రొగ్రెస్ అసిస్టెంట్స్, తాలూకా స్టాటిస్టికల్ అసిస్టెంట్స్ అని తాలూకా లెవెల్‌లో, జూనియర్ యిన్‌వెస్టిగేటర్స్ అని పని చేస్తున్నారు. మాకు తెలిసిన యిన్‌ఫర్మేషన్ ప్రకారం ప్రొగ్రెస్ అసిస్టెంట్స్, తాలూకా స్టాటిసికల్ అసిస్టెంట్స్, జూనియర్ యిన్‌వెస్టిగేటర్స్ అంతా ఒకటే ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్. ఒకటే కాడర్‌లో ఉన్నటువంటివారు. ప్రొగ్రెస్ అసిస్టెంట్స్ 321 మంది, తాలూకా స్టాటిస్టికల్ అసిస్టెంట్స్ 60 మంది, జూనియర్ యిన్వెస్టిగేటర్స్ 190 మంది ఉంటే యివ్వాళ వారికి ప్రమోషన్ వచ్చేటప్పటికి ఏ కారణంవల్లనో పర్సంటేజ్ అని పెట్టి, ప్రొగ్రెస్ అసిస్టెంట్ 40 పర్సెంట్, తాలూకా స్టాటిస్టికల్ అసిస్టెంట్స్ 20 పర్సెంట్ జూనియర్ యిన్వెస్టిగేటర్స్ 20 పర్సెంట్, యు డి.సి. 10 పర్సెంట్ డైరక్టు రిక్రూట్‌మెంట్ 10 పర్సెంట్ అని పెట్టిన ఫలితంగా 1965లో మొట్టమొదట రిక్రూట్ అయిన బ్లాక్‌లో ప్రొగ్రామ్ అసిస్టెంట్స్ ప్రమోషన్స్ లేవు. 67-68, 68-69లో చేరిన జూనియర్ యిన్వెస్టిగేటర్స్ సంఖ్య తక్కువ కాబట్టి ప్రపోర్షనేట్‌గా ఎక్కువ అయింది. సీనియారిటి ప్రకారం రావడం జరుగుతున్నది. వారికి వీరికి క్వాలిఫికేషన్స్ ఒకటే, కాడర్ ఒకటే కాబట్టి కంబైన్డ్ సీనియారిటి లిస్టు పెట్టి ప్రమోషన్స్ యివ్వాలని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ పి. పాలవెల్లి (చోడవరం) :—అధ్యక్షా, గౌరవనీయులైన ఉపముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన పబ్లిక్ వర్క్స్ డిమాండ్‌ను బలపరుస్తున్నాను. సుబ్బా రెడ్డిగారు చాల స్పష్టంగా వీలు ఉన్నంత మేరకు వివరాలు అందజేశారు. వారి నిక్కచ్చి తనానికి అందులో ఒక వాక్యం చూసినట్లయితే తెలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని జాతీయ రహదారుల పరిస్థితి సంతృప్తికరంగా లేదు. నిర్మొహమాటంగా, ఉన్నది ఉన్నట్లుగా చెప్పారు. ఈ రకమైన ఆలోచన చాల అవసరం. మనం చేయదలచిన కొన్ని కార్యక్రమాలు చేయలేకపోతున్నాము, చేసిన దానిలో అసంతృప్తి భాగం ఎక్కువగా పేరొంటున్నదని గమనించాము. ఇది ఆ డిపార్టుమెంట్‌ను మరమ్మతు చేయడానికి, వాటిలో అధికంగా రిటరన్స్ వచ్చేదానికి ప్రయత్నం చేసేందుకు పూనుకోవ డానికి ఎక్కువ దోహదం చేస్తుందని సంపూర్ణంగా నమ్ముతున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మనవిచేయదలచుకొన్నాను. నేషనల్ హైవేస్ విషయంలో మనకు కేంద్రం యిస్తున్న గ్రాంట్స్‌లో కోత కనబడుతున్నాయి గాని పెంగడం లేదు. మనకు కావలసినంత మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేదానికి ఒక రకమైన అతృప్త ప్రతి ప్రాంతంనుంచి కనిపిస్తున్నది. అటువంటి సందర్భంలో ఈ కోత మనకు చాల బాధకరంగా ఉంటుంది. ప్రత్యేకంగా వారి పలుకుబడిని వినియోగించి, కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి మెయిన్‌టెన్స్ గ్రాంట్స్ పెంచేదానికి పూనుకోవాలని నేను కోరు తున్నాను. మా ప్రాంతంలో నేషనల్ హైవేస్‌లో చాల భాగం యిరుకు రోడ్లతో, యిరుకు వంతెనలతో కూడుకొని యున్నది. ఇప్పుడు అక్కడక్కడ కొంతవరకు వెడల్పు చేయడానికి ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నాయి. ఆశను కల్పిస్తున్నవి. అయినా అంతటితో విరమించకుండా హెచ్చు స్థాయిలో మొత్తాలు తెచ్చుకొనేదానికి, ఈ రోడ్ల భాగాన్ని పరిశుభ్రం చేసేదానికి, ఎక్కువ వెడల్పు చేసేదానికి, అవసరమైన చోట వంతెనలు మార్చేదానికి ప్రయత్నం చేయాలని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను.. అనకాపల్లి దగ్గర బైపాస్‌తో సహా, శారదపై వంతెన గురించి నాలుగవ ప్రణాళికలో చేర్చాలని, దానికి 50 లక్షల రూపాయలు ఎస్టిమేట్ వేశారని యిందులో తెలియజేయడం జరిగింది. బైపాస్ ఎక్కడనుంచి తీసుకురావాలి, ఎలా తీసుకురావాలి అనేది వివాదగ్రస్థంగా యున్నది. నేను ఆ ప్రాంతానికి సంబంధించిన వాడిని కనుక బైపాస్ తీసుకువచ్చి ఎక్కడ వంతెన నిర్మాణం చేసినట్లయితే హెచ్చు ప్రజానీకానికి ఉపయోగకరంగా ఉంటుందో అది వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అనకాపల్లి, కిసింకోట కాలేజి దగ్గరనుంచి ఉత్తరంగా తీసుకొని వచ్చినట్లయితే అక్కడ ఉన్న వెంకుపాలెం దగ్గర వంతెన నిర్మాణం చేసినట్లయితే అది చోడవరం తాలూకా ప్రాంతానికి, షుగర్ ఫ్యాక్టరీస్‌కు, చెరకు తోలుకొనే కేన్ గ్రోయర్స్‌కు ఉపయోగపడుతుంది. రద్దీకూడ తగ్గుతుంది. అది చాల సౌలభ్యంగా ఉంటుంది, సౌకర్యంగా ఉంటుంది. ఈ బైపాస్‌ను చేర్చారు గాని దానిమీద ఎటువంటి మొత్తం ఖర్చుపెట్టలేదు కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా అనకాపల్లి కాలేజి దగ్గర నుంచి, తీసుకువచ్చి, వెంకుపాలెం దగ్గర వంతెన నిర్మాణం చేసి బైపాస్ అట్లా ఏర్పాటు చేయడానికి పరిశీలన చేయవలసిందిగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నేను మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత, అనకాపల్లి దగ్గర—రైల్వే క్రాసింగ్ దగ్గర—అండర్‌గ్రౌండ్—క్రిందనుంచి బండ్లు పోవడానికి ఏర్పాటు చేశారు. కాని,

అది చాలా నిరుపయోగంగా వుంది. లక్ష రూపాయిలు ఖర్చు చేసిన ప్రయత్నం అది యీనాడు నిష్ఫలంగా వుంది. బండ్లు ప్రయాణం చేయడానికి ఎంతో ఇబ్బంది కరంగా వుంది. ఏ మాత్రం వర్షం పడినప్పటికి, అక్కడ నీరు ఆగిపోయి రాకపోకలకు యిబ్బంది కలుగుతున్నది. ప్రభుత్వం పని చేసినప్పటికి, అది నిరుపయోగంగా అయినది. అడ్డుగా గట్టుకట్టి, వెహికిల్స్ తిరిగిపోతున్నాయి. మనం చేసిన ప్రయత్నం నిష్ఫలం అయిపోయింది. దానిని పరిశీలించి, అక్కడ రాకపోకలకు యిబ్బంది లేకుండా వాహనాలు పాస్‌కావడానికి వీలుగా, వుపయోగకరంగా వుండేట్లు చేయించవలసినదిగా కోరుతున్నాను.

ఇంక, షుగర్ ఫ్యాక్టరీస్ ఏరియాలో రోడ్ల నిర్మాణం గురించి. ఈ షుగర్ కేన్ సెస్–రోడ్ల నిర్మాణానికి, వసూలు చేస్తున్న సొమ్ము ఎంత ? అందులో ఎంతఖర్చు అవుతున్నది ? ఏ ఫ్యాక్టరీ ఆ ఫ్యాక్టరీ ఏరియాలో ఉద్దేశించిన ప్రకారంగా ఖర్చుపెడు తున్నదా ? ఈ విషయమై ఇన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరమున్నది. ఏ ఫ్యాక్టరీ నుంచి ఎంత వసూలు చేస్తున్నారు ? అందులో ఎంత ఖర్చుపెడుతున్నారు ? అనేది పరిశీలించాలి. అక్కడ వున్నటువంటి జిల్లా పరిషత్తు అధీనంలో యీ యిచ్చిన హెడ్ మొత్తం వుంచుతున్నారు. ఈ సంవత్సరం పది లక్షలు అంటున్నారు. అంటే, ఫ్యాక్టరీకి లక్షరూపాయలంటే ఎక్కువ రాదు. ఆ ప్రాంతాలలో పరిస్థితులు మెరుగుపడాలంటే హెచ్చు మొత్తాలు యివ్వాలి. జిల్లా పరిషత్తులకు యివ్వడం మానివేసి, ఆర్ అండ్ బి వారు తీసుకుని, ఫ్యాక్టరీ అధికారులతో కన్‌సల్టు చేసి, ఎక్కడ అవసర మయితే అక్కడ ఆయా రోడ్లను మరమ్మతు చేయించాలి ముఖ్యంగా, రోడ్లు వేస్తున్నారు; కల్వర్టులు కన్‌స్ట్రక్షన్ మాత్రం చేయించడంలేదు. ఇదే సందర్భంలో, నా ప్రాంతంలో రెండు రోడ్లు ఆర్. అండ్ బి వారు తీసుకోవాలని అయిదు సంవత్స రాలనుంచి ప్రయత్నం చేస్తున్నాం. వారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. 1. షియన్‌పేట, చోడవరం, గన్నవరం, గూడూరు; 2. కోటపాడు, అయ్యన్న పాలెం, పినుగాడి, కనెక్టింగ్ సబ్‌వరం–వైజాగ్ రోడ్. ఈ మెయిన్ రోడ్లు తీసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అవి ఆ తాలూకాలో ప్రధానమైన రోడ్లు. అవి తీసుకుంటే, అక్కడి ప్రజలకు ఎంతో వుపయోగకరంగా వుంటుందని, దానిని పరిశీలించి వెంటనే ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరుతున్నాను.

తరువాత, బిల్డింగ్సు విషయంలో–ప్రభుత్వంవారు పోలీసు వారికి అక్కడక్కడ కడుతున్నామని వివరణలో తెలిపారు. కాని అవి చాలడంలేదు. కొన్ని పర్మనెంట్ ఆఫీసెస్ మనకు వున్నాయి. జ్యూడిషియల్‌కు–డిస్ట్రిక్టు మున్సిఫ్, మాజిస్ట్రేట్స్ గాని. యివి పర్మనెంట్ ఆఫీసెస్, వీరికి పర్మనెంట్ క్వార్టర్స్ లేవు. అక్కడ సర్కిల్ ఇనస్పెక్టర్సు సబ్‌ఇన్‌స్పెక్టరు వుంటున్నారు; వారికి పర్మనెంట్ క్వార్టర్స్ లేవు. ఈ విషయాన్ని కూడ ప్రభుత్వం పరిశీలన చేయవలసి ఉంటుంది. పర్మనెంట్ క్వార్టర్సు కట్టడానికి నిధులు ఏర్పాటు చేయాలి. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వంవారు తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ, దీనిని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):—అధ్యక్షా, ఈ పి.డబ్ల్యు.డి. డిపార్టుమెంటుకు తాలూకాలో, ప్రజలలో పూర్వం నుంచి ఒక పేరు ప్రతీతి ఉన్నది—ప్లండర్ అండ్ పేస్టు డిపార్టుమెంటు అని చాలా పేరు ప్రఖ్యాతి వున్నది. ప్రజలకు మొట్టమొదట, అనాదిసిద్ధంగా తెలిసివచ్చిన డిపార్టుమెంటు ఏది అని అంటే అది పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు. దరిమిలా, బ్రిటిష్‌వారి కాలంనుంచీ కూడ అధిక ప్రజలతో సంబంధం వుండిన డిపార్టుమెంటు. అందుచేత, ఆ కాలం నుంచి వచ్చిన పేరు, యీనాడు కూడ స్వతంత్ర భారత దేశంలో 25 సంవత్సరాలు అయిన పిమ్మట కూడ ఆ పేరు ప్రతిష్ఠ పెరిగిందే గాని, తగ్గలేదు. అది తగ్గలేదు అంటే ఎవరిని నిందించాలి? దానికి రుజువు, సాక్ష్యం ఏమీ అక్కర్లేదు. ఒకప్పుడు సంజీవరెడ్డిగారు చీఫ్ మినిస్టర్‌గా వుంటూ మాట్లాడారు. 'నేను మద్రాసునుంచి వస్తున్నాను; అలా పడుకున్నాను కారులో; మన ఆంధ్రలోకి ప్రవేశించేటప్పటికి, ఆంధ్ర ప్రవేశించాము అని నిద్రలో కూడ నాకు తెలిసిపోయింది' అన్నారాయన. ఇటు వంటి పరిస్థితి—ఎందుకు వస్తున్నదో—అనేకసార్లు అడుగుతున్నాము. ఎవరూ చెప్పడంలేదు. ఇప్పుడే మిత్రులు చెప్పారు—తెలంగాణా రోడ్లకు ఆంధ్ర రోడ్లకు భేదం ఉన్నదని. ఎందుచేత? విమర్శకంటే తెలుసుకునేటందుకు ప్రయత్నం చేద్దాం. వారు కూడ—ఒకరినొకరు ప్రశ్నించుకోవడం కంటె, ఏ విధంగా దీనిని తెలుసుకొని బాగుచేయడం, సరిజేయడం? అనేది ఆలోచించాలి. ఇక, మా శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం నుంచి శ్రీకాకుళం వచ్చేప్పటికి వెంటనే మంచం కావాలనిపిస్తుంది. అరగంటకంటే ఎక్కువ సేపు ప్రయాణం వుండదు. కాని దబాదబా గెంతుతూ వెళ్ళాలి; అంతేగాని మామూలుగా, సాఫీగా వెళ్లే పరిస్థితి లేదు. దూరమంతా కలిసి 55 మైళ్లు. కోటానుకోట్ల రూ.లు మనం ఖర్చు చేస్తున్నాం; మంచి ఆఫీసర్ను ఉంచితనమంతా ఆ పని పాడుకే ఉపయోగపడుతున్నదా? ఎక్సయిజ్ డిపార్టుమెంటులో వున్నట్లుగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ వుంటే కొంత సర్దుబాటు అవుతుంది. ఈ విషయం వారికి తెలియనిదా? మనమిత్రులు డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారు స్పష్టంగా అంగీకరించారు. "Even after assuming the financial responsibility for the maintenance of development of national highways, roads could not be brought, even to-day, to proper national highways standards- డబ్బు లేదనే మాట చెబుతారు. డబ్బు లేకపోతే తక్కువ పని కావచ్చుగాని, పని బాగులేకపోవడం, సూపర్ విజన్ లోపం; దానికి వేరే ప్రశ్న అవసరంలేదు. విచక్షణ అక్కరలేదు, చర్చ అక్కరలేదు. ఏమీ అక్కరలేదు. డెప్యూటీ చీఫ్‌మినిస్టర్‌గారు తనయొక్క, యావత్ శక్తినంతా వినియోగించి, ఆయన చాలా బుద్ధిబలం గలిగినవారు, పరిపాలనాదక్షత గలిగినవారు, దానినంతా వినియోగించి, ఈడబ్బు అనేది సౌఖ్యమిచ్చే రోడ్లను వేయడం కొరకు వుపయోగించ బడుతున్నదా, లేదా అనేవిషయం ఆలోచించి దానిని సరిజేస్తారా? అని అడుగుతున్నాను. ఈ పరిస్థితిని వారు తప్పకుండా సరి జేయాలి. చేయనప్పుడు "It is a failure in duty and it is a waste in the occupation of office. I beg to be excused for using these words." ఇంక, మన దేశం మొత్తంమీద నేషనల్ హైవేస్ అంతా కలిపితే 1456 మైళ్లు.

ఆంధ్రదేశం పొడవు—ఇచ్ఛాపురం నుంచి ఇంచుమించు మద్రాసువరకు ఒక ప్రక్కన అంతా 700 మైళ్ల చిల్లర. 150 మైళ్లు విశాఖపట్నం నుంచి, ఇవతల 600 మైళ్లు మొత్తం 750 మైళ్లు. అంటే రాష్ట్రం మొత్తంమీద రెండు పొడువులకంటే ఎక్కువ లేదు. ఎంతకాలం నుంచి వేస్తున్నా—యీ రోడ్సు—మొత్తంమీద ఒక లైను 700 మైళ్ళు అయితే, తక్కిన లైన్స్ అన్నీ కూడా చుట్టూ తిరిగి అయిదు రాష్ట్రాలలో వున్నాయి. ఒరిస్సా, మద్రాసు, మధ్యప్రదేశ్, మైసూరు, మహరాష్ట్ర యీ అయిదు రాష్ట్రాలు చుట్టూ వున్నాయి. వాటన్నింటినీ కలిపేది నేషనల్ హైవేస్. ఇదంతా 1456 మైళ్ళు. ఇది చాలా తక్కువ అని మనవిజేస్తున్నాను. ఎక్కువ కొరకు ప్రయత్నం చేయాలి. ఇక, స్టేట్ రోడ్స్, 12,860 అని చెప్పారు. ఈ స్టేట్ రోడ్స్ పరిస్థితి నేను ఇప్పుడే మనవిజేశాను. వాటిపై నుండి వెడితే శరీరం హానం కాకుండా వుండే పరిస్థితిలేదు. అందరూ అంగీకరించిన విషయమే. అవి అట్లా వుండగా, జిల్లాపరిషత్తు వారికి అప్పగించారు—రోడ్లు వేయడం. నేనుకూడా పదేళ్ళ సమితి ప్రెసిడెంటుగా చేశాను ఏ ఒక్క రోడ్డుకు పదేళ్ళనుంచి డబ్బు ఇస్తున్నప్పటికీ, ఆ రోడ్డు అంతా రాళ్ళు తేలిపోవడం జరుగుతున్నది. టెక్నికల్ పర్సోనెల్ చెప్పే మాటకు వ్యతిరేకించే అధికారం లేదు. వారు న్యూ ఎస్టిమేషన్ పదివేలువేస్తే, మేము పొరంలో త్రవ్వించడానికి రెండు వేలకే అవుతుంది. ఈ పదివేలు 36 అడుగుల లోతు 8 అడుగులు వెడల్పు రెండు వేలతో చక్కగా 36 అడుగుల లోతు 12, 15 అడుగుల వెడల్పుతో చక్కగా నుయ్యి త్రవ్వించుకోగలము. ఇది ఓపెన్ స్కాండెల్. ఎందుకు దిద్దుకోరు? టెక్నికల్ పర్సోనెల్ అంటారు. రోడ్డు వేయడానికి నుయ్యి త్రవ్వడానికి పెద్ద టెక్నికాలిటీ ఏమిటో నాకు బోధపడడం లేదు. ఇందులో అనూహ్యమైన, సూక్ష్మాతిసూక్ష్మమైన టెక్నికల్ స్కిల్ ఏమి యిమిడిలేదు. ఇది ఓపెన్‌గా జరుగుతున్నది. ఈ ప్లండర్‌ను కాచుకోవాలి; లంచగొండితనం లోపాయి కారిగా జరిగిపోతుంటుంది Open straightway plunder is going on before our very eyes. దీనిని అరికట్టలేకపోతే ప్రభుత్వం దేనికి; పరిపాలన దేనికి? నేను ఇక శ్రీకాకుళం గురించి చెబుతాను. శ్రీకాకుళం అంతట యీ డిమాండుతో ఒక బ్రిడ్జి గురించి చెప్పారు. ఒక హాస్పిటలు గురించి చెప్పారు. ఇంతకు తప్ప శ్రీకాకుళం మొత్తానికి యీ డిమాండులో ఏమీ యివ్వడం జరగలేదు. శ్రీకాకుళం పట్టణానికి ఒక బ్రిడ్జి ఉన్నది. అది ఎప్పుడో డచ్‌వారు, బ్రిటిషు వారికి పూర్వం కట్టినటువంటిది. అది ఎప్పుడు పడిపోతుందో చెప్పలేము. అది వారెవరో కట్టినది కాబట్టి ఇంతకాలం ఉన్నది, మన వారు కట్టినదైతే యీపాటికే పడిపోయి ఉండేది. దానిమీదనుంచి వెడుతున్నాము, ట్రాఫిక్ పెరుగుతున్నది. శ్రీకాకుళం ప్రజల క్షేమం దృష్టినైనా మంత్రిగారు ఆలోచించి ఆ బ్రిడ్జి పని చేయాలని కోరుతున్నాను. లేకపోతే చాలా ప్రమాదం వస్తుంది. ఎప్పుడో ఒకసారి ఆకస్మాత్తుగా ఎడ్జర్న్‌మెంట్ అఫ్ ది హౌస్ కోరే స్థితి రాకుండా చూడాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. తోటపల్లి బ్రిడ్జి నాగావళి నదిమీద ఉన్నది. 1930 నుంచి నేను కాలేజీలో చదువుతున్నప్పటి నుంచి ఇంజనీర్సు దానిని వీక్ బ్రిడ్జి అంటూనే ఉన్నారు. బస్సులనూ, లారీలనూ ఆపుతున్నారు. వీక్ కండిషనులో ఉన్నది అంటున్నారు. కానీ 5 రూపాయలు చెల్లిస్తే లారీలు, బస్సులుకూడా ఆగడంలేదు. ఇంజనీర్సు కంట్రోల్‌లో ఈ బస్సులూ

ఇవీ ఉండాలని అంటున్నారు. ఇది 40 ఏండ్లనుంచీ జరుగుతున్న వ్యవహారం. దానిని రీప్లేస్ చేయాలంటారు, చేయరు. ఈ ఫ్రాడ్‌నుకూడ ఆపడంలేదు. నేను ఉపముఖ్య మంత్రిగారికి మనవిచేస్తున్నాను; యిది నా పర్సనల్ నాలెడ్జి. జరుగుతున్న విషయం. దీనిని అరికట్టడానికి గానీ లేక మార్పు చేయడానికిగానీ వారు ఏమైనా చేయాలని కోరుతున్నాను. రైల్వే ఓవర్ బ్రిడ్జస్ గురించి చెప్పాలంటే యిప్పుడు టైములేదు కాబట్టి నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. సీతారామయ్య :—అధ్యక్షా, మన గౌరవనీయ ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను హృదయపూర్తిగా బలపరుస్తున్నాను. వారు చాలా అనుభవజ్ఞులు, మేధావి. కాబట్టి యీ సంవత్సరం యీ ఖర్చు సక్రమ పద్ధతిలో నడుపుతారని ఆశిస్తున్నాము. రోడ్ల విషయంలో చిన్న లోపం ఉన్నది. నంద్యాల నుంచి ఆళ్ళగడ్డ వెళ్ళే రోడ్డులో ఒక బ్రహ్మాండమైన చింతచెట్టు ఉండేది. ఇప్పుడు ఆ చెట్టులేదు. మొదట కొన్నాళ్ళు కొమ్మలు లేవు, ఆ తరువాత మొదలేపోయింది. ఇది ఎట్లా పోతుంది. యిది ప్రభుత్వ సొమ్ము కాదా అనే విషయం గురించి ఎవ్వరూ పట్టించుకోరు. నేను యిది ఎగ్జాంపుల్‌గా చెప్పాను కానీ అన్నిచోట్ల కూడా యిట్లాగే ఉన్నది. రాయలసీమలో రోడ్ల విషయం వారికి తెలియనిదికాదు. కడప జిల్లాలో అనేక నదులు ఉన్నాయి. కమలాపురం దగ్గర పాపాగ్ని, కొండాపురం దగ్గర ఇంకొక నది ఉన్నాయి. ఆ నదులకు అనేక సంవత్సరాల నుంచీ ఓవర్‌బ్రిడ్జి కానీ, కాజ్ వే కానీ కావాలని అసెంబ్లీ సభ్యులూ, ప్రజలూ కూడ కోరుతున్నారు, ఎస్టిమేట్సు అయినాయి, టెండర్సు అయినాయి అంటున్నారు కానీ ఇంతవరకూ ఏమైనదీ అర్థం కాకుండా ఉన్నది. అది చాలా ముఖ్యమైన రోడ్డు. అటువంటి ముఖ్యమైన రోడ్డులో కూడా ఏరులపైన కాజ్ వే కూడా లేని పరిస్థితి ఉన్నది. ఈ విషయం ఉపముఖ్యమంత్రి గారు చాలాసార్లు వినే ఉంటారు. వారికి తెలియని విషయం కాదిది. కూలీలు ఇప్పుడు ఏ పనులూ లేక అల్లాడుతున్నారు. ఈ పని ప్రారంభిస్తే కొన్ని వందలమందికి పని దొరుకుతుంది. అక్కడ శాశ్వతమైన పనికూడా జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎర్రగుంట్ల—ప్రొద్దటూరు దగ్గర పెన్నా నదికి 50—60 సంవత్సరాల క్రిందట ఒక కాజ్ వే కట్టారు. మా జిల్లాలో ప్రొద్దటూరు చాలా ముఖ్యమైన పట్టణం. రాకపోకలకు ఆ కాజ్ వే వెడల్పు చాలా తక్కువ రెండు లారీలూ, బస్సులూ వెళ్ళాలంటే కుదరదు. ఎక్కువ ట్రాఫిక్ ఉన్నది. ఆ రోడు వెడల్పు చేసినదీలేదు. ఓవర్‌బ్రిడ్జి కట్టినదిలేదు. నీరు వస్తే బస్సు పోవడానికి భయంగా ఉన్నది. అటువంటి ముఖ్యమైన పనులుకూడా చేయకపోవడం అన్యాయం. ఇటువంటివి అనేకం ఉన్నాయి. కడప జిల్లాకు సంబంధించి సాగు చెట్ల విషయం ఉన్నది. పూర్వం పెద్దవారు కష్టపడి పెట్టారు వాటిని. వాటి రక్షణ గ్రామ వ్యవస్థకైనా యివ్వాలి లేకపోతే పోలీసు డిపార్టుమెంటుకైనా యివ్వాలి. చెట్లు ఎట్లా పోయాయనేది కూడా దిక్కు మొక్కు కూడా లేకపోవడం చాలా విచారించవలసిన విషయం. ఈ ప్రభుత్వం యీ సాగు చెట్లను రక్షించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సాగు చెట్లను క్రొత్తగా వేయడంకూడా చాలా అవసరం. కడపజిల్లాలో అన్ని రోడ్డు సదుపాయాలూ కలుగ జేయాలని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను

شری شفیع الرحمن (سیتارام باغ) - مسٹر اسپیکر سر - سالار جنگ میوزیم کے عرصے سے مجھے یہ کہنا ہے کہ وہاں بہت چوریاں ہورہی ہیں - اسٹیٹ گورنمنٹ ہماری ذمہ داری نہیں ہے کہکر ٹال دیتی ہے - یہ کوئی مناسب بات نہیں ہے - سالار جنگ میوزیم کی اہمیت سے سارے ہی لوگ واقف ہیں - ہم ہندوستانی ہیں اسکے بعد ہم آندھرا کے - تلنگانہ کے یا کہیں اور کے ہونگے - اسلئے اس سلسلہ میں اسٹیٹ گورنمنٹ کو مناسب کارروائی کرنا چاہئیے -

دوسرے یہ کہ سنٹرل گورنمنٹ نے ۳۷ کروڑ روپیہ روڈس کے سلسلہ میں دیا ہے - میں ڈپٹی چیف منسٹر صاحب سے یہ معلوم کرنا چاہتا ہوں کہ وہ تلنگانہ میں کتنا خرچ ہوا اور آندھرا میں کتنا - روڈ فنڈ سے مرکزی حکومت نے بارہ کام منظور کئے ہیں اس میں سے ایک کام تلنگانہ کیلئے منظور ہوا آصف آباد روڈ کا - وہ بھی برلا کو خوش کرنے کے لئے میں سمجھتا ہوں کہ اسٹیٹ گورنمنٹ نے منظور کیا ہے -

اسٹیٹ روڈس کے سلسلہ میں ۱۸ کروڑ روپیہ منظور ہوا جسمیں سے تلنگانہ کے لئے صرف ۵۰ لاکھ روپیہ ہے - شکر کے کارخانوں کے لئے ۱۰ لاکھ روپیہ منظور کیا گیا - وہ سارے کا سارا آندھرا میں خرچ ہورہا ہے -

ریلوے سیفٹی ورکس کے تحت ۹۲ لاکھ روپیہ سنٹرل گورنمنٹ سے منظور ہوا اس میں سے اسٹیٹ گورنمنٹ نے ایک کام بھی نہیں کیا - سات کام منظور ہوئے - جسمیں سے ایک کام بھی نہیں ہوا - یہی وجوہات تھے کہ ایک تحریک 'جے تلنگانہ' کے نام سے شروع ہوئی اور چند لیڈروں کی سیاسی بیروزگاری دور کرنے کے بعد "ہائے تلنگانہ" پر ختم ہوئی -

نیشنل ہائی ویز کے تعلق سے میں ڈپٹی چیف منسٹر صاحب سے یہ معلوم کرنا چاہونگا وہ کیا وجہ تھی کہ مسٹر ستیا نارائن راؤ صاحب سے اسٹابلشمنٹ اور نیشنل ہائی ویز کا قلمدان چھین لیا گیا اور ایک جونیر آدمی اچھوت راما کے حوالہ کیا گیا - جب سے اچھوت راما صاحب آئے ہیں سارے نیشنل ہائی ویز کے اندر سارا گھپلا اور کرپشن کا ایک نیا دروازہ کھل گیا ہے - میں آپکو بتاؤں جتنے بھی روڈس پر اسٹریس ہیں ان میں سے ایک بھی اسٹرائپ کریکٹ نہیں ہے - اسٹرائنس پر مٹی جم گئی ہے - کنٹراکٹرس اور افیسرس کی ملی بھگت ہے - جسکی وجہ سے ہاف انچ کنکر کی بجائے ۲ انچ اور ۳ انچ کا کنکر ہے - اسمیں فٹی پرسنٹ پبلک کا روپیہ ویسٹ اور کنٹراکٹداروں کی نذر ہورہا ہے - نیشنل ہائی ویز میں جہاں ری کانکریٹنگ ہورہی ہے وہاں پر مکسر کا استعمال نہیں ہورہا ہے - میں خود دیکھا ہوں - ابھی حال ہی میں ۵۷ میل پر کاورٹ کولاپس ہوگیا - ڈپٹی چیف منسٹر صاحب کے علم و اطلاع میں یہ بات نہیں ہے - ایسے افیسروں کو چھوڑدیا گیا ہے - کیوں نہیں انکے خلاف کارروائی کیجاتی -

بلڈنگس کے تعلق سے میں یہ بتلاؤنگا کہ مینٹیننس کیا جاتا ہے ۔

ہمارے پاس سٹی میں چار مینار ہے اسکا آج تک مینٹیننس نہیں کیا گیا ۔ ایک کروڑ روپیہ مینٹیننس کا گتہ داروں اور افسروں میں تقسیم ہورہا ہے ۔ مثال کے طور پر ۶۸ع میں ۵۰ ہزار روپیہ کا پیاچ ورک یعنی گوڑ کیاٹے منظور ہوا ۔ لیکن ایک پیسہ کا بھی پیاچ ورک نہیں ہوا ۔ میں چیلنج کے ساتھ کہہ رہا ہوں ۔ صرف نام پایا ملیا کا لکھکر ڈپارٹمنٹل ورکس کے نام سے یہ تمام روپیہ ہضم کرلیا گیا ۔ کوآپریٹیو سوسائٹی کے نام سے ۔ پرانی شراب نئی بوتل میں کے مصداق ۔ جسطرح رکشاووں اور موٹرگاڑیوں کی کوآپریٹیو کے ڈرائیورس ہی صدر ہوتے ہیں لیکن یہاں ہر گتہ دار ہی گتہ دار ہیں ممبر کے نام سے کوئی آدمی نہیں ہے ۔

ایک ایک آفیسر آج حیدرآباد میں سات سات سال سے ہے ۔ تین سال کا ٹائم ہونے کے بعد اگزیکٹیو انجنیر ۔ اسسٹنٹ انجنیرس کو یہاں کیوں رکھا گیا ۔ میں معلوم کرنا چاہتا ہوں ۔

شیڈول آف ریٹس میں ترمیم کر کے صرف مارکٹ ریٹ رکھنا چاہئے ہیڈ کوارٹر سرکل میں بہت گڑبڑ ہورہی ہے ۔ اسکے لئے ایک تحقیقاتی کمیشن قائم کرنا چاہئے ۔

سٹی میں ٹرافک کی بہت تکلیف ہے ۔ کم از کم دوپل اور بنائے جائیں ہمارے پاس پانی کی جتنی تکلیف ہے شاید اتنی کہیں اور نہیں ہوگی ۔

لوگ سمجھتے ہونگے کہ شہر میں رہنے والے والوں کو پورے امینیٹیز اور فسلیٹیز ملتے ہونگے ۔ لیکن میں پورے یقین کے ساتھ کہتا ہوں کہ ہماری حالت ولیجس سے بھی بدتر ہے ۔ ہمارے پرانے شہر میں رات کے دو بجے جبکہ سونے اور آرام کرنے کا وقت ہوتا ہے ۔ لوگ پانی کے لئے ''کیو،، لگاتے ہیں ۔ سنتے ہیں کہ مانجرا سے پانی آرہا ہے ۔ سری سیلم سے پانی آرہا ہے ۔ یہ صرف پانسچابلہ پروگرام کے تحت ہمیں تسکین دیجاتی ہے ۔ اسکا کوئی عمل نہیں ہوتا ۔ پانی کے مسئلہ کو افضلیت دیکر حل کرنا چاہئے ۔

ایسے افیسرس جو سات آٹھ سال سے سٹی میں ہیں یا جنکی تین سال سے زیادہ کی اسٹانڈنگ شہر میں ہے انکا فوری ٹرانسفر کیاجانا چاہئے ۔

ریلوے برجس کے تعلق سے میں یہ کہونگا کہ جہاں پر ٹرافک زیادہ ہے فوری انڈر گراونڈ یا اوپر کے بریج بنائے جائیں ۔

مینٹیننس کے کاموں کیلئے سٹی میں گتہ داروں کی کوآپریٹیو سوسائٹی بنا کر صرف انہی کو پیسہ دیا جارہا ہے ۔ اسمیں یہ امنڈمنٹ کیاجائے کہ مزدور ہی اسکا صدر ہو ورنہ میں آپکو یقین دلاتا ہوں کہ ہیڈکوارٹر سرکل میں جو ا کہ

کروڑ روپیہ کا مینٹیننس ہورہا ہے۔ وہ سارا پرانے گتہ دار اور انجینیرں ملکر تقسیم کرلے رہے ہیں۔ اسکی تحقیقات کی جائے تو مناسب ہے۔

శ్రీమతి కె. మంగతాయారమ్మ (కైకలూరు) :— అధ్యక్షా, ఉపముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ డిమాండులను నేను బలపరుస్తూ ఒకటి రెండు విషయాలను చెప్పదలచినాను. డబ్బులేని కారణముచేత జిల్లా పరిషత్తు రోడ్లను ఈ శాఖవారు తీసుకొనుటకు ప్రభుత్వం వెనుకాడుతున్నదని ఉపముఖ్యమంత్రిగారు చెప్పి ఉన్నారు. ఐతే ఈ రోడ్లకు మోక్షము ఎప్పుడు ? మా కైకలూరు తాలూకాలోని జిల్లా పరిషత్తు రోడ్లు చాలా అధ్వాన్నముగా ఉన్నవి. పరిషత్తువారు ఎంత మాత్రం మైంటేను చేయలేకుండా ఉన్నారు. మాది కొల్లేటి ప్రాంతము. ఎక్కువ భాగం నల్లరేగడి నేల. తరచుగా వచ్చు ముంపువల్లనూ, రోడ్లకు రెండు ప్రక్కలా ఉండు మురుగు వల్లనూ, ట్రాక్టర్లు, లారీలు, స్టేటు బస్సులు తాకిడికి రోడ్లు క్రుంగిపోతూ ఉన్నవి. ఎక్కడ చూచినా లేచి పోయే కంకరే. ఈ హీన స్థితిలో జిల్లా పరిషత్తువారు పెట్టే స్వల్ప పెట్టుబడి ఒక నెల రోజులకు కూడా చాలదు. మిగతా 11 నెలల గతి ఏమిటి ? ప్రభుత్వమునకు ఎంత డబ్బు లేకపోయినా, మా పల్లపు ప్రాంతాలలోని రోడ్లనైనా తీసుకుని అభివృద్ధి చేయవలసిందిగా కోరుచున్నాను కైకలూరు-ఒలిదిండి రోడ్డు, కైకలూరు-కోరుకొల్లు రోడ్డు, సింగరాయపాలెం-ఉప్పుటేరు రోడ్డు — వీటిని జిల్లా పరిషత్తు నుంచి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కైకలూరు ఏలూరు రోడ్డులో ఉన్న చినఎడ్లగాడి వంతెన పూర్తి ఐనది. దానిగురించి వేసిన మట్టికట్ట ప్రవాహమును ఆపి ముంపు ఎక్కువ చేస్తున్నదని మా రైతులు చెప్పుచున్నారు. ఆ కట్టను వెంటనే తీసివేయవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు థాంక్స్.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :— అధ్యక్షా, గౌరవనీయులైన ఉపముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన ఐదు డిమాండ్లు కలిసి కొద్ది తక్కువగా 30 కోట్ల రూపాయల ఖర్చుకు సంబంధించిన డిమాండ్లు. వీటిలో అనేక విషయాలు చేర్చారు. 1971-72 లో చేర్చిన ఆదివాసి రోడ్లను ఎ.పి ఆర్.సి. వారు డబ్బు ఇవ్వని కారణం చేత ఆపివేసినట్లు ఇందులో చెప్పారు అటువంటి 17 రోడ్లను ఇందులో కనబరిచారు ఈ ఎస్టిమేట్లను మా డిపార్టుమెంట్ ఎంతో కష్టపడి తయారు చేసినది, వారు డబ్బు ఇవ్వని కారణంగా ఆపివేసాము అని తెలియచేయడానికి వీటిని ఇక్కడ చేర్చినట్లు కనబడుతోంది. కనీసం తమకు ఉన్న డబ్బుతోనైనా ఏదైనా మరమ్మత్తులు చేయ డానికి పూనుకుంటారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎ.పి.ఆర్.సి. వారు డబ్బు ఇచ్చినప్పుడే ఆదివాసి ప్రాంతాలలో రోడ్లు నిర్మాణం కావాలంటే బహుశ ఈ పంచవర్ష ప్రణాళిక పూర్తి కావచ్చునేమో. అటవీ ప్రాంతాలలో ఉన్న ప్రజలు కాని ఆ ప్రాంతాలనుంచి రావలసిన కలప వగైరాలు కాని ఇతర ప్రాంతాలకు రావాలంటే అరణ్య ప్రాంతాలలో రోడ్లు వేయడం అవసరం. ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇది రోడ్లకు ప్రాధాన్యత వహించిన బడ్జెట్. దీనిని రహదారి బడ్జెట్ అనడంకంటె రాదారీ బడ్జెట్ అనవచ్చును. రాదారీ అంటే ఒక వస్తువు తీసుకుపోవడానికి రాదారీ, పర్మిట్ ఇస్తారు. ఈ రోడ్ల పైన

ప్రయాణం చేయాలంటే ఇంటివద్ద ఒక పర్మిషన్ తీసుకుపెళ్ళాలి. మరల వచ్చేసరికి ఏ ఉప్పునీరో, టర్పెంటైనో తెచ్చి ఉంచాలని చెప్పి వెళ్ళాలి. కొల్లాపూరునుంచి యాటర్లకు 20 మైళ్ళ రోడ్డు ఉంది. ఆనె సంస్థానం కాలంలో ఫీల్డు మెటలుతో వేయబడింది. గుంతలు గుంతలుగా పడి ఉంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఒక పర్యాయం ఇంజనీరు సాహెబ్‌కు దయకలిగి ఫీల్డు మెటల్ వేసారు. తరువాత మరల మొత్తుకోగా మొత్తుకోగా రెండు సంవత్సరాలు ప్రయత్నం చేస్తే ఇంత మట్టి చేర్చాడు. ఫీల్డు మెటల్ తీసుకువచ్చి ఒక చిన్న కంకర రాయితో ఫీల్డు మెటల్ వేస్తే దానిపై మొరం బదులు మట్టి వేస్తుంటే ఈ విషయమై సమయం తీసుకుని ఎస్.ఇ. గారికి తెలిపి వారి ద్వారానైనా సక్రమంగా చేయించాలని పది రోజుల క్రితం ఉపముఖ్య మంత్రిగారిని వ్రాతపూర్వకంగా కోరగా వారు కరుణతో ఆర్డరు వేసారు ఆ ప్రాంతాన్ని వెళ్ళి చూడాలని. ఆ ఆర్డరు ముట్టిందో లేదో తెలియదు కాని ఎస్.ఇ. గారు ఆ ప్రాంతానికి వెళ్ళలేదు. ప్రజలకు విసుగు వచ్చి అక్కడ ఉండే ఓ.వో. గారిని పట్టుకుని ఇటువంటి మెటల్ వేస్తే రోడ్డు ఎందుకు, దుమ్ము ఎందుకు దండగ చేస్తున్నారు, కంప్లయిన్ చేయవలసి వస్తుంది అంటే కంట్రాక్టరు పెద్దకు వెళ్ళి ఎస్. ఇ. వస్తారని చెప్పి చేయడం జరిగింది. అంతేకాని ఎస్ ఇ. గారు అక్కడకు వెళ్ళలేదు. వారికి దయ కలుగలేదు. నిజమే. వారి మోటారు ఆ రోడ్డుపై పోవడం కష్టం. ఆ రోడ్డు పరిస్థితి ఎస్. ఇ. గారికి కూడా తెలుసు. వారు ఎక్కబోయే ఎంబాసిడరు కాని ఫియాట్ కాని ఆ రోడ్డుపై పెడితే టైరు బరస్టు కావచ్చును, కమాన్ విరుగవచ్చును. ఆ ఇబ్బంది ఉంది కనుక వారు జీపునైనా తీసుకువెళ్ళి ఆ ప్రాంతాన్ని చూచి సవరించాలని కోరుతున్నాను. ఆ ప్రాంతంలో 41 మైళ్ళ రోడ్లు నాలుగు ఉన్నాయి. వాటిని సవరించలేక ప్రజలను నానాయాతనలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ రోజులలో ఒక తాలూకాలో 40-45 మైళ్ళ దూరమైనా సక్రమమైన రోడ్డు పి. డబ్ల్యు. వారిది లేదంటే చాలా విచారకరమైన విషయం. ఈ మధ్యనే గౌరవనీయులైన వెంగళరావుగారు వచ్చి చూచారు. వారు కూడా ఆశ్చర్యపడ్డారు. కొల్లాపూరు ఇంత పాడుగా ఉంటుంది అనుకోలేదు. ప్రజలు ఇంత అమాయకంగా ఓర్చుకుంటారని నేను అనుకోలేదు అని సెలవిచ్చారు. కొల్లాపూరుకు ఒక మైలు దూరంలో మైదారం వాగు ఉంది. ఇప్పుడు కాకపోయినా సెప్టెంబరులో వర్షాలు వచ్చేసరికి, 150 మైళ్ళు ప్రయాణం చేసి అక్కడకు వెడితే నీళ్లు రావడంవల్ల ఎక్కడి బస్సులు అక్కడే ఆగిపోవాలి. అక్కడ 30-40 వేలతో కాజ్‌వే కట్టవచ్చును. 20-25 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు మొరపెట్టుకున్నా, ఇంజనీర్లకు దయకలగడం లేదు. ప్రజల ప్రార్థనలు అరణ్య రోదనాలుగా మారాయి. ఆ ప్రాంతాలను ఈ విధంగా చూడడం దురదృష్టకరం. ఉపముఖ్యమంత్రిగారు దయ తలచి దీనిని సాధ్యమైనంత త్వరగా చేయిస్తారని భావిస్తున్నాను. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌నగర్, మంజీరా పథకాల క్రింద హైదరాబాదు పట్టణానికి నీరు సరఫరా చేస్తున్నారు. ఐనప్పటికి నీళ్లు సక్రమంగా సరఫరా కావడంలేదని ప్రతి రోజూ ఇక్కడ జరుగుతున్న గోల తమకు తెలుసు మా మిత్రులు ఏమి అంటున్నారంటే —మంజీరానుంచి నీళ్లు హైదరాబాదుకు వస్తే మా పొలాలు ఎండిపోయే

పరిస్థితి వస్తుంది అని చెప్పే మిత్రులు ఉన్నారు. ఇంత పెద్ద పట్టణానికి నీటిని ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో సప్లయిచేసి ప్రజలను బాధనుంచి విముక్తి చేయాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లాకు ఐదున్నర లక్షలుమాత్రమే రోడ్లకు కేటాయించారు. అదికూడా ఆత్మకూరుపోయే రోడ్డులో వంతెన కట్టడానికి. అట్లాకాకుండా వెనుకబడిన తాలూకాలలో కనీసం 10 లక్షలైనా కేటాయించి రోడ్లకు మెటలింగ్ చేయించి చిన్న చిన్న కాజ్‌వేలు నిర్మాణం చేయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. 1965 వ సంవత్సరములో కొల్లాపూరులో రెండు సూట్లతో ఒక టి. వి. మంజూరైనది. దానికి స్థలం కావాలంటే మేము చూపించాము. కలెక్టరుగారుకూడా ఎన్నోసార్లు చెప్పారు. ఇంతవరకు ప్లాన్సు తయారు కావు. కట్టడం లేదు. ఎవరైనా వస్తే కష్టంగా ఉంటున్నది కాబట్టి ఈ విషయంలో తప్పనిసరిగా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

Sri Yellappa:— Mr. Speaker Sir. I would like to ratify the demand made by the Honourable Minister with the following observations. On page ? of the Statement, it is stated "The Oriental Manuscripts Library and Research Institute which was established in 1968 has been collecting rare and valuable manuscripts in the entire State and making them available for research scholars. It has also undertaken the publication of several ancient manuscripts." How many rare and valuable manuscripts are discovered? It is not specified here. How many such manuscripts are published? That is also not mentioned in this statement.

At Ananthapur, District Judge's Bungalow is there and on South-west corner of the bungalow there is a railway gate. It is on the main line running from Guntakal to Bangalore. There is another road crossing West to East On four sides of these, there are pits of 15 to 20 feet deep. From the western side it is very deep and on the eastern side, the degree of depth is not so. If a fully loaded lorry had gone, either it may ail or some how recede and for every 2 or 3 months, there will be two or three accidents. Those that are sitting on the tops will fall into the pits. This is the feature for every two or three months. It is very convenient if either an overbridge or under bridge is constructed. Therefore, I request the Ministry to construct either an over-bridge, or under bridge because it is very inconvenient for the passengers to pass on.

Sir, there are no big buildings for the following offices in Ananthapur Town. For instance, there is no office for Deputy Superintendent of Police, nor is there any quarter for this officer. There is no big office for the District Registrar and Commercial Tax Officer.

I request the Honourable Minister to consider to take up construction of these buildings. From Penugonda to Madakasira, there is one road. It falls under the jurisdiction of the Zilla Parishad, Ananthapur. Every year River Penna runs across between villages Peddamalatur to Cherukur, which is an obstruction in the rainy season for traffic. So I hope, the Ministry will take up

constraction of a bridge across the river, Penna, taking this from the Zilla Parishad Anantapur. Provision is made for Rs. 180 lakhs for level crossings, over bridges and under Bridges. I request the Ministry to take up either the over bridge or the under-bridge or the level crossings on the roads on four sides of the District Judge's Bungalow.

Thanking You.

శ్రీ యన్. పాపిరెడ్డి (కనిగిరి): -అధ్యక్షా, పి. డబ్ల్యు. డి డిమాండును నేను బలపరచలేకపోతున్నాను. ఎందుకంటే ఇంట్రడక్షనులోనే ఉపముఖ్యమంత్రిగారు ది కండిషన్ ఆఫ్ ది హైవేస్ ఈజ్ నాట్ శాటిస్‌ఫాక్టరీ అన్నారు. అది వాస్తవం కాదు వాస్తవం ఏమిటంటే ది కండిషన్ ఆఫ్ ది హైవేస్ ఈజ్ హైలీ డిప్లోరబుల్ అని చెబితే బాగుంటుంది. ఎందువల్లనంటే సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఢిల్లీనుంచి ఒక మిలటరీ ఆఫీసరు వచ్చారు. వచ్చి, ముఖ్యమంత్రిగారికి ఘాటుగా వుత్తరం వ్రాశారు. ఆంధ్రరాష్ట్రంలో ఏ రాష్ట్రనుండి యిక్కడకు వచ్చినప్పటికి ఒరిస్సానుంచిగాని మహారాష్ట్రనుంచిగాని మైసూరునుంచిగాని ఏవైపునుంచి మన రాష్ట్రంలో అడుగు పెడితే నిద్రపోతున్నవానికి జెర్కు యిచ్చి ఎగిరిపడతాడు ఆంధ్రరాష్ట్రం వచ్చినట్లు తెలుసుకుంటాడు. అని సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిలటరీ ఆఫీసరు ఉత్తరం వ్రాశారు అప్పటినుంచి రోడ్లను మెరుగుపరచాలనే ప్రయత్నం ఆంధ్రరాష్ట్రంలో జరిగింది అందుచేత ది కండిషన్ ఈజ్ హైలీ డిప్లోరబుల్ అని యింట్రడక్టరీ స్పీచిలో వ్రాసివుంటే బాగుండేది. అంత అధ్వాన్నంగా ఉంది. కేంద్రప్రభుత్వం యిచ్చిన అయిదున్నరకోట్ల రూపాయలను నేషనల్ హైవేస్ మీద ఖర్చుపెట్టిందంచేత ఒక కోటి రూపాయలు సరండర్ చేసినట్లు మాకు తెలిసినది. కాని యిక్కడ వ్రాయడం అదనంగా 24 లక్షలు ఖర్చుపెట్టినారని వ్రాశారు. మాకు వచ్చిన వార్తలు నిజమో వారు వ్రాసనది నిజమో ఉప ముఖ్యమంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. మొట్టమొదటినుంచి భారత దేశంలో స్వతంత్రం వచ్చినప్పటినుంచి యిక్కడ భూస్వాములు, కోటీశ్వరులు, కంట్రాక్టర్సు, పోలీసు రాజ్యంతప్ప సామాన్య మానవుని రాజ్యం కాదని స్పష్టముగా అర్థం అవుతోంది. సూపరింటెండింగు యింజనీర్స్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఎస్టిమేట్సు తయారు చేస్తున్నారు. చేసినతరువాత కంట్రాక్టరు టెండర్సు తీసుకునేలోపల ఎస్టిమేట్సుమీద 40%, 50% అదనంగా రివైజుచేస్తున్నారు. ఎస్టిమేట్సు తప్పు ఉందా? ఇంజనీర్స్ తప్పు కంట్రాక్టర్సు తప్పు ఉందా? ఎందువల్ల ఆవిధంగా జరుగుతున్నది చీఫ్ ఇంజనీర్స్‌కు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుకు సంబంధించిన కంట్రాక్టర్సు స్వలాభంకోసం ఆశపడి వారికి యిష్టమైన మనుష్యుల లాభంకోసం 6% పెంచినందువల్ల కోటి రూపాయల పని రెండు కోట్ల వరకు ఖర్చు పెరుగుతున్నది. ఉదాహరణకు ప్రాజెక్టు అక్రాస్ వెంకయ్య కెనాల్ 43.95% రివైజ్డు ఎస్టిమేటు వేసినారు. వైడెనింగ్ నేషనల్ హైవేస్ మద్రాస్-కలకత్తా 317 మైలు టు 327 మైల్ 58.68% అదనంగా పెంచారు. 340 మైల్ టు 355 మైల్ వరకు 52.28% అదనంగా రివైజ్డు ఎస్టిమేటు చేశారు. బ్రిడ్జి ఆన్ నాగావళి 42.4% అదనంగా రివైజ్డు ఎస్టిమేట్స్ చేశారు. అందుచేత ఏదో 10 శాతం రివైజ్ అయితే అర్థం ఉంటుంది కాని 50% అదనంగా చేయడంతో

అర్థం లేదు. అందువల్ల ఈ లోపం ఆఫీసర్స్‌లో ఉందా డిపార్టుమెంటులో ఉందా సిస్టంలో ఉందా ఎక్కడ ఉందనేది ఆలోచించాలని కోరుతున్నాను. మన దేశములోని ప్రముఖ రాజకీయవేత్త అయిన శ్రీ రాజగోపాలాచారిగారు P. W. D. is enemy No. 1 అని చెప్పారు. ఈ డిపార్టుమెంటులోనే పక్షపాతము, విపరీతమైన లంచగొండితనము జరుగుతున్నది. ఉపముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని దీనిలో వున్న లొసుగులను సరిదిద్ది డ్రాస్టిక్ ఛేంజెస్ తీసుకువస్తేతప్ప సాధ్యమయ్యే విషయము కాదు. ఏజన్సీ రోడ్ల విషయము వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధికి ఇక్కడ రోడ్లు వేయడములేదు. అక్కడవున్న నక్సలైట్లను చంపించడానికి మాత్రమే అక్కడ రోడ్లు వేస్తున్నారు అనేది అర్థమవుతున్నది జిల్లాపరిషత్తు రోడ్లు రిపేర్సు లేక అథోగతిలో వున్నవి. వాటిని ఏమీ చేయాలో అర్థము కావడములేదు వీటిని హైవేస్ వారు తీసుకోకపోతే న్యాయము జరగదని మనవిచేస్తున్నాను. షుగర్ ఫ్యాక్టరీస్‌కి కనెక్టింగ్‌రోడ్స్ వున్నవి. 7, 8 సం. ల నుంచి ఈ రోడ్లను బాగుచేయము లేదు. చాలా అధ్వాన్నస్థితిలో వున్నవి. చాగల్లురోడ్లు 7,8 సం. నుంచిరిపేరు చేయాలనుకొంటున్నారు కాని ఇప్పటికీ ఏమీ జరగలేదు. స్టాటిస్టికల్ బ్యూరో తీసుకొంటే వారు చేసే పని ఏమీ వుండదు ప్రోగ్రెసివ్ అసిస్టెంట్లు, వి. యల్. డబ్ల్యు. లు చేసే పని ఏమిటో అర్థము కాదు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత సామాన్యమానవుని పరిస్థితి ఎంతవరకు మెరుగు అయినది. కోటీశ్వరుల పరిస్థితి ఎంతవరకు మెరుగు అయినది. అని సరిగా అనలైజ్ చేసే పరిస్థితి అక్కడ ఏమీలేదు. జొన్నలు ఇన్ని పండినవి. సజ్జ యింత పండినది అని లెక్కలు యివ్వడముతప్ప సామాన్య మానవుని బాగోగులు ఎంత మెరుగు అయినవి, వారి ఆదాయము ఎంత పెరిగింది, సామాన్యమానవుని చేతుల్లోకి ఎంత ఆదాయము వెడుతున్నది. ఎవరు భాగ్యవంతులు అవుతున్నారు. సామాన్యమానవుని ఋణభారము ఎంత పెరిగింది అనే బేసిక్ ఇస్యూలమీద స్టేటిస్టికల్ డిపార్టుమెంటు పనిచేయడము లేదు. తాలూకా ఆఫీసులలోని ప్రోగ్రామ్స్ అసిస్టెంట్సు తాలూకాలో వుండే 200 గ్రామాలవరకు తిరిగి స్టాటిస్టిక్సు సేకరించవలసి వుంటుంది. వారు నెలలో 25 రోజులు టూర్ చేయాలికాని వారికి 22 రూపాయలే టి. ఎ. క్రింద యిస్తారు. 25 రోజులు టూర్ చేస్తే 22 రూ, టి. ఏ. ఇస్తే పనిఎట్లా జరుగుతుందో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. పని చేయడానికి వీలైన పద్ధతిలో టి. ఎ. యివ్వాలని, సీజనల్ క్రాప్ రిపోర్టులు తొందరగా వచ్చేవిధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, దేశములో అనాగరికత పోవాలంటే రోడ్ల నిర్మాణము కావాలనేది నిర్వివాదాంశము. రోడ్లు లేకపోవడమే ఈ అనాగరికతకు ముఖ్య కారణమని ధేబర్ కమిటీ రిపోర్టులోవుంది. దేశములోవున్న అనాగరికత పోవాలిఅంటే, గ్రామాల అభివృద్ధి జరగాలిఅంటే, రైతు పండించిన పంట మార్కెటుకు వచ్చి వారికి ఎక్కువ సౌకర్యము కల్గించాలి అంటే రహదారుల అవసరము ఎక్కువగా వుందనేది వేరే చెప్పనక్కరలేదు. ఈ విషయములో మన హైవేస్ డిపార్టుమెంటువారు వెనుక పడివున్నారనేది చెప్పడానికి విచారిస్తున్నాను. నేషనల్ హైవేస్‌కి యిచ్చే డబ్బు

అంతా ఖర్చు పెడుతున్నామా లేదా? వాటికి కేంద్ర ప్రభుత్వము నుంచి ఎక్కువ డబ్బును తీసుకురావడానికి కృషి చేయాలి. నేషనల్ హైవేస్ వేసే తీరు చూస్తుంటే ఆశ్చర్యము కలుగుతున్నది. కంట్రాక్టర్లు వున్నారు. వారికియిచ్చిన తారు గాని, డబ్బుగాని వారి జేబులలో వుంటోందికాని రోడ్లపైన కన్పించడంలేదు. అందువల్ల ఈ కంట్రాక్టర్ల సిస్టమ్‌ని రద్దు చేసి ప్రభుత్వమే రోడ్ల పని టేక్ అప్ చేయాలని మనవిచేస్తున్నాను. రోడ్లు వెడల్పు చేయడము కూడ చాల అవసరము. వెడల్పు చేయకపోవడమువల్ల, వంకరగా వుండడము వల్ల, కల్వర్ట్సు చిన్నవిగా వుండడము వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రతి రోజూ పేపర్సులో చూస్తూనే వున్నాము. కల్వర్టు పెద్దవిగా చేయడము అవసరము. ఇక మా నియోజకవర్గములో కేంద్ర ప్రభుత్వ సహాయముతో నందిగామ నుంచి చందర్లపాడు రోడ్ వేశారు. దానికి 18 లక్షలు ఖర్చు పెట్టారు. ఆ రోడ్ జిల్లా పరిషత్తు వారిది కాదంటారు. ఆర్. అండ్ బి. వారు వారి రోడ్ కాదని అంటారు. దీనికి అమ్మ, అయ్య లేకుండా వుంది. దీని పేపర్సు విషయములో నేను, ఇతర మిత్రులు కూడ జిల్లా పరిషత్తులోను అడిగాము, ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ఈ రోడ్ ఎవరి లెక్కలోను లేదట. 8 మైళ్ల రోడ్. 30 గ్రామాలకు సంబంధించిన రోడ్. చవిటికల్లు నుంచి వత్సవాయికి 32 మైళ్ళ రోడ్. కేంద్ర ప్రభుత్వము వారు 18 లక్షలు ఖర్చుపెట్టి వేశారు. అది గుంటూరు నుంచి ఖమ్మం జిల్లాను కలిపే రోడ్. దీనిమీద ఏ విధమైన పని జరగలేదు. గుంటూరు నుంచి, కృష్ణా జిల్లా మీదుగా ఖమ్మం జిల్లాను కలిపే 3 జిల్లాలకు సంబంధించిన రోడ్. ఇంత ఉపయోగకరమైన రోడ్‌ను ప్రభుత్వము వారు ఎందుకు నిర్లక్ష్యము చేస్తున్నారో అర్థము కాకుండా వుంది. నందిగామ నుంచి జొన్నలగడ్డకు వచ్చేచోట మునేరు మీద బ్రిడ్జి కట్టాలి. ఇక్కడ 40 గ్రామాలు వున్నవి. ఎవరైనా స్త్రీలు డెలివరీకి అదృష్టము కొద్ది చేరగలిగితే ఫరవాలేదు. కాని రవాణా సౌకర్యాలు సరిగా లేక చనిపోయిన పరిస్థితులు కూడ వున్నవి. ఆ 40, 45 గ్రామాలలోని రైతులు నందిగామలో వుండే రేటుకు 10 రూపాయల తక్కువకే వారి ధాన్యాలను అమ్ముకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నవి. ఏదో 30 లక్షల పథకము వుందంటున్నారు. దానిని వెంటనే మంజూరు చేయడానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. భవనాలు, బెజవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి 65 ఎకరాల భూమి వుంది. బెజవాడ బ్రహ్మాండమైన పట్టణము ఫ్లోటింగ్ పాప్యులేషను బాగా వుంటుంది. సరియైన వైద్య సదుపాయాలకు ఆసుపత్రి భవనాలు లేవు ప్రభుత్వ హాస్పిటల్‌కి భవనాలు లేని కొరత ప్రజలకు కన్పిస్తున్నది. కనుక భవనాల నిర్మాణానికి తగు చర్య తీసుకోవాలని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :— అధ్యక్షా, రోడ్ల విషయములో అనేక క్లాసిఫికేషన్సు వున్నవి. నేషనల్ హైవేస్ అని, మేజరు డిస్ట్రిక్టు రోడ్స్ అని, స్టేటు హైవేస్ రోడ్స్ అని, జిల్లా పరిషత్తు రోడ్స్ అని, పంచాయితీ సమితి రోడ్స్ అని, విలేజి రోడ్స్ అని అనేక రకాల రోడ్లు వున్నవి. చాల సబ్ స్టాండర్డు రోడ్స్ వున్నవి, స్టాండర్డు రోడ్స్ తక్కువ అని నేషనల్ హైవేస్ వారు వాటిని తీసుకోవడము లేదు. బాగా వున్న రోడ్లను తీసుకోవాలని ఎన్నిసార్లు దరఖాస్తులు యిచ్చినా తీసుకొనడము జరగడములేదు. అప్రూవ్డ్ ఆర్.టి.ఎస్. బస్ రూట్సు వున్న రోడ్స్.

బస్సులు 12 నెలలకు 4 నెలలకంటే తిరుగవు. కొస్త వర్షము పడినా చాలు బస్సు తిరగని పరిస్థితి వుంది. అప్రూవ్‌డ్ బస్ రూట్లు వున్న రోడ్లను అయినా తీసుకుని చేస్తే చాల ఉపయోగముగా వుంటుంది. ఆ రోడ్ల ఆఫ్ కీప్ బాగా వుంటే ఆర్ టి సి. బస్ పైర్ల వేర్ అండ్ టేర్ అగుతుంది ఆర్.టి.సి. లో వేర్ అండ్ టేర్ కి దాదాపు 20 పెర్సంటు ఖర్చు అవుతోంది. దానిని ఆపగలుగుతాము. కొంచెము ఇనీషియల్ ఇన్వెస్ట్‌మెంటుతో ఈ వేర్ అండ్ టేర్ ని అపడానికి వీలు వుంటుంది. రైతు పండించిన పంట మార్కెటుకు రావడానికి సౌకర్యము ఏర్పడుతుంది. కొంచెము వర్షము పడితే చాలు అసలు పోవడానికి వీలు వుండదు. అందువల్ల ఈ రోడ్స్ వేసుకొంటే బస్సు సౌకర్యానికి గాని. ఏ ప్రైమరీ హెల్తు సెంటరుకి అయినా వెళ్లాలన్నా గాని, రైతులు పండించిన పంట మార్కెటుకు చేరవేసుకొనడానికిగాని అన్నింటికి అవకాశము వుంటుంది. కాబట్టి అటువంటి ముఖ్యమైన రోడ్లను నేషనల్ హైవేస్ కలుపుకోవాలి. డబ్బు లేనందువల్ల ఏ కొద్దిగానో కలుపుకొనడము జరిగింది. అధ్యక్షా, మాకు ఒక సర్వీసు వుంది. రేపల్లె-పొన్నూరు రోడు చాలా ముఖ్యమైన రోడ్డు. ఆర్. టి సి. ఎప్రూవ్ బస్ రూట్ వుంది. అనేక రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. దానిని జిల్లా పరిషత్తువారు తీసుకున్నారు. కాని ఇప్పుడు నోటు చేస్తూవుంటే జిల్లాపరిషత్తు నుండి తీర్మానం రానందువల్ల కొన్ని రోడ్స్ నేషనల్ హైవే క్రింద తీసుకోము అని వ్రాయబడింది. ఇది చాలా శోచనీయం. జిల్లాపరిషత్తుకు దాని అవసరాన్ని గుర్తించి వారికి తెలియచేయాలి. ఇక, రైల్వేవారు మాకు అప్పుడప్పుడు నోటీసులు పంపిస్తూ వుంటారు, మేము టైమ్‌టేబుల్ రివైజ్ చేయబోతున్నాము, సూచనలు వుంటే ఏమైనా ఇవ్వండి అని. మద్రాసు, హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ హైదరాబాదుకు ఉదయం ఆరుగంటలకల్లా చేరాలని వ్రాశాము. ఉదయం ఎనిమిదిన్నర, తొమ్మిది గంటలకు వస్తే మా పనులు కావడం లేదు, తిరిగి గొల్కొండ ఎక్స్‌ప్రెస్‌కు వెళ్లలేకుండా వున్నాము. కాని మా సూచన అమలు జరుపబడటం లేదు. సెంట్రల్ రోడ్ ఫండ్ వుంది. సెంట్రల్‌ను ఇంప్రెస్ చేసి దానినుండి ఎక్కువ తెచ్చుకొని స్టేట్ హైవే నుండి నేషనల్ హైవేకు తీసుకొని సదుపాయం కలుగచేస్తే వీలుగా వుంటుంది. ఇంక, అనేక బిల్డింగ్స్ వున్నాయి ఏనాడో ఇక్ష్వాకుల నాటి బిల్డింగులు అవి. కోర్టు బిల్డింగులు మొదలైనవి పూర్వ జనాభాను దృష్టిలో పెట్టుకొని కట్టబడినవి వున్నాయి. ఆ ఎకామడేషన్ ఇప్పుడు చాలదు కనుక వాటిని కూడా త్వరగా చేబడతారని ఆశిస్తున్నాను. ఇక, అండర్ కెనెల్స్ వున్నాయి. గుంటూరు జిల్లాలో తుంగభద్ర డ్రెయిన్ వుంది. పైన కొమ్మమూరు ఛానల్ అని పెద్ద కెనాల్ వుంది. సంగం జాగర్లమూడి వద్ద వైడెన్ చేయాలని ఎప్పటినుండో సర్వే చేస్తున్నారు కాని అది పూర్తి కాకుండా వుంది. అది కూడా వెంటనే చేపడతారని ఆశిస్తున్నాను. దానిలో చాలా దుబారా వుంది. రాజాజీ ఎనమీ నెంబర్ 8 అని చెప్పినట్లు లంచగొండితనం ఎక్కువగా వుంది. కంట్రాక్టర్స్‌కు తక్కువకు కోట్ చేయడం, లాలోచి పడి పనులు సక్రమంగా జరుపకపోవడం కనీసం ఎస్టిమేటెడ్ ఎమౌంట్‌లో 50 పర్సెంటు పని అయినా జరిగితే తృప్తి పడవచ్చు. రోడ్డు వేయడమే కాని కన్సాలిడేషన్ చేయరు. బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ఎకనమిక్స్‌వారు ఒక హ్యాండ్‌బుక్ ఇస్తూ వుంటారు. కాని ఎప్పటిదో పాత సంవత్సరాలది ఇస్తూ వున్నారు.

అది అవసరం అయినప్పుడు రిపేర్ చేయటానికి వీలు వుండదు. కనుక ఏ సంవత్సరంది ఆ సంవత్సరం కనీసం రెండు మూడు మాసాలలో అయినా ఇప్పించే సమపాయం కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాజిర్ బేగ్ :—అధ్యక్షా, గిద్దలూరు, మార్కాపురం తాలూకాలలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. మార్కాపురం నుంచి గజ్జలకొండకు వెళ్ళే బస్ రూట్ వుంది. అది రైల్వేగేటు గుండా పోవాలి. ఏ కారణంవల్లనే కాని మాసం క్రితం రైల్వేవారు ఆ గేటును మూసివేశారు. అందువల్ల బస్సులు 20 మైళ్ళ దూరం తిరిగి వెళ్ళవలసి వస్తున్నది. కలెక్టరుగారికి చెప్పుకొన్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నారు. మార్కాపురం నుండి మద్దిపాడు రోడ్డు సమితి రోడ్డు వుంది. హైవేస్ రోడ్డు వుంది. బస్ రూట్ కూడా వుంది. కాని బస్ రూట్ హైవేస్ రోడ్డు మీద వెళ్ళక సమితి రోడ్డు మీద చిన్న చిన్న గ్రామాలను కలుపుకుంటూ వెడుతుంది. మదుకుల మరివేముల గ్రామాల గుండా వెడుతుంది. హైవేస్ రోడ్డుపై కూలీలు పని లేకుండా వుండటం, ఈ సమితి రోడ్డు మరమ్మతులు లేని పరిస్థితుల్లో వుంది. ఆ రోడ్డు మరమ్మతు చేయించాలని ఎన్ని విజ్ఞప్తులు పంపుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. ఒంగోలు, మద్రాసు రోడ్డు శ్రీశైలం వగైరాలను కలుపుతూ పోయే రోడ్డు వ్యవహారం కూడా పరిశీలించాలి. పొదిలి, మార్కాపురం మధ్య ఎర్రటి ఇసుక విపరీతంగా పడటంవల్ల ప్రతి వాహనము ఆగిపోవడం, ఆ గ్రామంలోనివారికి ప్రతివారికి, ప్రతి బస్సుకు 30, 40 రూపాయలిచ్చి ఆ ఇసుకను తోడించడం జరుగుతున్నది. ఇది చాలాకాలం నుండి జరుగుతున్నది. ఇది ప్రధానమైన రహదారి. ఎర్ర ఇసుక కొనకలపి ట్లపద్ద పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ రామచంద్రరావు కర్ణం (మెదక్) :—అధ్యక్షా, జంటనగరాలకు సంబంధించి తలపెట్టిన మంజీర బ్యారేజ్ రెండవ దశ ప్రారంభం గురించి చెప్ప దలచుకున్నాను. మంజీరా బ్యారేజ్ మంజీర నదిపై మెదక్ జిల్లాలో సంగారెడ్డి దగ్గర కట్టటానికి ఆలోచించబడింది. 1914 వ సంవత్సరంలో మెదక్ దగ్గర ఘణపురం ఆనకట్ట వ్యవసాయం కోసం తలపెట్టబడిన డైవర్షన్ స్కీము వుంది. దాని క్రింద ఇంచుమించు 25 వేల ఎకరాల సేద్యం వుంది. మంజీర ప్రాజెక్టు మొదటి దశ కట్టటంవల్లనే అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్నారు. మొదటి దశ ప్రారంభించినప్పుడే అక్కడి రైతులు ఇది ప్రారంభించకూడదు అని ఎన్ని అర్జీలు పంపుకున్నా ప్రభుత్వం గమనించకుండా హైదరాబాదు. సికింద్రాబాదు ప్రజల నీటి ఎద్దడిని తీరుస్తుందని చేపడితే ప్రజలు వూరుకున్నారు. కాని ఇప్పుడు రెండవ దశ కూడా ప్రారంభిస్తున్నారు. ప్రతిసారి రెండవ పంటకు ఇబ్బంది కలుగుతున్నది. ఒక ప్రక్క సోషలిజం గురించి మాట్లాడుతూ ప్రభుత్వం సన్నకారు రైతులకు సహాయం చేస్తామని చెబుతూనే వారికి ఇబ్బందులు కలుగ చేస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాదులకు నీటి సౌకర్యం కలుగచేయవద్దని చెప్పడం లేదు. కాని అక్కడి

రైతుల భవిష్యత్తు కూడ ఆలోచించాలి. ఇరిగేషన్ మంత్రిగారిని అడిగితే ఈ డామ్ మా చేతి క్రింద లేదు మునిసిపల్ శాఖామంత్రిగారిని అడగండి అంటారు మునిసిపల్ శాఖామంత్రిగారిని అడిగితే హైదరాబాద్, సికింద్రాబాదులకు నీరు సరిపోవు అంటారు. కట్టటం పి. డబ్లియు. డి మంత్రిగారి క్రింద వున్నది. ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితి వుంది. గణపవరం ఆనకట్ట క్రింద 25 వేల ఎకరాలు సాగు చేస్తున్నారు కనుక అక్కడి ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంజీర ప్రాజెక్టు రెండవ దశ విషయం ఆలోచించాలని, అక్కడి ప్రజలకు, రైతులకు ఎలాటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతున్నాను. రోడ్లకు సంబంధించి తెలంగాణాకు 9 లక్షలు ఆంధ్రకు 27.10 లక్షలు కేటాయించారు. తెలంగాణా ప్రాంతంలో రోడ్డు రవాణా సంస్థ అంగీకరించనందువల్ల పనులు ప్రారంభించలేదు అన్నారు. కాని వారు ఏ కారణాలవల్ల అంగీకరించలేదో తెలుపలేదు. జిల్లాపరిషత్ రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. కాంక్రీట్ చేయాలంటే జిల్లా పరిషత్‌వారు మా దగ్గర నిధులు లేవని అంటున్నారు. పి. డబ్లుయు. డి వారిని తీసుకోమంటే జిల్లాపరిషత్ నుండి తీర్మానం రాలేదంటున్నారు. రాకపోతే వారిని ఎందుకు అడగకూడదు? త్వరగా పి. డబ్ల్యియు. డి వారు తీసుకొని వీటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో పి. డబ్లియు. డి. బిల్డింగులు మెయిన్‌టెనెన్స్ లేక శిథిలావస్థ స్థితిలో వున్నాయి. టేక్‌మహల్ పి. డబ్లియు. డి. బిల్డింగ్ కాంపౌండ్‌గోడ కూలి పోయింది. అక్కడ బావిలో నీరు లేదు. బంగ్లా వరండాలో కుక్కలు, మేకలు పడుకొంటున్నాయి. కనుక దానిని త్వరగా మెయిన్‌టెయిన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపై వుంది. గ్రామాలలో విద్యుచ్ఛక్తి వున్నప్పటికీ ఆ బంగ్లాలకు ఎలక్ట్రిసిటి ప్రొవైడ్ చేయలేదు. ఎక్కువ ఖర్చు కూడా కాదు కనుక విద్యుచ్ఛక్తి వున్న గ్రామాలలో ఆ భవనాలకు ఎలెక్ట్రిసిటి సప్లయి చేయవలెనని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపురం) :—అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. టెక్నికల్‌గా కొన్ని లోపాలు రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌లో వున్నవి. పాత పద్ధతిలో ఒక ఫర్లాంగుకు 7, ఏడున్నర యూనిట్లు యిస్తున్నారు. కొంతమంది గౌరవ సభ్యులు చెప్పారు, రోడ్స్ సరిగా వుండవు, రోడ్స్‌పైన వస్తే హాస్పిటల్‌లో చేరాలి అని. రోడ్స్ సర్ఫేస్ సరిగా వుండాలి, అట్లా వుండాలంటే ముందు రోడ్స్ సరిగావుండాలి, మెటల్ వుండాలి, 7 యూనిట్స్ యిస్తే సర్‌ఫేస్ రోడ్ సరిగా వుండదు. 15 యూనిట్స్ వుండాలి, మైసూర్ రోడ్స్‌ను డిపార్టుమెంటల్ రోడ్స్‌గా ట్రీట్ చేస్తూ మెటల్ 18, 20 యూనిట్స్ యిచ్చి రోడ్స్‌ను బాగా వేస్తున్నారు. అందుకని మనము ఎక్కువ చేయాలి. పోతే మెటల్ రేట్స్ 40 నుండి 60 పాత పద్ధతిలో యిస్తున్నారు. అది ఎన్‌హాన్స్ చేయకపోతే కంట్రాక్టర్సు ముందుకు రారు. టెండర్స్ మూడు సార్లు పిలిచినా కంట్రాక్టర్సు రాక లాప్స్ అవుతున్నాయి. అది ఎన్‌హాన్స్ చేయాలి. పోతే చెట్ల విషయములో మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు చెప్పారు, కరువు వచ్చినప్పుడు ఒక చెట్టు విడిచి ఒక చెట్టు కొడితే కరువు ఉండదని. రోడ్స్ సైడ్‌న

చెట్లను యింప్రూవ్ చేయాలి. మన స్టేట్‌లో చెట్లు కొట్టవద్దని మరి దానికి ఒక పథకము కూడా వుంది. పది సంవత్సరాల పథకము, లేపాక్షి, హిందూపూర్‌లో చెట్టుకు రెండు రూపాయలు అని యిచ్చి పెడితే అది రెండువేల రూపాయల వృక్షము అయ్యే పరిస్థితి వచ్చింది. కాబట్టి రోడ్ సైడ్‌న చెట్లను వేసే పథకాన్ని ఉప ముఖ్య మంత్రిగారు ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని ప్రతి రోడ్ సైడున చెట్లను ఇంప్రూవ్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పోతే ప్రతి తాలూకాలో రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌వి ట్రావెలర్స్ బంగ్లాస్ వుంటాయి. అయితే వాటిలో రెండు రూమ్సో నాలుగు రూమ్సో వుంటాయి. బెడ్స్ వుండవు, కుక్స్ వుండరు, మైసూరు స్టేట్‌లో అయితే ఒక్కొక్కదానిలో 10, 20 రూమ్సు ఉంటాయి, బెడ్స్ వుంటాయి, కుక్స్ వుంటారు, మన దగ్గర ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్సులో అట్లాంటి బిల్డింగ్స్ లేవు. పి. డబ్ల్యు. డి. నుండి ఆర్ అండ్ బి. తీసుకున్నది గాబట్టి ప్రతి తాలూకా జిల్లా హెడ్‌క్వార్టర్సులో వసతులు ఏర్పాటు చేయాలి. ఆఫీసర్లు వచ్చినప్పుడు ఎవరి యింట్లోనో వుంటే యితరులు వెళ్ళి కలవడానికి యిబ్బందిగా వుంటుంది. ఆ వసతులు ఏర్పాటు చేయాలని చెబుతున్నాను. పోతే మా పెనుగొండ నుండి పుట్టపర్తికి రెండు లక్షలు పెట్టి కాజ్‌వే కడితే రెండు నెలల్లో పోయింది. ఇంజనీరు లోపమా, ఎవరి లోపమా, ఎట్లా పోయింది. రెండు లక్షలు వృథా అయిపోయింది, రెండు నెలల్లో రెండు లక్షలు వృథా అయిపోతే మన ప్రభుత్వములో మిగిలిన కార్యక్రమాలు ఎంత వరకు జరుగుతాయనేది నమ్మకము లేదు. మా అనంతపురము జిల్లాలో పామిడి బ్రిడ్జి యీ సంవత్సరము టేకప్ చేశారు. మిగతావి చేయలేదు. స్టేట్‌లో బ్రాడ్ రోడ్స్‌ను యింప్రూవ్ చేయాలని సెంట్రల్ గవర్నమెంటు ఐ. ఎన్. డి. ఎ. ఫండు క్రింద 20 లక్షలు యిస్తున్నారు. మా దగ్గర రోడ్స్ తీసుకోకపోతే కష్టము, జిల్లా పరిషత్తు తీర్మానము చేసి ఆర్ అండ్ బి కి పంపించారు, ఈ రోడ్స్ టేకప్ చేయాలని. కాని జిల్లా పరిషత్తు చేసినటువంటి తీర్మానాలను ఒక్కటి కూడా తీసుకోవడం లేదు. వారు స్వయంగా వారికి యిష్టం వచ్చినవి తీసుకుంటున్నారు. జిల్లా పరిషత్తు, సమితులు రికమండ్ చేసినవి టేకప్ చేయాలని ప్రత్యేకంగా చెబుతున్నాను. బ్రాడ్ రోడ్స్ విషయము — మైసూరు స్టేట్‌లో తారు రోడ్లు వున్నవి. మనకు 15, 20 మైళ్ళ తరువాత — మనకేమో మట్టి రోడ్లు వున్నవి. గుంటలు వున్నవి, 30 మైళ్ల బస్సులు పోతాయి, మన స్టేట్‌కు అవమానకరము, ఇంత వెనుకబడి పోయిందా, ఇంత దిగజారిపోయిందా అని ప్రక్క స్టేట్స్‌వారు అనుకుంటారు. బ్రాడ్ రోడ్లు వెంటనే యింప్రూవ్ చేయాలని మనవిచేస్తున్నాను. ముఖ్య విషయము ఏమంటే కొన్ని టి. బి. లు పూర్వము విలేజెస్ ఏరియాస్‌లో కట్టారు, అవి యిప్పుడు వుపయోగం లేవు. వాటిని హైస్కూల్స్‌కు వుపయోగించడానికి వీలు వుంది. లేపాక్షి దగ్గర వాడరేవుపల్లి ఏరియాలో మరి అలాగే చాలా చోట్ల అలాంటి టి. బీస్ వున్నవి. పాలసముద్రములో హైస్కూల్‌కు యిచ్చారు. అటువంటి ఆర్. అండ్ టి. బీస్ అన్నింటిని హైస్కూల్స్‌కు యిస్తే బాగుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పము) :— అధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి డిమాండులో మైన్స్ గురించి ఒక గీత కూడా వ్రాయనందుకు

యువకులు మంత్రిగారు యీ విషయం వెంటనే చేపట్టాలి. యీ సంవత్సరం ఎకడమిక్ ఇయరులో అది రాలేదు. ఆర్థికంగా పెద్ద ఇబ్బందులు ఉండవు. దీనికి నాలుగయిదు లక్షలు చాలు. ఇటువంటి కాన్‌సెప్ట్ మొదట మన ఆంధ్రప్రదేశ్‌లో ఇండియా మొత్తంమీద అమలు చేశామని చెప్పుకొనడానికి గర్వకారణంగా ఉంటుంది కాబట్టి యీ అసంబ్లి సమావేశాలలో తేవాలి.

తరువాత ఆర్ అండ్ బి. గురించి చాలా మంది చాలా చెప్పారు. ప్రతి సంవత్సరమూ పొలిటికల్ వత్తిడులవలన జిల్లా పరిషత్తువారు మెయిన్‌టెనెన్సు చేయలేనందువలన రోజు రోజుకు మైలేజి పెరుగుతున్నది. ప్రొరాటా డబ్బు ఇవ్వడము లేదు. జిల్లా పరిషత్తులు దానికి కావలసిన డబ్బు వారికి ఇవ్వడము లేదు. ఒక్కొక్క డివిజనులో మైలేజి పెరుగుతున్నది కాని మెయిన్‌టెనెన్సు పెరగడము లేదు. కాన్‌సెప్ట్‌లో మార్పు ఉంది. పంటెద్దు బళ్ళు ఉండేవి, అవి పోయి రెండెడ్ల బళ్ళు వచ్చాయి అవి పోయి మూడు, నాలుగు టన్నుల లారీలు వచ్చాయి, తరువాత పది టన్నుల లారీలు వచ్చాయి. ఒక గ్రావెల్ ఉంటె కుదరదు. ఇంత ట్రాఫిక్ ఉన్నప్పుడు స్టాండర్డు మార్చి రోడ్లు కన్‌స్ట్రక్టు చేయాలి. రోడ్సు లక్షరి మాత్రం కాదు మనం పండించే పంట అంతా మార్కెటుకు పోవాలి కాబట్టి ఆ దృష్టితో రోడ్సు కన్‌స్ట్రక్షను ఆలోచించాలని కోరుతూ రోడ్సు ఇంప్రూవ్‌మెంట్సుకు ప్రయారిటీ ఇవ్వాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

Sri Syed Hasan ;--In the briefest time I would like to cover two points-firstly regarding Salar Jung Museum. I hope that the Deputy Chief Minister would also deputies the Chief Minister and look into the matter and would not shift the responsibility on the Minister who is in charge of the portfolio. The Salar Jung Museum is in a very miserable plight ; thefts take place every now and then Recently 44 miniatures have been stolen and no trace have been made so far. People with low salaries attendants and such people have been detained and they have been suspended but not the real culprits who are behind this theft One Mr. Varma who is supposed to be the culprit is still working and if you go into his antecedents you would find that when he joined the Salar Jurg Museum his bank balance was Rs. 350 or 375 - subject to correction only to the extent of Rs. 25 and now his bank balance in two or three banks is Rs. 40 000 and he is hand and glove with the Director and these thefts are being continued. I hope that just because it is under the control of the Central Government, the Deputy Chief Minister would not try to shift the responsibility on the Centre but would go into the matter and see that not ouly the articles which have been stolen are recovered but also in future such incidents do not take place. It is a national museum and whoever shifts the responsiblity on other - such people are national criminals. I hope the Government would consider this point and would be serious in this matter. Now the Museum Staff Union have gone on hunger strike and it is a serious and grave matter which has to be looked into.

The other point iscorruption prevails in all the departments and public works Department is no exception. I could cite innumerable instances,

but I would only refer to two instances I hope that instead of the Deputy Chief Minister the Chief Minister would come forward to deny what I am alleging now. From Sanatnagar to Kukatpalli National High way I was taken up and one Mr. Venkateswararao was given single tender for Rs. 30 lakhs at 40% excess over rate. I wanted to know why this person was given when it could have been re-tendered and other tenderers given an opportunity. Such a big work was given to one person and it is actually benami and in the interests of Venkata Krishnarao who is the son-in-law of the Chief Minister. Similarly in National Highway-7. Widening the road from M 26 to 58 mile Nirmal Nizamabad road the work was also given to the same person and to facilitate this, in the first instance, Mr. Satyanarayana Rao, Chief Engineer was removed from charge and one Mr. Atchutaramayya was entrusted with this. This is just to accommodate Sri Venkatakrishnarao, the Chief Ministers's son-in law. I hope that instead of side-tracking the allegation that I am making or the facts I am revealing the Deputy Chief Minister would honestly come forward and say what are the reasons which weighed to give this tender to a single person and why it was not re-tendered.

శ్రీ టి. చిట్టినాయుడు :—అధ్యక్షా, డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టినటువంటి పి. డబ్ల్యు.డి. డిమాండును నేను పూర్తిగా బలపరుస్తూ కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకొనిరాదలచాను. ప్రభుత్వం మన రాష్ట్రవ్యాప్తంగా అనేకమైనటువంటి రోడ్లు గురించి, వంతెనలనుగురించి చాలా డబ్బు ఖర్చుపెడుతున్నది. అది చాలా సంతోషమైనటువంటి విషయం. మా విశాఖపట్టణం జిల్లాకు సంబంధించినంతవరకు కొన్నిసూచనలు మీద్వారా మనవిచేస్తున్నాను. మా విశాఖపట్టణం రాష్ట్రిమొత్తంలో ముఖ్యమైనటువంటి ఒక జిల్లా పట్టణంగా తయారైంది ఆ విషయం మీకుకూడా తెలిసినది. విశాఖపట్టణంలో మాఏరియాలో సుమారు 5, 6 తాలూకాలకు సంబంధించి చోడవరం-విశాఖపట్టణం రూటు ఒకటి ఉన్నది. ఆ రోడ్డుకు సంబంధించి అడ్డూరు అనే ఒక విలేజి ఉంది ఆ అడ్డూరువద్ద కల్వర్టు ఒకటి ఉంది నేను పుట్టినప్పటినుంచి ఈ 5, 6 తాలూకాలలోఉన్న జనసమూహం అదేదారిలో వెళ్ళిరావడం జరుగుతున్నది. అది చాలా చిన్న కల్వర్టు. దానికి మహాఅయితే 15, 20 వేలు ఖర్చుఅవుతుంది. అక్కడ పెద్ద వర్షంవస్తే ట్రాఫిక్ బంద్ అయి వెళ్ళివచ్చే ప్రయాణీకులకు కష్టంకలుగుతున్నది. అందుచేత అది శాంక్షనుచేస్తే బాగుంటుందని మొట్టమొదట మనవిచేస్తున్నాను. మా గిరిజనప్రాంతానికి సంబంధించినంతవరకు మా పాడేరు తాలూకా విషయంలో ఇంతకుముందు 2, 3 దఫాలు మీదృష్టికి తెచ్చాము గిరిజనప్రాంతంలో 6 పంచాయతీ సమితులున్నాయి. ఆ 6 పంచాయతీ సమితులలోను సుమారు 2 లక్షల జనాభా ఉంటారు. ఈ 6 పంచాయతీసమితులుకూడా కొండలతో, మెట్టలతో కూడినటువంటి ఏజన్సీ గిరిజన ప్రాంతం. ఈ పాడేరు తాలూకాకు సంబంధించినంతవరకు 8, 10 సంవత్సరాల క్రితంనుంచి ప్రభుత్వం పూనుకొని చేస్తున్నటువంటి 3 ముఖ్యమైన రోడ్లు ఉన్నాయి. అవి పాడేరు-అరుగు రోడ్డు, పాడేరు-లోతుగడ్డ రోడ్డు, పాడేరు-బుడమరోడ్డు. ప్రభుత్వం ఈ 3 రోడ్లకు మొత్తం కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఉంటుంది. 4, 5 సంవత్సరాలక్రితం ఈ 3 రోడ్లలో పాడేరు-అరుగు రోడ్డు. పాడేరు-లోతుగడ్డరోడ్డు

మాత్రమే పదలిపెట్టారు. ఈ సంవత్సరం పాడేరు–అరకు రోడుకు 9 లక్షల రూపాయలు ఇచ్చినట్లు డిమాండులో ఉంది. అది చాలా సంతోషకరమైనటువంటి విషయం. పాడేరు–లోరుగడ్డ రోడుకు 12,21,000 రు.లు ఉన్నట్లు ఉంది. ఈ రెండు రోడ్లుకూడా ఈ సంవత్సరం కంప్లీటు కావడానికి సరైనటువంటి అవకాశం ఉంది. పాడేరు–బుడమరోడ్డు సుమారు 10. 50 మైళ్ల డిస్టెన్సు కలిగివుంది. ఆ రోడ్డుకు సంబంధించి 2 పంచాయతీసమితులున్నాయి. ఈ సందర్భంలో తమద్వారా చెప్పే ముఖ్యమైన విషయం ఏమంటే– ఇప్పటికి 12, 13 సంవత్సరాలనుంచి మా ఏజన్సీ గిరిజనప్రాంతంలో పంచాయతీసమితులు ఫారమ్ చేసినప్పటినుంచి ఆ సమితుల ద్వారా వేలకొలది రూపాయలు ఖర్చుపెట్టడం జరుగుతున్నది. ఈ సందర్భంలో ముఖ్యమైనటువంటి కమ్యూనికేషన్లు లేకపోవడంవల్ల సమితులకు ఇచ్చేటటువంటి గ్రాంట్సుకూడా సక్రమంగా ఖర్చుకావడంలేదు. ప్రభుత్వోద్యోగులుకూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా ప్రతిసంవత్సరం వారికి ఇచ్చినటువంటి టారెట్, వారికి ఇచ్చినటువంటి ఎక్స్‌పెండిచర్ చూపక తప్పదనే అభిప్రాయంతో ఏదో ఎక్స్‌పెండిచరు చూపిస్తున్నారు కాని అక్కడ సక్రమంగా పనులు జరగడంలేదు. దానికి మూలకారణం ఏమంటే–ముఖ్యమైన రవాణాసౌకర్యం లేకపోవడం. ఆ రోడ్డుకు సంబంధించినటువంటి 2 పంచాయతీసమితులు కూడా ఒరిస్సా బోర్డరుకు సంబంధించి ఉన్నాయి. ఒరిస్సాకు ఆంధ్రకు బోర్డరులో మేము కష్టాలలో ఉన్నాము. ఆ ఏరియాలో మేము నూతిలోఉన్న కప్పలలాగ ఉన్నాము. అసలు పరిస్థితి ఏమిటో కూడా తెలియదు. ఒక జీపుకూడా వెళ్ళలేని పరిస్థితులలో ఉందంటే అది చాలా విచారకరమైన విషయం. ఏజన్సీ గిరిజనప్రాంతంలో వారు పండించినటువంటి దినుసులు–అలుసులు, ఆవాలు మొదలైనటువంటివి అమ్మకం చేసుకొని వాళ్లు జీవనోపాధి చేసుకొనే అవకాశంకూడా లేదు. ఒరిస్సాకు సంబంధించినటువంటి ఏరియా కాబట్టి అక్కడ మాచ్‌ఖండ్ రిజర్వాయరులో ఏదోఒక చిన్న వంతెన ఉంది. దానిబట్టి ఆ ఒరిస్సా బోర్డరునుంచి లారీలలోవచ్చి ఒరిస్సావాళ్లు ఈ సరుకులుఅన్నీ కొనుక్కొని పోయి ఉపయోగించుకొంటున్నారు. మనకు అవి ఉపయోగించుకొనే అవకాశం లేకుండా పోతున్నది. మనం ఒరిస్సానుంచి కనీసం అర్ధ సేరు బియ్యం తెచ్చుకొనడానికి పెద్ద ఇబ్బంది పెట్టి వాళ్ళు ఆటంకం చేస్తున్నారనేటటువంటి విషయం తమకుకూడా తెలుసు. అటువంటి సందర్భంలో మన ఆంధ్రనుంచి వేలకొలది విలువకలిగినటువంటి దినుసులన్నీ ఒరిస్సాకు వెళ్లిపోతున్నాయంటే చాలా కష్టమైన విషయం. ఇదేకాకుండా అక్కడ మాచ్‌ఖండ్ ప్రాజక్టు అని ప్రభుత్వం ఇంతకుముందు వర్కు చేసిన విషయం తమకు కూడా తెలుసు. ఆ మాచ్‌ఖండ్ ప్రాజక్టులో ఉన్నటువంటి కరంటు సప్లయి కూడా తమకు తెలుసు. అటువంటి మహా విలువైన ప్రాజక్టు కలిగినటువంటి ఆ ఏరియాలో కూడా ఇటువంటి రోడ్డు సౌకర్యం లేదంటే చాలా కష్టంగా ఉంది. ఆ ఏరియాలో ఉన్నటువంటి రెండు పంచాయితీసమితులకు సంబంధించిన ప్రజలంతా చాలాబాధపడుతున్నారు. వారు నూతిలో కప్పలు లాగా ఉంటున్నారు, వారికి ఇంకొక విషయం తెలియదు. అనేక సందర్భాలలో ఈ విషయం చెప్పడం జరిగింది. వెల్లడి ప్రాంతాలలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాని ఆ యెజెన్సీ గిరిజన ప్రాంతము మారుమూల, ఒరిస్సా బార్డరులో ఉన్నది; పాలేరుతాలూకా, అక్కడ

కమ్యూనికేషన్సు విషయంలో శ్రద్ధతీసుకోవలెనని కోరుతున్నాను. ఇప్పటికి 2, 3 సంవత్సరాలనుంచి చీఫ్ ఇంజనీరుతో అనేకసార్లు చెప్పాము. ఈ రెండు రోడ్లు తీసుకొంటున్నారు కాని ఈ రోడ్డు తీసుకోవడంలేదు దానికి ఇంతవరకు కనీసం కోటి రూపాయలు ఖర్చుఅయిందన్నారు. చాలావరకు రోడ్డు పూర్తి అయింది. అక్కడక్కడ కల్వర్టుసుకూడ కట్టారు, కాని వాటిపైన స్లాబ్సు వేయలేదు. అంతటితో వదలిపెట్టారు. దానికి కొద్ది గ్రాంటు ఇచ్చినా చాలు, దానితో ఆ స్లాబు పని పూర్తి చేయవచ్చు. అప్పుడు మాకు ట్రాఫిక్ బాగుంటుంది. అది చేయని పోయినట్లయితే ప్రభుత్వము ఇంతవరకు ఖర్చుపెట్టినటువంటి డబ్బుకూడ దుర్వినియోగము అయినట్లు అవుతుంది కాబట్టి కనీసము ఆ రోడ్డుకు సంబంధించినంతవరకు, ఆ కల్వర్టుపైన స్లాబ్సు అయినా వేయండి. అప్పుడు కనీసము లారీలు, జీపులు అయినా వెళ్ళడానికి వీలుంటుందని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం-2) :— అధ్యక్షా, ఈ రైళ్ళ బండ్ల విషయంలో మన రాష్ట్రప్రభుత్వము ప్రధానంగా చాలా బాధ్యతగా తీసుకోవాలండి. హౌరానుండి విశాఖపట్నం మీదుగా హైదరాబాదుకు వచ్చే ఎక్స్‌ప్రెస్ అది రెండెడ్లబండి మాదిరి నడుస్తుంది, 23 గంటలు దానిలో ప్రయాణము చేయాలి ఇక్కడికి వచ్చేదానికి. దానివలన శాసనసభ్యులకుగాని, ప్రజలకుగాని ఆఫీసర్లకుగాని చాలా నష్టదాయకంగా ఉంటున్నది. కనుక గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌తో దాని కనెక్షన్ అయినా ఇప్పించండి లేకపోతే ఈ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను నేరుగా విశాఖపట్నం పంపించినా చాలా సదుపాయంగా ఉంటుంది. కొద్ది టైములో అక్కడనుంచి ఇక్కడికి రావచ్చు. ప్రభుత్వము ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవడం చాలా అవసరము. ఎందుకంటే గంటలు హెచ్చుఅయితే మానవుడు బ్రతికే కొద్దికాలములో తాను నిర్వహించవలసిన కార్యక్రమాలను పూర్తిగా నిర్వహించలేకపోతాడు. రెండవది, ఎక్కడైతే క్రొత్త రోడ్లు నిర్మిస్తారో అక్కడ ప్రభుత్వ బంజర్లు మధ్యలో ఉండి అక్కడ పేదప్రజలు ఇళ్లు కట్టుకొని నివసిస్తుంటారు. వాటిమీద రోడ్లు వేసేటప్పుడు వారికి ఇళ్ళకుగాను వేరేస్థలాలు చూపించి రోడ్లు వేసుకొంటే బాగుంటుంది. ఇప్పుడు మాకు ఆ సమస్య ఎదురవుతున్నది. అది మన డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారి యెదుట పెట్టాము. 170 కుటుంబాలను బయటికిపంపే పరిస్థితి ఉన్నది. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. లోగడ మాకు అనకాపల్లినుంచి విశాఖపట్నం పోవాలంటే ఒక ఫెర్రి వుండేది యిప్పుడు ఆ ఫెర్రీని తీసివేశారు. ఇప్పుడు హిందూస్థాన్ షిప్‌యార్డు నుంచి నావల్ బేస్ మీదుగా చుట్టుతిరిగి ఒక 5 మైళ్లు అదనంగా ప్రయాణం చేయవలసివస్తున్నది. దానివలన అనవసరమైన శ్రమ తప్ప మరేమీలేదు. మన డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు ఇంతకుముందు స్పీకరుగా ఉండేటప్పుడు వారితో ఈ విషయం మనవిచేసుకోవడం జరిగింది. వారు రూలింగుకూడ ఇవ్వడం జరిగింది. దాని ఫలితంగా కొంతవరకు ఫామిన్ కోడు క్రింద అక్కడ రోడ్డు శాంక్షన్ చేశారు. కాల్ టెక్సు వారు కూడ ఆ రోడ్డుకు అంగీకరించారు కాని ఫర్టిలైజర్సు వారు అంగీకరించకపోవడం వలన ఆ డబ్బు లాప్సు అయింది. ఆ కనెక్టింగ్ రోడ్డు గనుక ఇచ్చినట్లయితే, రమారమి

4 మైళ్లు దూరము తగ్గిపోతుంది. తమరు వచ్చినప్పుడుగాని, మంత్రులు వచ్చినప్పుడుగాని ప్రజలు తిరిగేటప్పుడుగాని అది విశాఖపట్నానికి చాలా దగ్గర దారి అవుతుంది. కనుక ఆ లింకు రోడ్డును వెంటనే నిర్మాణము చేసేటట్లు మన డిపార్టుమెంటు దానిని తీసుకొనేటట్లు చేయాలని కోరుతున్నాను. ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. చన్నయ్య (రేపల్లె) :—అధ్యక్షా, పబ్లిక్ వర్క్స్ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ముఖ్యంగా మా రేపల్లి తాలూకా చివరి తాలూకా, సముద్ర వొడ్డున ఉన్నది. మరి అక్కడనుంచి ప్రజలుగాని, రైతులుగాని, రాజధానికి రావాలన్నా, గుంటూరుకు రావాలన్నా చాలా దూరముగా ఉంటున్నది. ఆ విషయం గురించి మేము ఆర్థికమంత్రిగారికి అప్లికేషన్సు పెట్టుకొన్నాము. ప్రభుత్వము కొన్ని రోడ్లు తీసుకొన్నది. తీసుకొన్నారుగాని అవి మట్టిరోడ్లువేశారు. కంకర రోడ్లు వేయలేదు. దానివలన రైతులు బాధపడుతున్నారు ముఖ్యంగా బ్యాంక్ కెనాల్ రోడ్డు-విజయవాడ-రేపల్లిది ఉన్నది. మా వెనుమూడు వరకు, రేపల్లెవరకు ఆరు మైళ్లు లోపల ఉన్నది. దానిని మొన్న తీసుకొన్నారు. దానికి గనుక బాగా రోడ్డు వేస్తే విజయవాడకు, రేపల్లెకు పోవడానికి వీలుంటుంది అక్కడ అవకాడ లంకలు ఉన్నాయి. అక్కడనుంచి ఉప్పాడ రైల్వే స్టేషను 10 మైళ్లు. అది అక్కడనుంచి రైల్వే స్టేషనుకు మధ్యలో ఉన్నది. ఈ ఆరుమైళ్లు రోడ్డు పూర్తి చేసినట్లయితే ముఖ్యంగా హైదరాబాదుకు రావాలన్నా లేక విజయవాడకుగాని, గుంటూరుకుగాని, రావాలన్నా చాలా అనుకూలంగా ఉంటుంది. కనుక ఆ ఆరుమైళ్లు రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నాను. మొన్న నాకు మెమొరాండాలు ఇచ్చినారు. ఈ రోడ్ ఇన్‌స్పెక్టర్సు, గాంగ్ కూలీలు ఎన్నేళ్లు సర్వీసుచేసినా వారికి పెన్షన్ ఇవ్వడం లేదని. అన్ని డిపార్టుమెంట్సులో ఇస్తున్నారు గాని వీరికి ఇవ్వడంలేదు. కనుక వీరికి కూడ పెన్షన్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ, మీరు ఈ అవకాశము ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పించుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, మైకా గనులకు సంబంధించి మైకాను మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా ఎక్స్‌పోర్టు చేయాలని కొత్తగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం ప్రకారం మైకా యజమానులకైతే నేమి, మైకా మైనింగు వ్యాపారస్థులకైతేనేమి ఉన్నటువంటి ఉత్సాహము చచ్చిపోవడం జరుగుతూ ఉన్నది. ఇది స్పెకులేషన్ బిజినెస్. ఎం. ఎం. టి. సి. ద్వారా కెనలైజ్ చేయడం గాని లేకపోతే ఈ ప్రభుత్వము ఈ ట్రేడ్ ను జాతీయం చేయకుండా ఉంటే గాని ఎంతో బాగుంటుంది. ఇంతే కాకుండా, ఈ మైకా మైన్సును కూడ జాతీయం చేయాలనే ఉద్దేశము కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లుగా అప్పుడప్పుడు ప్రకటనలు వస్తున్నాయి ఇది కూడ మంచిదికాదు. స్పెకులేషన్‌కు సంబంధించిన విషయం గాని, మైకా గనులు గాని, మైకా వ్యాపారము గాని జాతీయం చేయకుండా ఉంటే ఎంతైనా బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. అదే ప్రభుత్వము అయితే నూటికి 99 గనులను మూసివేయవలసివస్తుంది. కాని వారు ప్రయివేటు వ్యక్తులు కాబట్టి అవి మూసివేయకుండా నష్టపడినా జరుపుతున్నారు. ఎప్పుడు

కూడ ఆవిధంగా ఉద్దేశించడం మంచిది కాదు. నెల్లూరు జిల్లా రాపూరు తాలూకా ఊటుకూరు గ్రామంలో మీనాక్షి సుందరం మైకా మైన్సు ఉన్నది వారి ప్రక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలోకూడ టన్నెల్సు వేసుకొని పోవాలని ఆ పర్మిషన్‌కు అప్లయిచేస్తున్నారు. టెక్నికల్ ఒపినియన్‌కూడ అనుకూలంగా వచ్చింది. పద్మా భాస్కరరెడ్డిగారు మంత్రిగా ఉండగా ఆ ఉత్తరువులు జారీచేశారు. కాని ఆ ఉత్తరువులు మాత్రము సెక్రటేరియట్‌నుంచి బయటికి పోకుండా తొక్కిపెట్టడం జరిగింది. ఆ ఉత్తరువులు వెంటనే జారీచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. వెంకటగిరిలో ఫూర్ హౌసు ఉన్నది దానికి సంబంధించి కెప్చేడులో కల్యాణ్‌రాం మైకా మైన్సు ఉన్నవి. వీరు నెలకు కోటి రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ ఫూర్ హౌసును మేనేజ్ చేసేది అదేవ్యక్తులో, దానిని లీజుకు తీసుకొనేది అదే వ్యక్తులే. వాళ్లను వెంకటగిరి రాజులు అంటారు, సంస్థానాధీశులు అంటారు ఇప్పుడుకూడ రాజా సాహేబ్ ఆఫ్ వెంకటగిరి అని వ్రాసుకొంటారు. వాళ్ళే ఈ ఫూర్ హౌసును మేనేజ్ చేసేది. వాళ్ళు ఈ కల్యాణ్‌రాం మైకా మైన్సు అనే పేరుతో 20 సంవత్సరాలు ఇంతకుముందు లీజుకు తీసుకొని కొన్ని కోట్లు సంపాదించడమే కాకుండ ఇటీవల మళ్ళీ లీజు రిన్యూ చేసుకొని, ప్రభుత్వము ఆక్షన్‌కూడ పెట్టకుండా, వారే నెలకు కోటి రూపాయలు సంపాదిస్తున్నారు. ఆ ఫూర్ హౌసుకు మటుకూ ఉండేటటువంటిది నామమాత్రము లీజు రెంటు అని మనవిచేస్తున్నాను. ఈవిధంగా దారిదోపిడీ జరుగుతూ ఉంటే, సోషలిజం అనే పేరుతో నినాదాలు చేస్తూ ఉంటే ప్రజలు మాత్రము హర్షించరు, అమోదించరు అని మనవిచేస్తున్నాను.

ఇకపోతే, 25 లక్షల మైకా మైన్సు లేబర్ వెల్ఫేర్ ఫండు నెల్లూరు జిల్లా కలెక్టరు కంట్రోలులో ఉన్నది. ఈ 25 లక్షలు అట్లాగే కొన్ని సంవత్సరాలుగా ఉన్నవి. దీనిని ఎందుకు సద్వినియోగముచేయకూడదో అర్థంకాదు. మైకాకార్మికుల బిడ్డలు చదువుకొనేదానికి మైనింగ్ అండ్ మెటలర్జికల్ సంస్థ ఒకటి గూడూరులో పెడితే ఎంతైనా బాగుంటుందని, డిగ్రీ క్లాసెస్‌తో సహా మైకాకార్మికుల వాళ్ళ బిడ్డలకొరకు అది గూడూరులో పెడితే ఎంతైనా సమంజసంగా ఉంటుంది, ఇకపోతే సాలార్‌జంగ్ మ్యూజియంలో జరుగుతున్న అక్రమాలు గురించి ఒక విషయాన్ని మనవిచేయవలసిన అవసరం ఉన్నది. దాంట్లో ప్రతి సంవత్సరము కూడ కొన్ని పెయింటింగ్సు పోతున్నాయి. ఇటీవల కూడ కొన్ని పెయింటింగ్సు పోయినాయని అక్కడ ఏ ఉద్యోగి అయితే పోలీసు కంప్లెయింట్ ఇచ్చినాడో, పై అధికారుల దృష్టికి తీసుకు పోయాడో, అతనిని, కోటయ్య అనే అతనిని అనవసరంగా సస్పెండ్ చేయడం జరిగింది. ఎవరైతే నిజంగా దొంగిలించారో అటువంటి వ్యక్తుల జోలికి పోవటం లేదు. ప్రతి సంవత్సరం దోచుకొనిపోతున్నారు. ఉత్తరప్రదేశ్‌నుంచి డైరక్టర్‌ను తీసుకువచ్చారు. కీపర్ వర్మనుకూడ ఉత్తరప్రదేశ్‌నుంచి తీసుకువచ్చి వేశారు, ఇది ఆంధ్రరాష్ట్రంగా నాకు కనబడటంలేదు. కేంద్ర పాలిత రాష్ట్రంగా నాకు కనబడు తున్నది. కేంద్ర ప్రభుత్వమే దీనిని ఏలుకొంటున్నారు. దీనికి ఒక సెపరేట్ యాక్టు పార్లమెంట్ పాస్ చేసి-ఆ యాక్టు ప్రకారం యీ సాలార్‌జంగ్ నిర్వహణ జరుగు తున్నది. ఆంధ్రప్రాంతవాసులు కూడ ఆ కమిటీలో మెంబర్స్‌గా ఉన్నా, వారు

మాత్రం జోక్యం పెట్టుకోవటంలేదు. అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకొంటున్నారు ఆ కమిటీ సమావేశాలకు ఆంధ్రప్రాంత మెంబర్స్ హాజర్ కాకుండా నిర్లక్ష్యం చేసినందు వల్ల యు. పి. వారు ఇక్కడ రాజ్యం చేస్తూ దోపిడి చేస్తూ పెయింటింగ్స్ అన్నీ అమ్మివేస్తుంటే-అక్కడ ప్రత్యేక చట్టం ప్రకారం పరిపాలన జరుగుతున్నదనిచెప్పి-మన ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము-యీ రెండు ప్రభుత్వాలు కూడ కళ్లుమూసుకొని చూస్తూ ఊరుకొంటున్నవి.

సనత్‌నగర్ నుంచి కూకట్‌పల్లికి వేస్తున్నటువంటి రోడ్ ఇంప్రూవ్‌మెంట్‌కు జరుగుతున్న పనిని ముఖ్యమంత్రిగారి అల్లుడు వెంకటకృష్ణారావుగారు వెంకటేశ్వరరావుగారి పేరుతో ఒకటే టెండర్ వేసి 30 లక్షల పనిని-40 పర్సెంట్ ఎక్కువతో తీసుకొన్నాడు. అందుకు కల్వర్ట్సుకు 90 పర్సెంట్ ఎక్‌స్ట్రా వేస్తే ఇచ్చినారు. మెటలింగ్‌కు 70 పర్సెంట్ ఎక్‌స్ట్రా వేస్తే ఇచ్చినారు. అంతకంటె దారిదోపిడి వేరే ఉన్నదా అని ప్రశ్నిస్తున్నాను అది చీఫ్ఇంజనీర్ సత్యనారాయణరావుగారు అజ్మాయిషీ చేస్తుంటే అయన అజ్మాయిషీ నుంచి తీసివేసి అమృతరామయ్యగారి అజ్మాయిషీకి ఇచ్చారంటే-ఇది ఫేవర్ చూపించటానికే చేశారని నేను ఆరోపణ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి అల్లుడుకు లాభం చేకూర్చటానికే యీ ఏర్పాటు చేశారని మనవిచేస్తున్నాను నిర్మల్ నిజామాబాద్ రోడ్‌లో 26 మైలునుంచి-58 మైలువరకు-అక్కడ కూడ ఇటువంటి దారిదోపిడి జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారి అల్లుడుకు సంబంధించిన దారిదోపిడి జరుగుతున్నది. జయచంద్రారెడ్డి అనే ఒక ఎస్. ఇ. ఉంటే, ఆయన కంట్రోలులో ఉన్నటువంటి ఆ రోడ్ అజ్మాయిషి తీసి మెదక్ సర్కిల్‌కు హేండోవర్ చేయించినారు. ఇది కూడ ఆ వెంకటకృష్ణారావుగారే ఆ ముఖ్యమంత్రిగారి అల్లుడే ఆయనకు డబ్బు కావాలనే ఉద్దేశ్యంతో, డబ్బు దోచుకోవాలనే ఉద్దేశ్యంతో, ప్రజలడబ్బు అపహరించాలనే ఉద్దేశ్యంతోనే ఇటువంటి దారిదోపిడి జరుగుతున్నదని నేను మనవి చేస్తున్నాను. షెడ్యూల్డ్ రేట్స్‌కు పైన 30 పర్సెంట్ 40 పర్సెంట్, 90 పర్సెంట్ వేస్తుంటే ఎందుకు వారికి ఇవ్వాలి. అందులో ఇది సింగిల్ టెండర్. మళ్ళీ రీటెండర్ ఎందుకు పెట్టకూడదని నేను అడుగుతున్నాను. ఈ రేట్స్ పెంచండి. లేకపోతే మీరు ఎటా షెడ్యూల్ రేట్స్ వేస్తే ఎలో చేయబోకండి అని నేను చెబుతున్నాను మీరు రేట్స్ పెంచరు. మీకు కావలసినవారైతే-సింగిల్ టెండర్ వేసినా కూడ-యీ ప్రభుత్వానికి సంబంధించి ముఖ్యమంత్రిగారికి సంబంధించిన బంధువులైతే మాత్రం-వారు 90 పర్సెంట్ ఎక్‌స్ట్రా వేసినా కూడ ఎందుకు ఇస్తున్నారు అని అడుగుతున్నాను. నిజానికి రేట్స్ పెంచటం అవసరం అనుకొంటే రేట్స్ పెంచండి రాష్ట్రం అంతటికీ అన్వయించేటట్లు పెంచండిగాని ముఖ్యమంత్రిగారి కుటుంబాన్ని కాపాడటానికి ప్రయత్నం చేస్తే అది అన్యాయం, అక్రమం, దౌర్జన్యంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. నెల్లూరు టు మైదకూర్...

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, గౌ. సభ్యుడు తీవ్రమైన ఆరోపణ ముఖ్యమంత్రిగారిపైన చేసేటపుడు కాంగ్రెస్ సభ్యులలో ఎవరైనా దానిని ఆక్షేపణ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారి అల్లుడు-వీరు కంట్రాక్టర్‌గా వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాలేదని మనవిచేస్తున్నాను. వారు

తీవ్రమైన ఆరోపణ నేరుగా చేస్తున్నారు. వారు ఇది అంతా తెలిసే చేస్తున్నారా? ముఖ్యమంత్రిగారి అల్లుడు కంట్రాక్టర్ అవునా, కాదా అన్నది కూడ వారు చెప్పాలి.

Sri Nallapareddy Srinivasulu Reddy :—I am throwing a challenge. I am going to prove it.

Sri C. V. K Rao (Kakinada) :—Sir if a personal explanation has to be given, it is upto the Chief Minister to answer. When the Chief Minister is not here, let him answer when he comes. When a Member is openly expressing his views, well another Member cannot object to that·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను సవాల్ చేస్తున్నాను. నేను రుజువు చేయటానికి సిద్ధంగా ఉన్నాను.

Sri B. V. Subba Reddy :—I would like to make one submi sion It is better that Members try to verify facts before they make personal allegations again the persons in responsible positions. The contract has been, of course, one Standard Construction Company which has applied. All the details I will be furnishing in the course of my reply. I do not know who this Venkateswara Rao is, and who this Venkata Krishna Rao is, how they come into the picture. I will be able to reply and I hope that ultimately a stage will come when Sri Srinivasulu Reddy will himself will apologise and withdraw his remarks.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—లేదు, దానికి నేను అంగీకరించటం లేదు. వెంకటేశ్వరరావు అనే ఆయన —కంట్రాక్టర్స్ ఎపుడూ వ్యక్తుల పేరుతో పెట్టుకోరు. కంట్రాక్ట్స్ కంపెనీ పేరుతో పెట్టుకొంటారు. అందులో భాగస్వామిగా ఉన్నాడు అని అంటున్నాను. అది ఉపముఖ్యమంత్రిగారికి తెలియదు. బాగా వెరిఫై చేసి చెప్పండి అని చెబుతున్నాను. నేను అపాలజీ చెప్పుకోవలసిన దుర్గతి నాకు రాదని మనవి చేస్తున్నాను.

Sri C· V. K· Rao :— How can the Minister, who has to reply to the debate intervene and say without furnishing the information as to the facts that are placed before the House openly and before you, Sir, that the Member has got to aplogise. It is a very funny way of interrupting.

Sri B· V. Subba Reddy :— Well, let me straight-away tell the House, Sir, that the contract has not been finally settled, and that it is not true to say that 30% above has been given to him. It is only the items of work with 12% above the estimates have been given and not 30%. It is still pending before the Government of India.

شری شفیع الرحمن - میں اس سلسلہ میں ریپریزنٹیشن کیا تھا کہ اس کو اسپلٹ اپ کرکے دیا جائے - ایک ھی آدمی کو دیتے ھیں - اسکے بعد بھی ھاوز کو ڈپٹی چیف منسٹر گمراہ کر رہے ھیں -

Sri B. V. Subba Reddy : —I will furnish all the details.

(Interruption)

Sri B. V. Subba Reddy :—I do not understand him.

Sri Shafi-ur Rehaman :—It is not my duty to make you understand.

Sri B. V. Subba Reddy :—I am not misleading the House, I am stating facts. It is you who are trying to mislead the House.

Sri Shafi-ur Rehman :—You ask Mr. Atchutaramayya.

Sri B. V. Subba Reddy :- Without knowing the facts you are trying to mislead the House. I am prepared to place the file before the hon. Speaker. It is certainly not fair on the part of the Members to make allegations without knowing the correct state of facts.

Sri C. V. K. Rao :—Sir, the Deputy Chief Minister is prepared to place the file before you. Let the file be placed and dealt with.

Mr. Speaker :—He is going to reply in detail. You go to the next point. Sri Srinivasulu Reddy. You are losing your time. All this will form part of the time given to you.

(Laughter).

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నెల్లూరునుంచి మైదుకూరుకు ఒక రెల్వే లైన్ నిర్మించాలని స్వాతంత్రం రాకముందునుంచి, చిన్నతనంనుంచి ఆందోళన ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేసిందో లేదో నాకు తెలియదు గాని ఆ ఆందోళన మాత్రం ఇప్పటికీ ఆందోళనగానే ఉండిపోయింది. ఉపముఖ్య మంత్రిగారు ఎఫిషియంట్ మినిస్టర్ కాబట్టి వారు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఇది తప్పకుండా చేయాలి. ఎందుకంటె అది అటు బొంబాయి లైన్, ఇటు కలకత్తా లైన్—యీ రెండింటివి లింక్ చేసేది కాబట్టి దానికి కృషి చేసి సాధించి వారి హయాములోనైనా అది వచ్చేటట్లు చేయాలని నేను అర్థిస్తున్నాను. జిల్లా పరిషత్ రోడ్స్ లెంగ్తిరోడ్స్ చాలా ఉన్నవి. అవి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలంటే—ఏదో ఇంతకు పూర్వం ప్రభుత్వానికి ఇంటరెస్టు ఉన్నవి తీసుకొంటున్నారు. వ్యక్తిగతంగా వ్యూ చేసి తీసుకొంటున్నారు, నిజానికి ఆ రోడ్స్‌యొక్క ఇంపార్టెన్స్ బట్టి మీరు ప్రావెన్షియలైజ్ చేయటంలేదు. ఈ జిల్లా పరిషత్ రోడ్స్ ఆర్. అండ్ బి. వారు తీసుకోవటంలో వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆ రోడ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వండి. అక్కడ ఉన్న ట్రాఫిక్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఆర్ అండ్ బి—కి సంబంధించినటువంటి ట్రావెలర్స్ బంగళాలలో టెలిఫోన్ ఫెసిలిటీస్ ఉండటంలేదు. అక్కడ మంత్రులు దిగుతూ ఉంటారు. గవర్నర్‌గారు దిగుతూ ఉంటారు. కేంద్ర మంత్రులు దిగుతూ ఉంటారు. ప్రజలెవరైనా ఆర్.టి.బి. లో మంత్రులను కాంటాక్టు చేయాలంటే—టెలిఫోన్ అక్కడ లేదు. వారు టి.బి. కి వస్తే తప్ప ఆ మంత్రులు ఉన్నారో, లేదో వారికి అర్థంకాని పరిస్థితి ఉంది. ఆర్ అండ్ బి—కి సంబంధించిన టి.బి. లలో టెలిఫోన్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కొక్క రోడ్ ప్రారంభిస్తే—బ్లాక్ టాపింగ్ చేయటానికి—12 మైళ్ళ రోడ్, 16 మైళ్లరోడ్ కూడా—18సం లు అయినా పూర్తికావటంలేదు. కల్వర్ట్స్ అసలే కట్టటంలేదు. ఇప్పుడిప్పుడే అక్కడక్కడ రోడ్స్‌పై కల్వర్ట్స్ ప్రారంభించటం

కనుపిస్తున్నది. ఆ రోడ్ల నిర్మాణం అతిత్వరలో పూర్తి చేస్తే సమంజసంగా ఉంటుంది. ఇందాక మిత్రులు చాలా మంది చెప్పారు. తెలంగాణాలో ఉన్న రోడ్స్ అద్దంలాగా కనుపిస్తుంటే-ప్రక్కన ఉన్న నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని రోడ్స్ అన్యాయంగా కనిపిస్తుంటే తెలంగాణా నుంచి వచ్చిన మిత్రులు నవ్వి పోతున్నారు. కేవలం బోర్డర్ జిల్లాలలోని రోడ్సే కాకుండా మొత్తం రాష్ట్రంలోని రోడ్స్ అన్నీ తెలంగాణాలోని రోడ్స్‌తో సరిసమానంగా ఉండేటట్లు చేయాలని కోరుతున్నాను. నాయుడుపేట దగ్గర రైల్వే లైన్‌పైన ఒక ఓవర్‌బ్రిడ్జి కట్టారు. అందువల్ల ఇంతకుముందు ఉన్నటువంటి చిన్నమాల గేటును రద్దు చేశారు. ఆ చిన్నమాల గేట్ రద్దు చేసినందువల్ల ఆర్. అండ్ బి రోడ్ కూడ రద్దు చేశారు. చిన్నమాల ఇపుడు చిన్నకనక్టు అయినది. అటువైపునుంచి ఓవర్‌బ్రిడ్జినుంచి తిరిగి రావాలంటే మైలున్నర దూరం తిరిగి రావలసి ఉన్నది. చిన్నమాల ఇంతకుముందు వేసిన జిల్లా పరిషత్ రోడ్ కూడ ఎందుకు పనికిరాని పరిస్థితి ఏర్పడింది. ఇపుడు గేట్ క్లోజ్ చేశారు. పశువులు, మనుషులు ఆ సందులో దూరిపోతే యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఆ రైల్వే గేట్‌కు అవతల ఒక కాలేజి ఉంది. నాయుడుపేట వాళ్ళు ఆ గేట్ దాటిపోవాలి. రైల్వే వారితో సంప్రదింపులు జరిపి ఆ గేటును పునరుద్ధరించటానికి ప్రయత్నం చేయాలి. నెల్లూరు సౌత్ స్టేషన్ దగ్గర ఓవర్‌బ్రిడ్జి కట్టటానికి ఒక ప్రతిపాదన ఉన్నదని యీ పుస్తకంలో ఉంది. ఈ ప్రతిపాదన మనకు స్వాతంత్రం సిద్ధించినప్పటినుంచి వింటున్నాము. అక్కడ హెవీ ట్రాఫిక్ నూరు కార్లు, నూరు లారీలు అయినా నిలబడి బ్లాక్ అయిపోయి ఉంటాయి. ముత్తుకూరు గేట్ అని అంటూ ఉంటారు. అది నెల్లూరు సౌత్ స్టేషన్ దగ్గర ఉంది. అక్కడ వెంటనే ఓవర్‌బ్రిడ్జి కట్టించటానికి తీవ్రంగా కృషి చేయాలి. పోస్టుఆఫీసు బిల్డింగ్స్ గాని, హాస్పటల్ బిల్డింగ్స్ గాని ఆర్ అండ్ బి-వారు కట్టేవి చాలా ఆలస్య అవుతున్నది. 10 సం.లు పడుతున్నవి. ఎందుకు యీ ఆలస్యం జరుగుతున్నదని, ఎందుకు యీ అనవసరమైన జాప్యం జరుగుతున్నదని నేను అడుగుతున్నాను. బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ శాఖ యున్నది. ఘోరమైన శాఖ. ఎందుకూ పనికిరాని శాఖ. రెవెన్యూవారికి అప్పజెప్పినా కూడ ఆ పని చేసి పెడతారు; స్టాటిస్టిక్స్ కలెక్షన్ అనేది. ఇతర డిపార్టుమెంట్స్‌లో ఎక్కడైతే నెసెసిటి యున్నదో, ఎక్కడైతే అతి ముఖ్యమైన అవసరానికి సంబంధించిన శాఖలు ఉన్నాయో వాటిలో ఈ సిబ్బందినంతా అబ్జార్బ్ చేస్తే బాగుంటుంది. ఈ డైరక్టరేట్‌ను వెంటనే రద్దు చేస్తే ఎంతైనా సమంజసంగా ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. అసెంబ్లి సభ్యులకు సంబంధించి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అసెంబ్లి హాస్టల్స్ చాలడం లేదు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖవారు దానికి గాను కేటాయింపు తీసుకొని అసెంబ్లి సభ్యులకు క్వార్టర్స్ కట్టిస్తే తప్ప అన్యాయంగా ఉంటుంది. రోజుకు 25, 30 రూపాయలు యిచ్చి సభ్యులు ద్వారకా హోటల్‌లో దిగాలంటే చిన్నపని కాదు. బి. వి. సుబ్బారెడ్డిగారు ఆ ప్రయత్నం అయినా చేసి వారు ఆ శాఖలో ఉండే రోజులలో అయినా అందరికి సరిపోయేటట్లు క్వార్టర్స్ కట్టించాలి. సింగిల్ రూమ్స్‌కు టెలిఫోన్, హీటర్స్

యిచ్చినాను. క్వార్టర్స్‌కు టెలిఫోన్స్ హీటర్స్ ఇవ్వలేదు. ఈ సదుపాయాలు అన్ని చూడమని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—Now, Mr. Madan Mohan to intervene. Let there be no interruptions.

Sri A Madan Mohan :—Sir, one of the Hon'ble Members has raised about Govardhan field. I have already submitted Sir, in the question hour that whatever rock mineral that is available was given to Kolar Gold field. That is now called Bharat Gold Mine. As far as security arrangements are concerned, we have already written to the Collector, Chittoor and as I have already submitted before the House that the Collector, Chittoor, has sent the compliance report.

Sri D. Venkatesam :—I am not bothered about the security arrangements. No proper Survey has been conducted, That is a private management. Due to mis-management the tachnical report was not found correct. In this connection; I request the Government to do proper investigation and find out the result.

Sri A. Madan Mohan ;—In regard to that matter, Sir, now in the current year, mineral survey is proposed and we are awaiting for arial survey maps. As soon as we received them, we will certainly take it up.

Mr. Sreenivasul Reddy said about the Mica Trade Nationalisation. It is not the Mica Mineral which is notionalised; It is only the Mica Export Trade that is nationalised; and that has been done by the Government of India, which I have already submitted before the House As far as speculation business and other things are concerned the Government is equally responsible while dealing with such minerals because ultimately it is the interests of the Government that is involved more than individuals. At the time of consideration, the stakes of individuals will also be considered along with the Government.

As far as establishment of Mining and Metallurgical College is concerned, that has to be looked into. This has to be referred to the Director of Technical Education. I will certainly look into the matter.

About Meenakshi Sundaram Mine, he said certain papers are being supressed. I may tell the Hon'ble friend that it is not correct. I do appreciate the way he participate in the debate: but I only wish that he should have correct informotion before he flys upon or makes certain allegations. I do not find fault with him because probably the information that has reached his hands might be so and he might be based on that and trying to level certain charges. Recenty a representation was received by me in this regard and I discussed with the concerned Deputy Secretary and the matter was rejected thrice or four times by the respective Collector .....

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మంత్రిగారు పొరపాటు పడుతున్నారు. వారు అనుకొన్న మైన్ విషయం వేరు. నేను చెప్పిన మైన్ విషయం వేరు. మీనాక్షి

సుందరం పొన్నులూరి రాఘవరెడ్డి, పొన్నులూరి కోటారెడ్డిగారిది. వారు ఎస్. వి. శేషారెడ్డిగారి మైన్ అనుకుంటున్నారు.

Sri A. Madan Mohan :—I cannot be misled this way. He said about Meenakshi Sundaram I do not know about the individual proprietors names. If he has somebody in view and have got some notions, I cannot help it. All that he referred before the House is about Meenakshi Sundaram. Unless he comes out with subsequent facts, whether Mr Raghava Reddy or Kota Reddy or whoever may be the owners, it is difficult to answer, Sir. So, if he has any facts, let those facts be brought to my notice and I will certainly examine this matter. Government will certainly take impartial view and very objective view and it would never go with a bias thinking.

Mr. Speaker : - The Deputy Chief Minister to reply to the debate

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—అధ్యక్ష మహాశయా, నేను ప్రతిపాదించిన పద్దుల పైన 9 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. చాల చక్కని సలహాలు యిచ్చారు. దేశంలో ఉన్న జాతీయ రహదారుల గురించి, రాష్ట్ర రహదారుల గురించి, వాటి ప్రాముఖ్యతను గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దేశ సౌభాగ్యం కొరకు ఏమి, ప్రజల యొక్క సౌకర్యాల కోసం ఏమి, దేశంలో ఉన్నటువంటి రహదారులంతా మంచి స్థితిలో ఉండడం ఎంతైనా అవసరం అని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. మనకు స్వతంత్రం వచ్చిన తరువాత, సమితులు, పరిషత్‌లు ఏర్పడిన తరువాత గ్రామాలలో రోడ్స్ సౌకర్యాలు అధికంగా చేయవలెననే అభిప్రాయంతో పంచాయితి సంస వారు, ప్రభుత్వం, ఇంకా రూరల్ వర్క్స్ ప్రోగ్రామ్ క్రింద కొన్ని కోట్లు డబ్బు ఖర్చుపెట్టిన విషయం మనకు తెలిసిన విషయమే. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు మొత్తం పైన తీసుకుంటే కొన్ని వేల మైళ్ళ రోడ్స్ గ్రామాలకు వేయడం అయింది. ప్రస్తుత పరిస్థితులలో ఉన్న రోడ్స్ వివిధ సంస్థల అధ్వర్యం క్రింద ఉంటూ ఉన్నాయి. ఎక్కువగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, యివన్నీ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఆధ్వర్యం క్రింద ఉంటే కొన్ని వేల మైళ్ళతో కూడుకొన్న రోడ్స్ జిల్లాపరిషత్ ఆధీనం క్రింద ఉంటున్నాయి అదే విధంగా పంచాయితి సమితుల క్రింద చాల రోడ్స్ ఉంటున్నాయి ఇదే కాకుండా అడవులకు సంబంధించినంతవరకు. అడవులలో వేస్తున్న రోడ్స్ ఫారెస్టు డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యం క్రింద వేసి వాటిని మెయిన్‌టెయిన్ చేస్తున్న విషయం సభ్యులకు తెలుసు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు సంబంధించిన విషయాన్ని గురించి క్లుప్తంగా చెప్పదలచుకొన్నాను ముఖ్యంగా యిప్పుడున్న రేట్, సుమారు 10 సంవత్సరాల క్రితం ఈ రేట్ నిర్ణయించారు ఈ 10 సంవత్సరాలలో లేబర్ చార్జెస్, మెటీరియల్ రేట్స్ యివన్నీ రెండింతలు మూడింతలు విషయం గౌరవసభ్యులందరికి తెలిసినదే కాబట్టి యీ రేట్స్‌ను సవరించవలసిన అవసరం ఎంతయినా వుంది. దీనిని గురించి గౌరవసభ్యులు కూడా చాలా సార్లు చేస్తూ వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారు. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోబోతున్నామని నేను మనవిజేస్తున్నాను.

పోతే, జాతీయ రహదార్లకు సంబంధించినంతవరకు, ప్రతి సంవత్సరం కూడ, ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో, పోయిన సంవత్సరం ఆరుకోట్లు యిస్తే, యీ సంవత్సరం దాదాపు 8 కోట్ల చిల్లర వారు యిస్తారని మేము అనుకుంటున్నాము ఈ జాతీయ రహదార్లకు సంబంధించిన పనులన్నీ కూడ ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేసిన తరువాత. శాంక్షన్ అయిన తరువాత, టెండర్లు పిలిచినప్పుడు లోయెస్టు టెండర్ సాధారణంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి రికమెండ్ చేయడం జరుగుతుంది. కాని, వారు దానిని తుదకు ఆమోదించి మనకు పంపించేటప్పటికి అయిదారుమాసాలు పడుతున్నది. ఇంతలో వారు యిచ్చిన ద్రవ్యం ఖర్చు పెట్టడానికి మూడుమాసాలు కూడా మనకు ఉండదు. అందుకే ఒక గౌరవసభ్యులు చెబుతూ వచ్చారు—సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చిన డబ్బు—అనగా గ్రాంటు ఖర్చుపెట్టకుండా పోయిన సంవత్సరం ఒక కోటి రూపాయలు లాప్స్ అయిపోయినవని, బహుశా పాపిరెడ్డిగారనుకుంటాను. చెప్పారు. అది నిజం కాదని మనవిజేస్తున్నాను. వారు యిచ్చిన డబ్బు అంతా ఖర్చు పెట్టడమేగాకుండా, ఇంకా మనకు కొంత డబ్బు కూడా వారినుంచి రావలసిన అవసరమున్నదని నేను మనవిజేసుకుంటున్నాను ఈ పరిస్థితులలో వెంటనే స్టేట్ గవర్నమెంట్ లోయెస్టు టెండర్‌ను యాక్సెప్ట్ చేస్తూ వారికి, యిటీవలి వరకూ కేంద్ర ప్రభుత్వం వారి ఎప్రూవల్‌కు నిరీక్షిస్తూకూడ, కాంట్రాక్టర్సుకు పర్మిషన్ యిచ్చి, డిపార్టుమెంటుకు పర్మిషన్ యిచ్చి, వెంటనే యీ పని ప్రారంభించమని యిస్తూ పోయినాము కాబట్టి, యీ డబ్బు అంతా ఖర్చు పెట్టడం వీలవుతూ వచ్చింది. లేకపోతే మాత్రం వారు యిచ్చిన డబ్బు కొన్ని కోట్ల రు. లు. యీ డబ్బు అంతా సకాలంలో ఖర్చు పెట్టమంటే మాత్రం సాధ్యమయ్యే విషయం కాదని నేను మనవి జేసుకుంటున్నాను.

ఒకప్పుడు, ఆరుమాసాలు, ఎనిమిది మాసాలు కూడా వారు టైము తీసుకుని ఎప్రూవ్ చేయకుండా కాలహరణం జరిగిన విషయం నాకు బాగా తెలుసు కాబట్టి, యీ విషయంలో రేట్సు సవరిస్తే, ప్రభుత్వం వారికి అనగా రెండున్నర లక్షల రు. వరకు ఎస్టిమేట్ శాంక్షన్ చేయడానికి అధికారం ఉంటుంది; ఎప్రూవ్ చేయడానికి అధికారం ఉంటుంది. రేట్సు సవరించినప్పుడు యీ యిబ్బంది వుండదని మనవి జేసుకుంటున్నాను. త్వరలో నే ప్రభుత్వం యీ విషయమై ఒక నిర్ణయం తీసుకుంటుంది.

పోతే యిప్పుడు నేనొకటి చెప్పదలచుకున్నాను. గౌరవసభ్యులు హసన్‌గారు రహ్మాన్‌గారు—వారితోబాటుగా ఎప్పుడూ కలుస్తూవుంటారు శ్రీనివాసులురెడ్డిగారు— ఆ ముగ్గురిలో ఎవరు వ్యక్తిగతంగా ఏ ఆరోపణలు చేసినప్పటికి, వారి ముగ్గురిలోనే—మిగతా సభ్యులెవరూ వారిని బలపరచినట్లుగా లేదు—వారు ఏదయినా, కొంచెం, నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే నాబోటివారు చాలా సంతోషిస్తారు. లేదూ, వ్యక్తిగతంగా ఆరోపణలు చేయదలచుకున్నప్పుడు .

Sri C. V. K Rao:—I would like to know how it is pertinent where a member can speak for himself. Any member who follows would be able to know about how the Deputy Chief Minister wants to single out somebody. It is not fair, It is not a fair game.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— ఈ వెల్లా పనిచేసేను రోజూ నుంచి జరుగుతున్న విషయాన్ని నేను చెబుతున్నాను. అంతకు తప్ప మరేమీ లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— పెర్సనల్ ఎలిగేషన్ విన్స్టర్ గారు ఆనెస్ట్ మాన్, దానిని నేను ఒప్పుకుంటాను. ఆనెస్ట్ కానివారి గురించి నేను చెబుతున్నాను. ఆనెస్ట్ అయిన వారి గురించి మేము ఏమీ అనలేదు.

Sri B. V. Subba Reddy :—I have not made any personal allegations against anybody. I am only saying that it is better to make allegations after verification. The second thing is that it is always better to make some constructive suggestions. What is contained in this particular case, I am giving you all the facts.

Sri Syed Hasan :—Are you not telling about the facts ?

Sri B. V. Subba Reddy :—If you come and ask me I would have given you all the facts. I will place the entire file before you. Knowing the case, it is unfortunate you are making this allegation. I am sorry for the allegations you made in the particular case you have referred to. నేను ముఖ్యంగా చెప్పదలచుకున్నాను—కన్, స్టాండర్డ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అనేవారు టెండర్లు పంపించారు. దానిలో ముఖ్యమైన వారు ఎవరో నాకు తెలియదు. Generally we don't see the names of the persons.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆ స్టాండర్డు కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పార్ట్‌నర్స్ ఎవరు ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి : —నాకు తెలియదు. I don't know who the partners are, nor I am interested to know, nor is it part of my duty to know who are the partners in that particular company.

شری شفیع الرحمن — رولس کیا ھیں ۔ مکان اندر آئے تو ان کا اس کو دے دیتے ھیں ۔

Sri B. V. Subba Reddy :—Kindly hear me. This is a special type of work. Not every contractor can apply for this work. The machinery costs Rs. 18 lakhs. I don't think there are many except one or two contractors who have got that machinery in the State. In some cases, the Government advances loan of Rs. 12 to Rs. 16 lakhs and recovers this amount by instalments from the contractors. Now it is only the people who have got this machinery can tender for this work.

شری شفیع الرحمن — ایک منسٹر نے کمپنی کو آپ نے نیشنل ھائی وے پر سترہ لاکھ روپیہ کا اڈوانس دیا ہوا ۔ وہ مکر بیٹا کے کئے ۔ آپ کے پاس جن لوگوں کا اسٹانڈرڈ ہے وہ ایسے لوگ ھیں ۔ دوسرے لوگوں کو تو آپ نہیں دیتے ۔

Sri B. V. Subba Reddy :—I don't understand. Anyhow please do not interrupt me. In this particular case, I am not responsible.

The Company has tendered at the rate of 28% above the estimated cost. In the case of similar works in the past, contractors have tendered 40%, 45% and even 51%. Those tenders were accepted and approved by the Government of India. In this case, he has tendered only 28%. This has been recommended to Government of India for approval, not all items but the items for which 12% were accepted and we have permitted the department to go ahead with the work. For other items the matter is still pending. This is the correct state of affairs.

Sri Syed Hasan :—Is it a single tender or are there many tenders ?

Sri B. V. Subba Reddy :—As already told you, this is the first for calling the tenders. It will take one to three months. It is a question of sending to Government of India for approval and it will take 9 months, by which time, the amount would have lapsed.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అటువంటప్పుడు డిపార్టుమెంటల్ ఎగ్జిక్యూషన్ చేయవచ్చునుకదా.

Sri B.V. Subba Reddy :—I wish you personally go and inspect yourself the machinery. How they are doing the work. They are having the laboratory. How they are testing the material. So I request the Member to go and see the machinery and laboratory and satisfy yourself whether it is in confirmity or not and whether the work is being done properly or not. It is unfortunate with some information furnished by some persons, you make allegations. Please verify before making allegations. I feel sorry. If you feel sorry I am happy. But you will never feel sorry.

Sri Syed Hasan :—I am sorry for the way you are replying.

Sri B. V. Subba Reddy : I don't know whether I would be able to do justice for all the points raised in several speeches. నాగిరెడ్డిగారు చర్చ ప్రారంభిస్తూ, ముఖ్యంగా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద నయితేనేమి, రాష్ట్రంలోవున్న యితర ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద అయితేనేమి, ఆయకట్టు సోర్ సెస్‌ను నిర్మించవలసిన అవసరాన్ని గురించి ప్రస్తావించారు. నేను వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. కానీ యిది నాకు సంబంధించిన వ్యవహారం కాదు కాబట్టి వారు చేసిన సలహాలన్నీ కూడా తప్పకుండా యిరిగేషను శాఖా మంత్రిగారికి అందజేస్తాను. ఆయకట్టు అభివృద్ధి చెందాలంటే రోడ్సు ఎంతైనా అవసరమని నేను కూడా ఒప్పుకుంటున్నాను. ఈ విషయమై తప్పకుండా వారు చేయగలిగినదంతా చేయాలని నేను సలహా యిస్తాను. వీలుంటే డబ్బు కూడా ఎక్కువ అవసరమైతే కేటాయించమని కూడా నేను సలహా యిస్తాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఆయకట్టు రోడ్సు గురించి ఉపముఖ్యమంత్రిగారి డిమాండులోనే ఉన్నది కదా. నాగార్జునసాగర్ దగ్గర — కేంద్రం డబ్బు యిచ్చేది, దానికి సంబంధించి ఏమి చేయాలనేది ఉన్నది.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— ఆయకట్టు విషయం నాకు డైరెక్టుగా సంబంధంలేదు. I am not concerned directly with the formation of ayacut ఈ శాఖలో కొంచెం అవినీతి ఉన్నదని, ఎక్కడ ఏ వర్కుకు ఎంత డబ్బు కేటాయించినా ఆ డబ్బంతా సక్రమంగా ఖర్చు చేయడం లేదనీ, జనరలుగా పలువురు సభ్యులు ప్రస్తావించారు. ఈ డిపార్టుమెంటు అంతా పర్‌ఫెక్టుగా ఉందని నేను చెప్పడం లేదు. కానీ కేవలం యీ ఒక్క డిపార్టుమెంటే కాదు, అన్ని శాఖలలోనూ ఒక విధమైన అవినీతి ఉన్నది. సంఘంలో మనమంతా కలిసి నేషనల్ కారెక్టర్ బిల్డ్ చేస్తే తప్ప కేవలం ఏదో ఒక డిపార్టుమెంటులో అవినీతి ఉన్నదని చెప్పినంత మాత్రాన, యిది ఒక్కటే బాగుపడుతుంది, మిగతావి బాగుపడవు అంటే నేను మాత్రం ఒప్పుకోను. మొత్తం సంఘంలోనే అవినీతి ఉన్నది. ఇప్పుడు మనం మోరల్ స్టాండర్డ్సును పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవిచేస్తున్నాను. కానీ యీ శాఖలో అవినీతి విషయంలో మా దృష్టికి వచ్చినప్పుడు కఠినంగానే వ్యవహరిస్తూ వారిపైన వెంటనే చర్య తీసుకోవడం—సస్పెన్షనులో పెట్టడం, డిసిప్లినరీ యాక్షను తీసుకోవడం యిటువంటివి చేయడం జరుగుతున్నది. కానీ ఈ శాఖ ఉన్నంతవరకూ యీ ప్రపంచం ఉన్నంతవరకూ యీ అవినీతి, యీ నేరాలు ఉంటాయేమోనని నేననుకొంటున్నాను. వాటిని గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఈ పనులు చేయడంలో అవినీతి ఉన్నది కాబట్టి ప్రభుత్వ డిపార్టుమెంటు ద్వారానే యీ పనులు చేయిస్తే బాగుంటుందని కొంతమంది సభ్యులు చెప్పారు. ఇది కొన్ని కోట్ల రూపాయలతో కూడుకున్న విషయం. డిపార్టుమెంటు ద్వారా చేయాలంటే కూడా ప్రత్యేకంగా దీనికోసం సిబ్బందిని ఏర్పాటు చేయవలసి వుంటుంది, అప్పుడు కూడా యిదే మహానుభావులుంటారు కాబట్టి వీరు డబ్బు తినరు, అవినీతి ఉండదు అని మనముచెప్పలేము కాబట్టి ఎవరికి యీ పనుల అప్పగించినప్పటికీ కూడా ఆ వ్యక్తులపైన ఆధారపడి ఉంటుంది. ఆ వ్యక్తి మంచివాడైతే కరెక్టుగా పని చేస్తాడు, కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చు చేస్తాడు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—డిపార్టుమెంటల్ ఎక్జిక్యూషను అయితే ఆఫీసర్లు, సిబ్బంది కావాలంటున్నారు. రిట్రెంచి చేయబడుతున్న టెక్నికల్ స్టాఫు, ఇంజనీర్లు చాలా చోట్ల ఉంటున్నారు. వారిని రిట్రెంచి చేయకుండా ఒక కార్పొరేషను పెట్టి వారిచేత యీ పనులు చేయించవచ్చుకదా. ఇప్పుడు కంట్రాక్టర్లు ఫాబ్యులస్ ఎమౌంట్సు మింగేసి ఆఫీసర్లను కూడా కరప్టు చేసి—చాలా రేంపెంటుగా కరప్షను చేయడం జరుగుతున్నది. కాబట్టి యీ దృష్ట్యా ఆలోచిస్తే చాలా డబ్బు కూడా ప్రభుత్వానికి సేవ్ అవుతుంది కదా.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—వారిని చెక్ చేసేవారు ఎవరు ఉన్నారు? రిట్రెంచి చేసేబదులు వారిచేత యీ పనులు చేయిస్తే బాగుంటుందని శ్రీకృష్ణగారు చెబుతున్నారు. ప్రభుత్వానికి కూడా క్వాలిఫై అయి, నిరుద్యోగులుగా వున్న ఇంజనీర్సు రిజిష్టరు చేసుకొని వస్తే వారికి యీ పనులు ఎంట్రస్టు చేయాలని ఉన్నది. ఆ విధంగా ఇంజనీర్సులో వున్న నిరుద్యోగాన్ని పరిష్కారం చేయాలనే అభిప్రాయం నాకు కూడా ఉన్నది. వారికిస్తే ఎక్కువ డబ్బు కూడా అవసరం లేదు. ఎక్కువ డిపాజిట్సుకూడా

అవసరం లేకుండా కొన్ని లక్షల వర్కు్స యివ్వాలని ప్రభుత్వం అనుకొంటున్నా ఎవ్వరూ కూడా ముందుకు రావడం లేదని మనవిచేస్తున్నాను. పది-ఇరవై మంది అయినా ఒక సంఘంగా ఏర్పడి రిజిష్టరు చేసుకొని యీ పనులు చేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వం వారిని తప్పకుండా ప్రోత్సహిస్తుందని మనవిచేస్తున్నాను. కానీ డిపార్టుమెంటల్‌గా యీ పనులు నిర్వహించే విషయంలో కూడా కొన్ని యిబ్బందు లున్నాయి అవి కూడా పరిశీలించి డిపార్టుమెంటల్‌గా కొన్ని పనులు ఎక్జిక్యూట్ చేసిన తరువాత అవి జయప్రదం అయితే యితర వర్కు్స కూడా సాధ్యమైనంత వరకూ యీ కాంట్రాక్టర్సు పద్ధతి తీసేసి వీరికే యివ్వడానికి వీలుంటుందేమో కూడా ఆలోచిస్తాము. ఇదివరలో రాజగోపాలాచారిగారి ప్రభుత్వంలో యీ విషయం గురించి తీవ్రంగా ఆలోచన చేశారు. దేశంలో వున్న చాలా మంది ముఖ్యమంత్రులూ ప్రభుత్వాలూ కూడా యీ విషయం గురించి తీవ్రంగా ఆలోచన చేసిన తరువాత యీ పద్ధతిని తీసేయడానికి వీలులేదని, యిది యిండిస్పెన్సబుల్ నెససిటీ అనే దృష్టితోనే - దీనిని తీసేయడానికి వీలులేక కొనసాగిస్తున్నారని మనవిచేస్తున్నాను.

తరువాత, నాగిరెడ్డిగారు రైల్వేలైన్సు గురించి చెబుతూ మీటరు గేజి లైనులను బ్రాడ్ గేజి లైనులుగా కన్వర్టు చేయాలని చెప్పారు. సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కూడా చాలామంది సభ్యులు యీ విషయం చెబుతూ వచ్చారు. ఈ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నది. ఇటీవలనే నేను మూడు నాలుగు రోజుల క్రిందటనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ హనుమంతయ్య గారితో యీ విషయాలు చెప్పడం జరిగింది. ప్రభుత్వం కూడా మూడు మాసాల క్రిందటనే ప్రయారిటీ ఫిక్స్ చేసి సాధ్యమైనంత త్వరలో తీసుకోవలసిందని వ్రాయడం జరిగింది. బ్రాడ్ గేజి లైన్సుగా కన్వర్టు చేసే విషయంలో చేయగలిగినదంతా చేస్తున్నామని నేను ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పాను బెంగుళూరు-గుంటకల్ లైను యిప్పుడుతీసుకున్నారు గుంటకల్-సికిందరాబాదు సెకండు ఫేజులో తీసుకోబోతున్నారు : గుంటకల్‌నుంచి గుంటూరుకుతీసుకోవాలనే ప్రతిపాదన ఉన్నది. ఇవన్నీకొన్ని సంవత్స రాలకు పూర్తవుతాయి కానీ ఏదో 1-2 సంవత్సరాలలో పూర్తయ్యేవి కావని మనవి చేస్తున్నాను. సి.వి కె. రావుగారు ఓవర్ బ్రిడ్జస్ విషయం చెప్పమంటున్నారు నేను గౌరవసభ్యులకు అందజేసిన నివేదికలోనే అవి ఎక్కడెక్కడ వున్నాయి, ఎక్కడ తీసుకొంటున్నాము, యీ సంవత్సరం ఏమి తీసుకున్నాము, ఎంత వరకూ పూర్తయింది, యింక ఏమీ తీసుకోదలచుకున్నాము అవేవన్నీ చెప్పాను. వెంకటేశంగారు ఓవర్ బ్రిడ్జస్ గురించి మాట్లాడుతూ వారి గ్రామమైన కుప్పం దగ్గర ఓవర్ బ్రిడ్జి ప్రారంభం చేయలేదన్నారు. నేను ప్రశ్న అడిగినప్పుడు ప్రారంభం చేశామని మంత్రిగారన్నారు, కానీ ప్రారంభం చేయలేదు—యీ రెండింటిలో ఏది నిజం అన్నారు, వారు. వారు ఆ గ్రామానికి చెందినవారు కాబట్టి వారు చెప్పిన విషయమే నిజం కావచ్చు. కానీ ప్రారంభం చేశారనీ, జరుగుతోందనీ నాకు వచ్చిన సమాచారం ఉన్నది. ఏమైనా పొరపాటు ఉందేమో—నాకు తెలియదు. బహుశః టెండర్సు డిస్పోజాఫ్ చేసి కాంట్రాక్టర్సుకు యిచ్చి, ఫైనలైజు చేసి ఎగ్రిమెంటు తీసుకున్నారేమో—బహుశ

ఆ కాంట్రాక్టరు పని ప్రారంభించలేదేమోనని నా అభిప్రాయం ఏమైనప్పటికీ యీ విషయంలో అసలు విషయమేమిటో తెలుసుకొని ఆ పనిత్వరలోనే ప్రారంభం చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ సి వి కె. రావు :— కాకినాడ ఓవర్ బ్రిడ్జి విషయం యిందులో పేర్కొనడం లేదు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— అందులో ఉన్నది. I think it is supposed to be taken up this year. Please verify.

శ్రీ డి. వెంకటేశం :— రేట్సు గురించి ....

Speaker :— I am not going to allow any interruptions.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— నాగిరెడ్డిగారు ఒక చక్కని సలహా చేశారు. వారి సలహాతో నేను సంపూర్ణంగా, హృదయపూర్వకంగా ఏకీభవిస్తున్నాను. స్టేట్ రోడ్సు పాస్ అవుతున్న గ్రామాలలోగానీ, పట్టణాలలో గాని డస్టు ప్రూఫ్ సర్ఫేస్ వేయడం ఎంతైనా అవసరమని చెప్పారు. నేను ప్రశ్నోత్తరాల సమయంలో కూడా చెప్పాను. అది ఎంతైనా అవసరం. అది దాదాపు నాలుగైదు కోట్ల రూపాయల ఖర్చుతో కూడు కున్న విషయం. దానిని యీ సంవత్సరమే ప్రారంభం చేసి వీలయితే మార్చి 31, 1973 లోపల పూర్తి చేయాలని అనుకొంటున్నాను. హైవేస్ రోడ్లు పోతున్న గ్రామాలలో డస్టులెస్ సర్ఫేసింగ్ చేయాలని ఒక చక్కని సలహా ఇచ్చారు. ప్రభుత్వం కూడా ఆలోచిస్తున్నది, కావలసిన ద్రవ్యం కేటాయించి త్వరలో పని ప్రారంభిస్తారని మనవిచేస్తున్నాను. మరొక విషయం కూడా చెప్పదలచుకున్నాను. త్వరలోనే ఒక సెమీనారును ఒక సదస్సును ఏర్పాటు చేయవలెనని అనుకుంటున్నాను. సదస్సు ఏర్పాటు చేసి దీనికి సంబంధించిన అధికారులే కాకుండా ఈ విషయంలో ఎవరికి అభి రుచి ఉంటుందో వారిని ఆహ్వానించి వారి సలహాలు తీసుకుని రాష్ట్రం మొత్తంపై రోడ్ల అభివృద్ధి గురించి ఒక పథకం రూపొందించాలని అనుకుంటున్నాను. కొన్ని కారణాలచేత ఇంతవరకు సదస్సు ఏర్పాటు చేయనందుకు చింతిస్తున్నాను. త్వరలో, రెండు మూడుమాసాలలోనే, సదస్సునుఏర్పాటుచేసి ఎవరైతే అవసరం అనుకుంటామో వారిని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులను అధికారులను కూడా ఆహ్వానించి ఈ సదస్సులో అన్ని విషయాలు చర్చించి రాష్ట్రంలో రోడ్ల అభి వృద్ధికి ఏమి చేయాలో ఒక పథకం తయారుచేసి దానిని అమలు చేయాలని అనుకుంటు న్నాను.

శ్రీ సి హెచ్. పరశురామ నాయుడు :— తోటపల్లి బ్రిడ్జి 40 సంవత్సరాలుగా డైలాపిడేటెడ్ కండిషన్‌లో ఉంది అంటున్నారు. బస్సులను లారీలను పగలు రాత్రి ఆపివేస్తున్నారు. ఆ విషయం తమకు చెప్పాను.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— పరశురామ నాయుడుగారు, పాపిరెడ్డిగారు చెప్పారు ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రంలో ప్రవేశించేవారికి విద్రపోషేవారికి మెళుకువ వస్తుందని సంజీవరెడ్డి గారు ఎప్పుడో చెప్పారట. ఎన్ని సంవత్సరాల క్రితం చెప్పారో

నాకు తెలియదు. 15–20 సంవత్సరాల క్రితం చెప్పి ఉండవచ్చును పరిస్థితులు ఇప్పుడు చాలా మారిపోయాయి.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు కార్లలో నిద్రే రాదు.

శ్రీ బి వి. సుబ్బారెడ్డి :— ఇటీవల నేను మే నెలలో బెంగళూరు నుంచి కారులో ప్రయాణం చేసాను. బెంగుళూరు నుంచి కర్నూలు వరకు వచ్చాను. నేషనల్ హైవే మీద నాకు ఎక్కడా నిద్ర రాలేదు. మన రాష్ట్రంలో ప్రవేశించే సరికి రోడ్డు బాగా ఉంది కాబట్టి నిద్ర బాగా పట్టింది. దయచేసి మీరు కూడా పోయి ఈ విధంగా విమర్శిస్తే సంతోషిస్తాను.

శ్రీ డి. వెంకటేశం :—మద్రాసు రాష్ట్రంతో మేము కంపేరు చేస్తున్నాము.

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి :— మీ జిల్లాలో పూర్వంనుంచి రోడ్లు చాలా బాగున్నాయి. కారణం ఏమిటంటే—అక్కడ సాయిల్ బట్టి, బ్లాక్ కాటన్ సాయిల్‌లో రోడ్లు మైంటేన్ చేయడం చాలా కష్టమైన పని. ద్రవ్యంతో కూడిన పని.

శ్రీ సి.హెచ్. పరుశురామనాయుడు :—పోచెంపాడు వద్దకు మీరు తీసుకు వెళ్ళారు. అట్లాగే మీరు తీసుకువెడితే వెడతాము.

శ్రీ బి వి. సుబ్బారెడ్డి :—రాష్ట్రంలో ఉన్న రోడ్లు ఐడియల్ కండిషన్‌లో ఉన్నాయని చెప్పుకోదంలేదు. కాని 20 సంవత్సరాలుగా ఇప్పటికి పోల్చి చూచుకుంటే రాష్ట్రంలోని రోడ్లు ఇప్పుడు పూర్వంకంటె ఎంతో మెరుగ్గా ఉన్నాయని మనవిచేసు కుంటున్నాను. చాలామంది సభ్యులు చూచి ఉంటారు—ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసుకున్నా మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్ తీసిపోవని మనవిచేస్తున్నాను. ఇక్కడ నుంచి జడచర్ల వరకు పోతుంటే రోడ్డు ఏ విధంగా ఉందో చూచి ఉంటారు. ఎన్ని రోడ్లు ఇప్పుడు ప్రోగ్రెస్‌లో ఉన్నాయో మీకు తెలుసు. నేషనల్ హైవేస్‌కు సంబం ధించి పోయిన సంవత్సరం 5 కోట్లు ఇస్తే ఈ సంవత్సరం ఎనిమిదిన్నర కోట్లు ఇస్తున్నాము. డబుల్ లైన్ వేస్తున్నాము. కొన్ని సంవత్సరాలలో మన రాష్ట్రంలో ఉండే రోడ్లుకూడా ఇతర రాష్ట్రాలలో ఉన్న రోడ్లకంటె ఏ మాత్రం తీసిపోవని మనవి చేసుకొంటున్నాను. ఇతర దేశాలలో కూడా నేను చూచాను అక్కడ రోడ్లు చాలా పెర్‌ఫెక్టుగా ఉంటాయి. చాలా శుభ్రంగా ఉంటాయి. 100-200 మైళ్ళ రోడ్డు ఐనా వెడల్పు 80 అడుగులు ఉంటాయి. ఒక్కొక్కవైపు కార్లు 80-100 మైళ్ళ స్పీడ్‌లో పోతుంటాయి. ఇంతకంటె తక్కువ స్పీడ్‌లో పోతే యాక్సిడెంట్స్ అవుతాయి. అటువంటి దేశాలతో పోల్చుకొన్నప్పుడు మనదివిశాలమైనదేశం, అవిచిన్న దేశాలు కావడంవల్ల సరైన స్థితిలో ఉంచుకుంటున్నారు. మనదేశంలో ఏ ప్రాజెక్టు తీసుకొన్నా, ఏ స్కీము తీసుకొన్నా కొన్ని కోట్లతో సంబంధించిన విషయం. విశాల మైన దేశంలో ఏ ప్రాజెక్టు తీసుకొన్నా కొన్ని కోట్లతో కూడిన విషయం. ఎన్నాళ్ళ నుంచో వెనుకబడిన దేశంలో 25 సంవత్సరాలుగా ఏదో చేస్తున్నాము కాబట్టి కొన్ని ప్రణాళికలు తయారుచేసుకొని క్రమేపి అభివృద్ధి చెందవలసిందే కాని ఒక్కసారిగా దేశాన్ని ఆదర్శవంతంగా కావాలంటే సాధ్యమైన పనికాదని మనవిచేసుకొంటున్నాను.

అనకాపల్లి వద్ద బైపాస్ రోడ్డు గురించి పాలవెల్లిగారు చెప్పారు. కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయాన్ని గురించి వ్రాసాము. నేనుకూడా స్వయంగాపోయి పరిశీలించి తనిఖీచేసి నిర్ణయం తీసుకోబోతున్నాము ప్రజలకు ఏ విధంగా అనుకూలంగా ఉంటుందో ఆ విధంగా చేయదలచుకొన్నాము కాబట్టి దీనిని గురించి ఇప్పుడే ఏమిచెప్పే స్థితిలో లేనని మనవిచేస్తున్నాను. పరశురామనాయుడు గారు చెప్పిన వాటికి ఇదివరకే సమాధానం చెప్పాను. నాగావళి బ్రిడ్జి వీక్ కండిషన్‌లో ఉంది, ఎప్పుడైనా ప్రమాదం వస్తుంది కాబట్టి వెంటనే డిమాలిష్ చేసి క్రొత్తగా కడితే బాగుంటుందని అన్నారు. ఆ విషయం గురించి ఆలోచిస్తాము. బహుశః ఎస్టిమేట్సు తయారైనవి కూడా.

శ్రీ వి. పాలవెల్లి :—చెరుకుమీదవేసే సెస్సును ఫాక్టరీలనుంచి ఆర్ అండ్ బి వారు తీసుకుని ఆ రోడ్లు బాగుచేస్తే బాగుంటుంది.

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి :—ఈ సెస్సు క్రింద కలెక్టుచేసే డబ్బులో నాలుగు వంతులు జిల్లా పరిషత్తులకు ఇస్తున్నారు. మాకు ఇచ్చేది ఐదవ వంతు మాత్రమె.

శ్రీ వి పాలవెల్లి :—జిల్లా పరిషత్తులనుంచి మీరే తీసుకోవాలని నేను అనేది.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—ఈ సెస్సు ఆర్ అండ్ బి కి వెళితే జిల్లాలో చిన్న చిన్న ఇంటర్ లింకింగ్ రోడ్లు ఉంటాయి. అక్కడ చాలా అన్యాయం జరుగుతుంది.

Sri M. Narayan Reddy :—Sir, the main grievance is that more than 50% of this cess is being taken into the general revenues In Maharashtra additional as well as previous cess is spent entirely on sugar cane area development. Here more than half is being allocated towards general revenue, and the other half is left to P.W.D. Zilla Parishad, etc. The question of more than 50%, that is being taken in general revenue, has to be examined.

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి :—అధ్యక్ష మహాశయా, షుగర్ కేన్ ఏరియాకు సంబంధించినంతవరకు ఇప్పుడే మనవిచేసాను. వారు వసూలుచేస్తున్న మొత్తంలో ఐదవ వంతు మాత్రమే ఆర్ అండ్ బి వారికి ఇస్తున్నారు. వారు మెయిన్‌టెయిన్ చేయవలసిన రోడ్లు డిస్టెన్స్ ఎక్కువగా ఉంటున్న కారణంచేత సరైన స్థితిలో ఉంచడం లేదు. దానిని గురించి ఆలోచనచేసి చేయగలిగింది చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలోనే చాలమంది గౌరవసభ్యులు జిల్లా పరిషత్తుల ఆధ్వర్యం క్రింద ఉన్న రోడ్లును రోడ్స్ అండ్ బిల్డింగ్స్ వారు స్వాధీనం చేసుకుని సరియైన స్థితిలో ఉంచాలని సూచించారు. కాని మీకు యిచ్చిన నివేదికలో చూసి ఉంటారు 1970 సంవత్సరంలో 500 మైళ్ళ రోడ్లు జిల్లాపరిషత్తుల నుంచి రోడ్స్ అండ్ బిల్డింగ్స్ వారు స్వాధీనం చేసుకున్నారు. కాని కొన్ని కారణాలచేత కొన్ని జిల్లా పరిషత్తులు మార్పును గురించి కావలసిన తీర్మానం చేయని కారణంచేత వాటికి యింకా పనులు ప్రారంభించడానికి వీలులేని స్థితిలో ఉన్నాయి. పోతే ఈ జిల్లా పరిషత్తు రోడ్లు ఇప్పుడు నేషనల్ హైవేస్ రోడ్లులో మైలు ఒక్కింటికి దాదాపు యావరేజిపైన 500 రూపాయలు మెయింటినెన్సుకు ఖర్చు పెడుతున్నారు. స్టేటు రోడ్లుకు సంబంధించినంతవరకు

మైలుకు యావరేజిపైన 4 వేల రూపాయల చిల్లర ఖర్చు పెడుతున్నారు. ఆ విధముగా జిల్లా పరిషత్తు రోడ్సు స్వాధీనం చేసుకున్నప్పుడు కొన్నివేల మైళ్ళు తీసుకోవలసి వస్తుంది. కాబట్టి ఈ లెక్క ప్రకారం చూచుకుంటే కొన్ని కోట్ల రూపాయలు కావలసి వస్తుంది. ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితులలో ఈ రోడ్సు స్వాధీనం చేసుకుంటే ఈ రోడ్సు సరియైన స్థితిలో ఉంచడానికి కావలసినటువంటి ఆర్థిక స్తోమత లేదు కాబట్టి వాటన్నిటికి గౌరవసభ్యులు ఏవయితే సలహాలు సూచనలు చేసినారో వాటిని నిరాకరించవలసిన పరిస్థితులున్నాయి.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :— జిల్లా పరిషత్తు రోడ్సు తీసుకోకపోతే అవి యిప్పటికే అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— కాని యిప్పుడున్న పరిస్థితులలో వారి ఆర్థిక స్తోమతను బట్టి రోడ్సు సరియైన స్థితిలో ఉంచే పరిస్థితి లేని కారణంచేత మెయింటెయిన్ చేయడం లేదు కాబట్టి అవన్నీ రాష్ట్రం మొత్తంమీద యూనిఫారం పాలసీగా ప్రభుత్వం ఏదయినా నిర్ణయించుకుని రోడ్సు అన్నీ కూడా ఒకటే అధ్వర్యం క్రింద ప్రభుత్వ అధ్వర్యం క్రింద ఉండాలంటే అది వేరే విషయం. కాని యిప్పటి పరిస్థితులలో అది సాధ్యం కాదని మాత్రమే మనవిచేసుకుంటున్నాను. కొంతకాలం వరకు కూడా జిల్లా పరిషత్తువారు వారి ఆర్థిక స్తోమతును బట్టి ఎంతవరకు వీలుంటుందో అంతవరకు మెయింటెయిన్ చేసుకోవడం మంచిది. రోడ్సు అండ్ బిల్డింగ్స్ స్వాధీనం చేసుకుంటే మాత్రం మిగతా రోడ్సు మాదిరి మైలు ఒక్కంటికి దాదాపు 4 వేల రూపాయలు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉంటుంది. అది సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా సరే ప్రత్యేక అవసరం ఉంటే రెండు మూడు మైళ్ల లింకు రోడ్సు ఉంటే ఎక్కువ ఖర్చు కాదు. కాబట్టి అటువంటివి తప్పకుండా ఆలోచించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

శ్రీ డి. వెంకటేశం :— జిల్లా పరిషత్తులకు ఆర్థిక స్తోమతు లేదు. 20 నయాపైసలు గ్రాంటు యిస్తున్నారు. అది చాలదు. తగినంత స్టేటు గ్రాంటు యిచ్చి రోడ్సును మెయింటెయిన్ చేయడానికి ఆర్థిక సహాయం చేస్తారా? Why can't the Government have all the roads under its control?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— ఇప్పుడు నేను అదే మనవిచేశాను. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి అది సాధ్యం కాదు అని మనవిచేశాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— దాదాపు 20-30 మైళ్ళు ఆర్ అండ్ బి క్రింద రోడ్సు ఉండి మధ్య రెండు మూడు మైళ్ళు జిల్లాపరిషత్తు క్రింద ఉంటే అటూ యిటూ బాగుండి మధ్యలో గోతులుంటాయి. అందుచేత అటువంటివి బాగు చేయిస్తారా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— లింకు రోడ్సు రెండు మూడు మైళ్ళు పది మైళ్ళు లోపు ఉంటే ఆలోచన చేస్తాం. 20-30 మైళ్ళు తీసుకోవాలంటే ప్రతి జిల్లాలోను జిల్లాపరిషత్తు రోడ్సు తీసుకోవాలంటే వందల మైళ్ళు ఉన్నాయి. అవన్నీ స్వాధీనం చేసుకుని మెయింటెయిన్ చేయడం సాధ్యం అయేపని కాదు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—కృష్ణ మీద వాడపల్లి పొందుమల రోడ్డు బ్రిడ్జి కడితే మదరాసు హైదరాబాదు మార్గంలో 50 మైళ్లు కలిసి వస్తుందని నేను మనవిచేశాను. దాని గురించి చెప్పాలి.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—తప్పకుండా ఆలోచన చేస్తాను.

శ్రీ సిహెచ్. పరశురాం నాయుడు :—తోటపల్లి బ్రిడ్జి గురించి చెప్పడానికి ఎందుకు తప్పించుకుంటున్నారు. భోగట్టా లేదని చెబితే మెమోరాండం అయినా యిచ్చివుంటాను.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—సీతారామయ్యగారు పాపాగ్ని నదిపైన వంతెన గురించి ప్రశ్న పంపించారు. అది ఆన్సరు చేయవలసిన రోజున వారు యిక్కడ ఉండలేదు. ఇదివరకు అది సంజీవరెడ్డిగారి హయాంలో 2 లక్షల ఖర్చుతో నిర్మించడానికి అనుకున్నది. అప్పటిలో రెండు లక్షల రూపాయలతో నిర్మించి ఉంటే సరిపోయేది ఇప్పుడు 20 లక్షలకు ఆ ప్రాజెక్టు ఎస్టిమేటు పెరిగింది. కాబట్టి ఆర్థిక పరిస్థితులనుబట్టి ఎంతవరకు వీలుంటుందో అంతవరకు చేస్తాము.

శ్రీ సి. హెచ్. పరశురాం నాయుడు :—తోటపల్లి బ్రిడ్జి గురించి........

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—వారి విషయం అయిపోయింది. ఇప్పుడు రహమాన్‌గారు, హసన్‌గారు ఇటీవల అచ్యుతరామయ్యగారికి అడ్మినిస్ట్రేషన్ పవర్సు యిచ్చారు. అది కేవలం ముఖ్యమంత్రిగారి సన్-యిన్-లా కు సహాయం చేయాలనే అభిప్రాయంతోనని ఆరోపణ చేశారు. నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదు కాని అచ్యుతరామయ్యగారికి పవర్సు యిచ్చి 7 మాసములు అయినది. ఈ కాంట్రాక్టు డిస్పోజు అయి 2 మాసములు కాలేదు. కాబట్టి దానికి దీనికి పేర్లపండుగకు గోకులాష్టమికి ఏమీ సంబంధం అన్నట్లు ఏమీ సంబంధం లేదు. మిగతా విషయాలు పరిపాలనకు సంబంధించినవి దాని గురించి చెప్పదలచుకోలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—తోటపల్లి గురించి పరశురాం నాయుడుగారు అడిగిన దానికి చెప్పలేదు.

శ్రీ సి. హెచ్ పరశురాం నాయుడు :—తోటపల్లి గురించి చెప్పండి.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ఆఖరులో చెబుతాను. శ్రీమతి మంగతాయారమ్మ గారు కొల్లేరు గురించి అక్కడ రోడ్సు సరియైన స్థితిలో లేవని చెప్పారు, ఆ రోడ్సును ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకుని సరియైన స్థితిలో ఉంచడం మంచిదని చెప్పారు. ఇప్పుడు సాధ్యం అమే పని కాదని మనవి చేస్తున్నాను. ట్రయిబల్ ఏరియాస్‌లో కొన్ని స్కీమ్సు తయారు చేశారు, ఎస్టిమేట్సు తయారు చేశారు. ఇంకా పని పూర్తి చేయలేదని కొంతమంది సభ్యులు ప్రసంగించారు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు తెలంగాణా రీజయనల్ కమిటీవారు ఈ పనులన్నీ నిలుపుదల చేయవలసినదని ఒక నిర్ణయం తీసుకున్నారు కాబట్టి ఆ నిర్ణయాన్నిబట్టి నిలుపుదల చేయవలసి వచ్చింది. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు కొన్ని పనులు

చేపట్టడం జరుగుతున్నది. సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని మనవి చేసుకుంటున్నాను. శ్రీ రంగదాసుగారు మాట్లాడుతూ వారి నియోజకవర్గంలో 45 మైళ్ళ రోడ్డు మాత్రమే ఉందని కోల్లాపురం యాపర్ల 20 మైళ్ళ రోడ్డు చాలా హీన స్థితిలో ఉందని యిటీవల మెమోరాండం యిచ్చారు. వెంటనే చర్య తీసుకుని ఒక ఎస్టిమేటు తయారు చేసి పని ప్రారంభించాలని చెప్పాను. త్వరలో ఆ పని పూర్తి చేయిస్తానని మనవి చేస్తున్నాను. రామచంద్రరావుగారు మాట్లాడుతూ మంజీరా వాటర్ సప్లయి స్కీము మొదటి ఫేజ్ పూర్తి చేసిన తరువాత దాదాపు 25 వేల ఎకరాల మాగాణి భూమికి నీటిపారుదల వసతి లేకుండా పోయినందువల్ల రైతులు చాల యిబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎంతవరకు నిజమో నాకు తెలియదు. సెకండ్ ఫేజుకి సంబంధించినంతవరకు టెండర్సు కాల్ ఫర్ చేసి పయనీరింగ్ కంపెనీకి యివ్వడము జరిగింది. 10 కోట్లకు సంబంధించిన విషయము. ఈ సంవత్సరం 2 కోట్లు కేటాయించాము. పని ప్రారంభించారు. దీనికి కొంత ఫారిన్ ఎక్స్ఛేంజి అవసరము, దానికోసము వెయిట్ చేస్తున్నాము అది వచ్చిన తరువాత ఈ పని చురుకుగా సాగుతుందని మనవి చేస్తున్నాను. రెండున్నర లక్షలు ఖర్చు పెట్టి కాజ్‌వే నిర్మిస్తే పని పూర్తి అయిన 3 మాసాలకే కొట్టుకొని పోయిందని సోమశేఖర్‌గారు అంటున్నారు. విపరీతమైన ఫ్లడ్స్ రావడమువల్ల కొట్టుకుపోయి వుందేమో తెలియదు కాని అనంతపురం జిల్లాలో వర్షపాతమే తక్కువ. ఏమి డిఫెక్టు వున్నదో తెలియదు. వసంత నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ నందిగామ తాలూకాలో రవాణా సౌకర్యాలు లేవని, రోడ్ బ్రిడ్జెస్ లేవని చెప్పారు. ఈ విషయము గురించి కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము. 30 లక్షలతో కూడిన స్కీము. వారు శాంక్షను చేస్తే త్వరలోనే ప్రారంభిస్తామని మనవి చేస్తున్నాను. మార్కాపురం—మర్రివేముల రోడ్ జిల్లా పరిషత్తు క్రింద వుంది. దానిని గురించి ఆలోచన చేయాలని నాసర్‌బేగ్‌గారు చెప్పారు. తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, మన రాష్ట్రములో పి. డబ్ల్యు. డి. రోడ్స్ తక్కువగా వున్నవి. మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో ఎక్కువగా వున్నవి. ఇక్కడ తక్కువగా వుండడమువల్ల కంట్రాక్టర్సు రావడము లేదని మంత్రిగారు రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్షులుగా వున్నప్పుడు వారి దృష్టికి తీసుకువస్తే వారు ఇంజనీర్లతో విచారించారు, ఫైనాన్స్ డిపార్టుమెంటు అడ్డు వస్తోంది. దానివల్ల యివ్వలేకపోతున్నట్లు చెప్పారు. దానిని వారు మంత్రిగా అయిన తరువాత సాల్వ్ చేశారా ? ప్రతి ఎస్టిమేటు మీద 30 పెర్సెంటు ఎబవ్ రేట్స్ పైన యిచ్చే దానిని మానుకొంటారా ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ఇవి 10 సంవత్సరాల క్రితము నిర్ణయించిన రేట్స్ వాటిని సవరించవలసిన అవసరము ఎంతైనా వుంది. ప్రభుత్వము ఆలోచిస్తున్నది. త్వరలోనే ఒక నిర్ణయమును తీసుకోబోతున్నామని మనవి చేస్తున్నాను. గౌరవ

సభ్యులు చాల విషయాలు చెప్పారు. నోట్ చేసుకొన్నాను. ఎంతవరకు వీలవుంతే అంతవరకు చేస్తామని మనవిచేస్తూ ఈ పద్దులన్నీ ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 15,02,700 for Mines and Archaeology etc by Rs. 100

To discuss the Government's failure to undertake a comprehensive survey of Mineral resources of the State.

To reduce the allotment of Rs. 51,02,700 for Mines and Archaelogy etc, by Rs. 100

To discuss the present state of affairs prevailing in the Salarjung Museum.

The cut motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works by Rs. 100

To criticise the bad condition of roads, the delay in drainage works.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

To criticise the failure of the Government in harvesting available resources to increase the power potential of the State.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

రెండవ హైలెవెల్ రోడ్డు బ్రిడ్జియొక్క ఒక స్పేన్‌కి సరిపడే మెటీరియల్ కలకత్తాకు తరలించి పనిని ఆపుదల చేసినందుకు--

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

నల్గొండ జిల్లా దేవరకొండ పెంది రోడ్డు మైనంపల్లి వాగుపై రోడ్డు బ్రిడ్జి నిర్మించనందుకు నిరసనగా--

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

నల్గొండ జిల్లాలోని (1) నల్గొండ-టు-దేవరకొండ (2) దేవరకొండ-టు-డెండి రోడ్డు (3) దేవరకొండ-టు-మహాబూబ్‌నగర్ రోడ్డుపై తారు రోడ్డు చేయనందుకు నిరసనగా--

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

For not taking proposed repairs for Vijayawada Central Fund Road by the R&B Department.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

To criticise the Government for not keeping roads in good repair.

To reduce the allotment of Rs. 19,59,74,000 for Public Works Department by Rs. 100

To discuss (1) the present policy of Government in letting out contracts (2) the quality of work.

To reduce the allotment of Rs. 3,46,49,000 for Capital outlay on Improvement of Public Health by Rs. 100

To criticise the failure of the Government in providing drinking water facilities to villages and towns

Mr. Speaker:—Cut motions were negatived.

Mr. Speaker:—The question is:

1. "That the Government be granted a sum not exceeding Rs. 51,02,700 under Demand No. XVI-Mines & Archaeology, etc."

2. "That the Government be granted a sum not exceeding Rs. 66,100 under Demand No. XXVII-Other Miscellaneous Social and Development Organisations".

3. "That the Government be granted a sum not exceeding Rs. 19,59,74,000 under Demand No. XXXIII-Public Works".

4. "That the Government be granted a sum not exceeding Rs.3,46,49,000 under Demand No. HLV-Capital Outlay on Improment of Public Health".

5. "That the Government be granted a sum not exceeding Rs. 5,48,46,900 under Demand No. II-Capital Out lay on Public Works".

The Motions were adopted, and the Grants made.

Mr. Speaker.

The House stands adjourned till 8-30 a. m. on the 27th day of July 1972.

(The House then adjourned till Half-past Eight of the Clock on Thursday the 27th July 1972).

డిమాండు నెం. XXVII–ఇతర వివిధ సాంఘిక, అభివృద్ధి సంస్థలు

ఇతర వివిధ సాంఘిక, అభివృద్ధి సంస్థలకోసం రూ. 88,66,100 బడ్జెటు డిమాండును ప్రతిపాదించే అవకాశం లభించినందుకు నేనెంతో సంతోషిస్తున్నాను. గణాంక వివరాలు, ప్రాచీన వ్రాతప్రతుల పరిరక్షణ, అనువాదాలకు సంబంధించి 1971–72 లో జరిపిన ముఖ్యమైన కార్యకలాపాలను గురించి సంగ్రహంగా తెలియజేస్తాను. 1972-73 లో చేపట్టబోయే కార్యకలాపాలగురించి కూడ స్థూలంగా వివరిస్తాను.

(ఎ) గణాంక వివరాలు

దేశంలో ప్రణాళిక బద్ధమైన ప్రగతి కార్యక్రమాలు ప్రారంభించినప్పటినుండి ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధ అంశాలపై తగినన్ని విశ్వసనీయమైన గణాంక వివరాలు సేకరించే ఆవశ్యకత ఇతోధికంగా గుర్తించబడుతున్నది. ఈ ఆవశ్యకత దృష్ట్యా ప్రణాళిక రచన, విధాన నిర్ణయ కార్యాలనిమిత్తం అవసరమైన ప్రాతిపదిక గణాంక వివరాలను సమకూర్చే ఉద్దేశంతో వివిధ స్థాయిలలో గణాంక యంత్రాంగాన్ని పటిష్ఠం చేయడానికీ, వాటి కార్యకలాపాలను వైవిధ్యపరచడానికి భారతప్రభుత్వ గణాంక సంస్థలు, రాష్ట్ర గణాంకశాఖలు పెక్కు చర్యలు గైకొన్నాయి. మన రాష్ట్రంలో ప్రతిబ్లాకుయందు ప్రోగ్రెస్ అసిస్టెంటును, ప్రతి తాలూకాలో స్టాటిస్టికల్ అసిస్టెంటును, ప్రతి జిల్లాలో తగు సిబ్బందితో జిల్లా గణాంక అధికారిని నియమించడంద్వారాను, గణాంకశాఖ ప్రధాన కార్యస్థానంలో పర్యవేక్షక వ్యవస్థను తగు రీతిగా పునర్వ్యవస్థీకరించడం ద్వారాను గణాంక యంత్రాంగం పటిష్ఠం చేయబడింది. అర్థ గణాంకశాఖ ప్రస్తుతం జాతీయ సాంఘిక-ఆర్థిక సర్వేల ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాలయందలి వాడకందారు వ్యయంపై, ఉద్యోగ వసతిపై గణాంక వివరాలనూ, వాస్తవిక దృష్టితో కూడిన పంట అంచనాల సర్వేద్వారా ప్రధాన పైరులన్నిటియొక్క పంట దిగుబడి అంచనాలనూ, ప్రధాన మార్కెట్లన్నిటి నుండి జిల్లా కేంద్ర పట్టణాలనుండి పెక్కు వ్యవసాయ, వ్యవసాయేతర సరకుల టోకు, చిల్లర ధర వివరాలనూ, పారిశ్రామిక ఉత్పత్తి మొదలైన వాటిపై గణాంక వివరాలను సేకరించే పనినీ, వివిధ పరిపాలనాశాఖలనుండి అందిన గణాంక వివరాలను విశ్లేషించి, ప్రచురించే పనిని నిర్వహిస్తున్నది. అధిక దిగుబడి నిచ్చే రకాల కార్యక్రమంపై మదింపు సర్వేలు, క్షేత్ర విషయాల సర్వేలుకూడ ఈ శాఖ నిర్వహిస్తున్నది. ఆర్థిక వ్యవస్థ సమగ్ర స్వరూపాన్ని సూచించే నిమిత్తం శాఖ ప్రతి సంవత్సరం రాష్ట్ర ఆదాయ అంచనాలను సంకలనం చేస్తుంది. శాఖ కార్య కలాపాలను పటిష్ఠపరిచి వాటికి వైవిధ్యం చేకూర్చే నిమిత్తం, గణాంక వివరాల సేకరణ పరిస్థితిని మెరుగుపరచే నిమిత్తం కొన్ని పథకాలు తొలి ప్రణాళికలలో ప్రారంభించబడ్డాయి. అవి ఇప్పుడు కొనసాగుతున్నాయి. కాగా వంపకపు వ్యాపారం గ్రామీణ ఋణాల సర్వే, పెట్టుబడి సర్వేవంటి కొన్ని కొత్త పథకాలు, రాష్ట్రంలోని సాగు కమతాలపై సమాచారం సమకూర్చే ప్రపంచ వ్యవసాయ లెక్కల కేంద్ర ప్రతిపాదిత పథకం 4 వ పంచవర్ష ప్రణాళికాకాలంలో మొదటిసారిగా చేపట్టబడ్డాయి. 1972–73 లో బడ్జెటులో చేర్చిన పథకాల వివరాల గురించి స్థూలంగా దిగువ తెలియజేస్తాను.

అర్థ గణాంకశాఖకు సంబంధించిన గంజాక పథకాలను అమలుపరచే నిమిత్తం 1972-73 లో రూ. 62.59 లక్షల మొత్తం కేటాయించబడింది. అందులో రూ. 42.98 లక్షల మొత్తం ఈ శాఖయొక్క ప్రణాళికేతర పథకాలకోసం, రూ. 2.88 లక్షల మొత్తం రాష్ట్ర ప్రణాళిక పథకాలకోసం ఉద్దేశించబడింది. మిగతా రూ. 16.73 లక్షల మొత్తం కేంద్ర ప్రతిపాదిత పథకాలకోసం ఉద్దేశించబడింది. కేంద్ర ప్రతిపాదిత పథకాలకయ్యే వ్యయాన్ని భారతప్రభుత్వం భరిస్తుంది. శాఖయొక్క ముఖ్యమైన పథకాలను గురించి ఈ క్రింద సంగ్రహంగా తెలియజేయబడింది.

I. ప్రణాళికేతర పథకాలు

1. సి. అర్థగణాంకశాఖ :

ఈ పద్దుక్రింద కేటాయింపు చేసిన మొత్తం వ్యవసాయం (ఆహార, ఆహారేతర పంటల సాగు ప్రాంతం, దిగుబడి, వర్షపాతం, ఋతు పరిస్థితులు, వ్యవసాయ వేతనాలు మున్నగునవి). సమాజాభివృద్ధి బ్లాకులు, పరిశ్రమలు, కార్మిక విషయాలు, టోకు చిల్లర ధరలు మొదలైనవాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, సంకలనం చేసి విశ్లేషణ చేసేపని నిర్వర్తించే అర్థగణాంక శాఖ ప్రధాన కార్యస్థానపు శాశ్వతసిబ్బందికయ్యేవ్యయంకోసంఉద్దేశించబడింది. శాశ్వతసిబ్బందిప్రధాన ఆహార పైరులపై పంట అంచనా సర్వేలు జరపడం, వార్షిక ఋతువుల పంటల నివేదిక గణాంక వివరాల పుస్తకం, గణాంక వివరాల సంగ్రహం మొదలైనవాటిని తయారు చేయటంవంటి పనులనుకూడ నిర్వహిస్తుంది.

2. ఇ. సాంఘిక, ఆర్థిక సర్వే :

సాంఘిక-ఆర్థిక సర్వే యూనిటు రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ శాఖయందు ఏర్పాటు చేయబడింది. భారతప్రభుత్వ జాతీయమాదిరి సర్వే సహకారంతో వివిధ దఫాలలో ఆదాయ వ్యయాలు, ఉద్యోగవసతి మొదలైనవాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించే పనిని ఈ యూనిటు నిర్వహిస్తున్నది. ఈ పథకానికి అయ్యే ఆవృత్త వ్యయంలో 50 శాతాన్ని జాతీయ మాదిరి సర్వేవారు భరిస్తారు. 1972-73లో జరిగే 27 వ దఫా జాతీయ మాదిరి సర్వే పనిలో ఈ శాఖ పాల్గొంటుంది. ఈ పద్దుక్రింద కేటాయించిన మొత్తం సాంఘిక-ఆర్థిక సర్వే పనిలో నిమగ్నమైన ప్రధాన కార్యస్థానపు సిబ్బంది, క్షేత్ర సిబ్బందికి అయ్యే ఖర్చును భరించడానికి అవసరమవుతుంది.

3. ఎఫ్. జిల్లా గణాంక సంస్థలు :

ప్రతి జిల్లాలో ఒక జిల్లా గణాంకసంస్థ చొప్పున 2వ పంచవర్ష ప్రణాళికలో దశలవారీ కార్యక్రమంక్రింద జిల్లా గణాంకసంస్థలు ఏర్పాటుచేయబడ్డాయి. ఈ పథకం క్రింద నియమించబడిన సిబ్బంది ప్రాథమికనివేదన సంస్థలనుండి వివిధరంగాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, సంకలనం చేస్తుంది. అంతేకాక జిల్లానుండి పంపవలసిన నియతకాలిక నివేదికలను త్వరితంగా తయారుచేసి పంపేపనిని చూస్తుంది సాంఘిక-ఆర్థిక సర్వే యూనిట్‌క్రింద పనిచేస్తున్న క్షేత్ర సిబ్బంది, తాలూకా

స్టాటిస్టికల్ అసిస్టెంట్లు, ప్రోగ్రెస్ అసిస్టెంట్లు మొదలైన గణాంక సిబ్బంది పనినికూడ ఈ పథకం క్రింది సిబ్బంది పర్యవేక్షిస్తుంది. వారు నివేదించిన సమాచారాన్ని అక్కడికక్కడే తనిఖీ చేస్తుంది.

4 జి. వ్యవసాయ గణాంక వివరాల మెరుగుదలనిమిత్తం ఏకీకృత పథకం :

ఈ పథకంక్రింద రాష్ట్రమందలి 195 తాలూకాలలో ప్రతి తాలూకాయందును ఒక స్టాటిస్టికల్ అసిస్టెంటును నియమించడం జరుగుతుంది. వీరు తహసీల్దారు పరిపాలనా నియంత్రణక్రింద పనిచేయవలసి వుంటుంది. తహసీల్దారు శాఖకు వారం వారం అందజేయవలసిన ఋతు నివేదికలు, పంట నివేదికలు సాగైన విస్తీర్ణం పంటల దిగుబడియొక్క భవిష్యత్సూచన నివేదికలు. నీటిపారుదల, ధరలు, వేతనాలు మొదలైనటువంటి వివిధ నియతకాలిక నివేదికలు తయారుచేయడంలో తాలూకా స్టాటిస్టికల్ అసిస్టెంటు తహసీల్దారుకు తోడ్పడతారు. వరి, జొన్న, మొక్కజొన్న, నూనెగింజలు మొదలైన కొన్ని ప్రధాన పంటల విషయంలో పంటకోత ప్రయోగాలను కూడా ఆయన నిర్వహిస్తారు. ఎకరం ఒకటికి సగటు దిగుబడిని అంచనావేయడానికి ఇవి ఉపయోగపడతాయి. పట్వారి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు మున్నగు ప్రాథమిక నివేదికదార్లు అందజేసిన వివరాలగురించి ఆయన అక్కడికక్కడే తనిఖీ చేస్తారు.

5. హెచ్. ఆహారేతర పంటలను గురించిన పంట అంచనా సర్వేలు :

నూనెగింజలు, ప్రత్తి, చెరకు మున్నగు ముఖ్యమైన ఆహారేతర పంటల విషయంలో ఇంతకుపూర్వం చూపుడుమీద ఆధారపడి ఉత్పత్తి ఎంతో అంచనావేస్తూ ఉండేవారు. అందువల్ల యీ అంచనాలో తేడా ఎంతఉంటుందో కూడ మనం తెలుసుకోజాలం. ఉత్పత్తిని సరిగా అంచనావేసేటట్లు చూడడంకోసం పైరుకోత ప్రయోగాల ద్వారా ఉత్పత్తిని శాస్త్రీయపద్ధతుల్లో అంచనాకట్టడం జరుగుతున్నది. నూనెగింజలు, ప్రత్తి, పొగాకు చెరకువంటి ప్రధానమైన వాణిజ్య పంటల విషయంలో 2వ పంచవర్ష ప్రణాళికా కాలంనుంచి ఈ విధానం అనుసరించబడుతున్నది. 1972-73 లో రాష్ట్రంలో పైపంటల విషయంలో మొత్తంమీద 4,580 ప్రయోగాలు జరపడానికి సంకల్పించబడింది. ఈ పథకానికి ఉద్దేశించిన వ్యయం పథకానికి సంబంధించిన సిబ్బంది ఖర్చు, గౌరవ వేతనం, క్షేత్రపు పనికి చెల్లించవలసిన శ్రామిక చార్జీలుమీద వెచ్చించబడుతుంది.

6. ఐ. జాతీయాదాయ నిర్ధారణ విభాగం :

ఏటేటా ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం రాష్ట్రఆదాయంతో తలసరి ఆదాయమెంతో శాఖవారు అంచనాలు రూపొందిస్తున్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అంచనావేయడంలో రాష్ట్ర ఆదాయ అంచనా ప్రధానసూచికగా ఉంటుంది. 1970-71 సంబంధించిన రాష్ట్ర ఆదాయానికి చెందిన తాత్కాలిక అంచనాలు, 1971-72 కి సంబంధించిన సత్వర అంచనాలు 1972-73 లో విడుదల చేయబడుతాయి. 1960-61 నుండి 1969-70 వరకు "రాష్ట్ర ఆదాయఅంచనాలపై పుస్తకం" (సవరించినది) ఒకటి ప్రచురించడానికికూడ సంకల్పించబడింది.

7. ఎం. అధికారిక గణాంకాలు, కార్మిక వర్గ గణాంకాలు, ఆర్థిక పరిశోధన విభాగాలను నెలకొల్పడం :

వివిధ ప్రభుత్వ శాఖలలో పరిపాలనా సందర్భంగా లభ్యమయ్యే అధికారిక గణాంకాలను సేకరించి సంకలన పరచడంకోసం 3వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ మూడు విభాగాలు నెలకొల్పబడ్డాయి. ఈ వివరాలను గణాంకాల పుస్తకంవంటి కాలిక ప్రచురణలు, ఆంధ్రప్రదేశ్ గణాంకాల వార్షిక సంగ్రహం మున్నగునవి వాటిలో పొందుపరుస్తున్నారు. శాఖ ప్రచురించే త్రైమాసిక బులెటన్‌లో ప్రచురించడానికై విశ్లేషణా పూర్వక నివేదికలను ఈ విభాగాలు తయారుచేస్తాయి.

8. ఎన్. జాతీయ మాదిరి సర్వేకి సంబంధించిన మూడవ ఉప మాదిరి సర్వేలో రాష్ట్రం పాల్గొనడం :

రాష్ట్ర స్థాయిలో సాంఘిక, ఆర్థికపరిస్థితులకు సంబంధించిన వివరాలను సేకరించడంలో అవసరమయినంత కచ్చితంగా ఉండేటట్లు చూడడంకోసం పూర్తిగా మ్యాచింగు పద్ధతిలో జాతీయ మాదిరి సర్వేలో రాష్ట్రం పాల్గొనేటట్లు చేయడంకోసం ఉద్దేశించిన 3వ పంచవర్ష ప్రణాళికా పథకం ఇది. ఈ పథకంమీద ఏటేటా అయ్యే ఖర్చులో 50 శాతాన్ని జాతీయ మాదిరి సర్వే భరిస్తుంది.

9. పి. ప్రభుత్వ ఆర్థిక విభాగాన్ని నెలకొల్పటానికి సంబంధించిన పథకం :

వనర్ల సేకరణకు దోహదంచేసే అంశాలను పరిశీలించడంకోసం 1966–67లో అర్థగణాంకశాఖలో ప్రభుత్వ ఆర్థిక విభాగం ఒకటి ఏర్పాటుచేయబడింది. ఈ విభాగం చేపట్టవలసిన పరిశీలనాంశాలు ఏమిటో సలహా ఇవ్వడంకోసం ప్రభుత్వం రాష్ట్ర స్థాయి సంఘాన్ని ఒకదాన్ని ఏర్పాటుచేసింది. వివిధ రాష్ట్రాల్లో విధిస్తున్న పన్ను రేట్ల సమాచార సేకరణ, బడ్జెటుకు సంబంధించిన ఆర్థిక, కార్యాత్మక వర్గీకరణ తయారు చేయడం, పన్ను ఎగవేత, ప్రభుత్వ వాణిజ్య సంస్థల నిర్వహణ మొదలైనవాటికి సంబంధించిన కొన్ని పరిశీలనలనుగూడ ఈ విభాగం చేస్తున్నది. 1971–72 లో ఈ విభాగం "1970–71 లో రాష్ట్ర బడ్జెటుకు సంబంధించిన ఆర్థిక, కార్యాత్మక వర్గీకరణ" గురించి ఒక పుస్తకం ఎడుదల చేసింది. "1968 లో ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల తులనాత్మక గణాంకాలు" అనే పుస్తకం గూడా విడుదల చేయబడింది. ఇటీవలి సంవత్సరాలకు సంబంధించి అదే మోస్తరు ప్రచురణలు 1972–73 లో వెలువడుతాయి.

10. అదనపు మ్యాచింగు మాదిరి సర్వే (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా) లో రుణం, పెట్టుబడి వివరాల పరిశీలన :

1971–72 లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తెల్పిన ప్రకారం జాతీయ మాదిరి సర్వేలో ఒక భాగంగా రాష్ట్రంలో 336 గ్రామీణ ప్రాంతాల్లోను, 384 పట్టణ ప్రాంతాల్లోను రుణాలకు పెట్టుబడులకు సంబంధించిన సర్వే చేపట్టబడింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోను జరిగే సర్వేలో కుటుంబాలకు ఉన్న ఆస్తులు, బాధ్యతలు, రుణాలు, పెట్టుబడికి సంబంధించిన వివరాలు సేకరించబడతాయి. 1972 నవంబరు చివరకు ఈ సర్వే పూర్తవుతుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఋణ అవసరాలను అంచనా

వేయడంలో ఈ సర్వే ఫలితాలు ఉపయోగపడతాయి. ఈ పథకం క్రింద నియమించ బడే సిబ్బంది ఖర్చుకోసం 1972–73 లో రూ. 2.62 లక్షలు కేటాయించాలని సంకల్పించబడింది.

II ప్రణాళిక పథకాలు

రాష్ట్ర ప్రణాళిక క్రింద (i) కుటుంబ జీవన స్థితిగతులను సర్వేచేయడం, (ii) పంపిణీ వాణిజ్యాన్ని సర్వే చేయడం (iii) గృహవసతి గణాంకాల సేకరణ, (iv) పశుగణాంక వివరాల సేకరణ మున్నగు నాలుగు పథకాలను అమలుపర్చడం కోసం రూ. 2.88 లక్షలు కేటాయించటానికి సంకల్పించబడింది. పరిశ్రమసంగంలోని శ్రామిక వర్గానికి సంబంధించిన వాడకపు వస్తుధర సూచిని సంకలనం చేసే నిమిత్తం వెయింగ్ డయాగ్రాంను సవరించే ఉద్దేశంతో విశాఖపట్టణం, రాజమండ్రి, ఆదోని, వరంగల్లు, కాగజ్‌నగర్, చక్కెరనగర్‌లలోని పారిశ్రామిక కార్మికులకు సంబంధించిన కుటుంబ జీవన పరిస్థితుల సర్వేలను 1970_71 లోను, 1971–72 లోను జరపడం జరిగింది. ఈ యేడాది సర్వే ఫలితాల పట్టిక తయారు చేసి నివేదిక పూర్తిచేయ బడుతుంది.

పంపిణీ వ్యాపారంపై సర్వే క్రింద ఆంధ్రప్రదేశ్ అమ్మకపు పన్ను చట్టంక్రింద రిజిష్టరైన వ్యాపారులకు చెందిన ఆస్తులు, అప్పులు, ఉద్యోగవసతి లాభాంశం మున్నగు వాటికి సంబంధించిన వివరాలు సేకరించబడుతున్నాయి. 1971_72 లో ఒక ప్రయోగాత్మక సర్వే జరిగింది. 1972_73 లో సవివరమయిన సర్వే చేపట్ట బడుతుంది.

"గృహవసతి గణాంకాల" పథకం క్రింద గృహనిర్మాణ సామగ్రి మార్కెటు రేట్లు, ఆ కార్యకలాపాలలో ఉన్న శ్రామికుల మంజూరీ రేట్లకు సంబంధించిన సమాచారం సేకరించబడుతున్నది. పై సమాచారం కలిగివున్న త్రైమాసిక నివేది కలు క్రమం తప్పకుండా కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ గృహనిర్మాణ సంస్థకు పంపడం జరుగుతున్నది.

1971–72 లో అఖిల భారత కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 11 వ పంచవర్షీయ పశుగణ లెక్కలు సేకరించబడినాయి. 1972–73 లో, జిల్లాలనుండి అందిన వివరాలను సంకలనంచేసి పట్టికలను తయారుచేయడం జరుగుతుంది. పశు గణ లెక్కలకూ, మత్స్య పరిశ్రమలకూ సంబంధించిన రాష్ట్ర నివేదికకు తుదిరూపం ఇవ్వడం జరుగుతుంది.

పై నాలుగు రాష్ట్ర ప్రణాళికా పథకాలే కాకుండ (1) అధిక దిగుబడినిచ్చే రకాల మదింపు సర్వేలను నిర్వహించడంకోసం పథకం ; (2) వ్యవస్థీకృతంకాని రంగంలో లఘు పరిశ్రమల సర్వే నిర్వహించడం కోసం పథకం ; (3) ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రపంచ వ్యవసాయ పరిగణనను నిర్వహించడం కోసం పథకం ; (4)వ్యవ

సాయ గణాంక వివరాలను సకాలంలో నివేదించడం—ఈ నాలుగు కేంద్ర ప్రతిపాదిత పథకాలను అమలు పర్చేందుకుకూడ 1972-73 బడ్జెటులో కేటాయింపు చేయబడింది. అధిక దిగుబడినిచ్చే రకాలను వ్యాపింప చేయడానికి, ఇతర రకాలతో పోల్చి చూచినప్పుడు అధిక దిగుబడినిచ్చే రకాల దిగుబడి మొత్తం మీద ఎంత ఎక్కువ ఉందేది తెలుసుకోవడానికి కూడ అధిక దిగుబడినిచ్చే రకాల పథకం రూపొందించబడింది. 1971-72 లో లఘు పరిశ్రమల పథకం క్రింద పట్టణ ప్రాంతాలలో లఘు పరిశ్రమలకు సంబంధించిన సవివరమైన సర్వే పనిని చేపట్టడం జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో సర్వే ఫలితాల పట్టికను తయారుచేసి, విశ్లేషించి, నివేదికను తయారు చేయడం జరుగుతుంది. ప్రపంచ వ్యవసాయ పరిగణన పథకం క్రింద, 1971-72లో ఆంధ్ర ప్రదేశ్‌లోని సాగు కమతాలన్నింటి విషయంలోను కమతాల సంఖ్య, పరిమాణం, కమతం వారీ భూమి వినియోగం, నీటి పారుదల, పంటల పద్ధతులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం జరిగింది. కమతాల నమూనాలలో నివేదించిన వివరాలను పరిశీలించి, క్రోడీకరించి పంచ్ కార్డులకు బదిలీ చేయడం జరుగుతున్నది. ఈ వివరాల పట్టికను తయారు చేసేపని, ప్రొసెసింగు పనులు కంప్యూటర్ సహాయంతో చేయడం జరుగుతుంది. 1972-73 లో ప్రతిపాదించిన కేటాయింపు, పర్యవేక్షక సిబ్బంది, పంచ్ ఆపరేటర్లు, కోడర్లు, కంప్యూటర్ అద్దె ఛార్జీల ఖర్చును భరించడానికి ఉద్దేశింపబడింది.

రాష్ట్రంలో నీటి పారుదల జరిగే ప్రాంతం, అధిక దిగుబడినిచ్చే పంటల రకాల క్రింద ఉన్న ప్రాంతం వివరాలతోపాటు రాష్ట్రంలో సాగుచేసిన ప్రాంతం వివరాలను, పండించిన ప్రధాన పంట ఉత్పత్తి వివరాలను అందజేయడంలో కాలయాపన జరగకుండ ఉండడం కోసం వ్యవసాయ గణాంకాలను సకాలంలో అందజేసే పథకం రూపొందించబడింది.

ముగింపు

ప్రణాళిక కోసం, విధాన సంబంధమైన కార్యాలకోసం అవసరమయ్యే సమాచారాన్ని మెరుగుపరచేందుకై వెనుకటి ప్రణాళికలలో ప్రారంభించిన పథకాలే కాకుండ గత రెండు మూడేండ్లలో చేపట్టి 1972-73 బడ్జెటులో కొంత కేటాయింపు జరిగిన ప్రధానమైన క్రొత్త పథకాలు కొన్ని ఈ దిగువ తెలియజేయబడ్డాయి :

రాష్ట్ర ప్రణాళిక పథకాలు :

1. పంపిణీ వ్యాపారానికి సంబంధించిన సర్వే.

2. రాష్ట్రంలోని ఆరు పారిశ్రామిక కేంద్రాలలో పారిశ్రామిక కార్మికుల తరగతి యందు కుటుంబ జీవనానికి సంబంధించిన సర్వేలు.

కేంద్ర ప్రతిపాదిత పథకాలు :

1. గ్రామీణ రుణం, పెట్టుబడులకు సంబంధించిన సర్వే.
2. వ్యవసాయ గణాంకాలను సకాలంలో నివేదించడం కోసం పథకం.
3. లఘు పరిశ్రమల యూనిట్లకు సంబంధించిన సర్వే.
4. ప్రపంచ వ్యవసాయ గణన.

వ్యవసాయ గణాంక వివరాలను సకాలంలో నివేదించే పథకం మూలంగా ప్రధాన పంటలు పండించే ప్రాంతానికి, ఉత్పత్తికి సంబంధించిన అంచనాలను సకాలంలో తయారు చేయడానికి వీలవుతుంది. ఇది ఉత్పత్తి, సేకరణ విధానాలను రూపొందించడానికి ఉపకరిస్తుంది. కాగా ఇతర పథకాలన్నీ, ప్రణాళిక, విధానాలను నిర్ణయించే కార్యాల కోసం అవసరమైన ముఖ్య సమాచారాన్ని సమకూర్చడానికి రూపొందించబడినాయి. రాష్ట్రంలోని సాగు కమతాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేసే ప్రపంచ వ్యవసాయ గణన భూసంస్కరణా విధానాలను, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను కూడ రూపొందించడంలో ఉపకరిస్తుంది.

(బి) పురాతన వ్రాతప్రతుల పరిరక్షణ, అనువాదం

రాష్ట్రానికి చెందిన పరిపాలనాత్మక, చరిత్రాత్మక రికార్డులను రాష్ట్ర అభిలేఖల శాఖలో పదిలపరుస్తారు. అరుదైన పురాతనమైన వ్రాత ప్రతుల ప్రచురణ ఈ శాఖ కార్యకలాపాల్లో చేరి ఉన్నది. ఇది ప్రాచీన రికార్డుల నుండి పూర్వ వారసత్వ సంపదను వెలుగులోకి తీసుకురావడంలో పరిశోధకులకు తోడ్పడుతుంది. వివిధ అంశాలపై పరిశోధన నిమిత్తం ఈ శాఖ ఫెలోషిప్పులను ఇస్తుంది. రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల సహకారంతో, పరిపాలన సంబంధమైన అంశాలపై పరిశోధన నిమిత్తం ప్రతి ఏటా మూడు పూర్తికాలిక, మూడు అంశకాలిక ఫెలోషిప్పులను ఇవ్వాలని నిర్ణయించబడింది. పరిరక్షణ విభాగంలో బాగుసేత, బైండింగు విభాగం, అట్ట పెట్టెల తయారీ విభాగం, ఫోటోగ్రాఫిక్ విభాగాలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర అభిలేఖ కార్యాలయానికి తిరుపతిలో ఒక ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రస్తుత సంవత్సరము ప్రారంభించడం జరుగుతుంది. 1968 లో నెలకొల్పబడిన ప్రాచ్య వ్రాత ప్రతుల గ్రంథాలయం, పరిశోధనా సంస్థ మొత్తం రాష్ట్రంలో అరుదైన అమూల్యమైన వ్రాతప్రతులను సేకరించి వాటిని పరిశోధకులకు లభింపచేస్తున్నది. ఇది పెక్కు ప్రాచీన ప్రతుల, ప్రచురణను కూడ చేపట్టింది. రాష్ట్ర అభిలేఖ కార్యాలయం, ప్రాచ్య వ్రాత ప్రతుల గ్రంథాలయం, పరిశోధనా సంస్థల కోసం ఈ సంవత్సరం ప్రణాళికేతరం క్రింద రూ. 7,54,700 మొత్తం, ప్రణాళిక క్రింద రూ. 2,40,000 మొత్తం కేటాయించబడింది.

DEMAND NO. XXVII—OTHER MISCELLANEOUS SOCIAL AND DEVELOPMENTAL ORGANISATIONS

It is my privilege to move the Budget Demand of Rs. 88,66,100 for Other Miscellaneous Social and Developmental Organisations. A brief resume of some of the important activities on Statistics and Preservation and Translation of Ancient Manuscripts covered by the demand for the year 1971-72 and a broad outline of the course of action proposed for the year 1972-73 are given below :

(*a*) STATISTICS

Since the initiation of planned development in the country, the need for adequate and reliable statistics on the different aspects of the economy was being increasingly felt. With a view to meet this situation, several steps have been taken both by the Statistical Organisations of the Government of India as well as the State Statistical Departments to strengthen the statistical machinery at various levels and to diversify their activities with a view to provide basic statistics required for planning and policy purposes. In our State, the statistical machinery has been strengthened by the appointment of a Progress Assistant in each block, a Statistical Assistant in each taluk and a District Statistical Officer with supporting staff in each district and strengthening suitably the supervisory organisation in the headquarters of the Bureau. The Bureau of Economics and Statistics now collects statistics on consumer expenditure and employment in rural and urban areas through the annual socio-economic surveys, estimates of crop yields of all principal crops through objective crop estimation surveys, wholesale and retail prices of a large number of Agricultural and non-agricultural commodities from all the principal markets and district headquarters towns, statistics on industrial production etc., and processing and publishing a variety of other statistics collected from various administrative departments. The Bureau is also conducting assessment surveys and agronomic surveys on the High Yielding Varieties programme. The Bureau compiles the estimates of State income annually with a view to provide an indicator of the over-all performance of the economy. Some of the schemes for strengthening and diversification of the activities of Bureau and the improvement of the statistical base were initiated in the earlier plans

and are now continued while some new schemes have been taken up for the first time in the fourth plan period such as those of survey on distributive trade, rural debt and investment survey and the centrally sponsored scheme of World Agricultural Census which provides information on the operational holdings in the State. The following paragraphs broadly discuss the details of the schemes included in the Budget for 1972-73.

A sum of Rs. 62.59 lakhs has been proposed in the Budget for 1972-73 for the implementation of the Statistical Schemes relating to the Bureau of Economics and Statistics. Of this, a sum of Rs. 42.98 lakhs pertains to the Non-Plan Schemes of the Bureau, while Rs. 2.88 lakhs pertain to the State Plan Schemes. The remaining sum of Rs. 16.73 lakhs relates to the Centrally Sponsored Schemes, the expenditure on which is borne by the Government of India. A brief note on the important schemes of the Bureau is given below :

I NON-PLAN SCHEMES

1. C. Bureau of Economics and Statistics :

The provision under the head covers expenditure on permanent Headquarters establishment of the Bureau of Economics and Statistics engaged in the collection, compilation and analysis of data relating to agriculture (area and production of food and non-food crops, rainfall and seasonal conditions, agricultural wages, etc.), Community Development Blocks, industries and labour and wholesale and retail prices etc. The permanent establishment also deals with the conduct of crop estimation surveys on principal food crops preparation of Annual Season and Crop Report, Hand Book of Statistics, Statistical Abstract, etc.

2. E. Socio-Economic Survey :

The Socio-Economic Survey Unit established in the Bureau under the Second Five-Year Plan is engaged in the collection of data on income and expenditure, employment etc., in collaboration with the National Sample Survey Organisation of the Government of India in the various rounds. The National Sample Survey bears 50 per cent of the recurring expenditure on this scheme. The Bureau will be participating in the 27th round of the National Sample Survey during the year 1972-73 and the provision

shown against this head is required to meet the cost of the headquarters and field staff engaged in the Socio-Economic Survey.

3. F. District Statistical Agencies :

During the Second Five-Year Plan period, the District Statistical Agencies were established under a phased programme at the rate of one District Statistical Agency in each district. The staff appointed under this scheme is required to collect the data in various fields from the primary reporting agencies, compile them and expedite the periodical reports due from the district. They also supervise the work of Statistical Staff in the district comprising the field staff working under the Socio-Economic Surveys, the Taluk Statistical Assistants and the Progress Assistants and spot-check the data reported by them.

4. G. Integrated Scheme for the improvement of Agricultural Statistics :

Under this Scheme one Statistical Assistant is posted in each of the 195 taluks of the State to work under the administrative Control of the Tahsildar. The Taluk Statistical Assistant assists the Tahsildar in the preparation of the various periodical reports, such as, the weekly season and crop reports, forecast reports on area and out-turn of crops, irrigation, prices, wages, etc. due from Tahsildar to the Bureau. Further, he conducts the crop cutting experiments on some of the important crops, such as, Paddy, Jowar, Maize, Oilseeds etc. for arriving at the estimates of average yield per acre. He also spot-checks the data reported by the primary agencies like the Patwari and the Revenue Inspectors.

5. H. Crop Estimation Surveys on Non-food Crops :

The production estimates of important non-food crops like oilseeds, cotton, sugarcane, etc., were formerly based on eye estimation subject to an unknown degree of error. In order to ensure accuracy of production estimates, crop cutting experiments are being conducted on scientific lines from the Second Five-Year Plan onwards on important commercial crops like oilseeds, cotton, tobacco and sugarcane. During the year 1972-73, it is proposed to conduct a total of about 4,580 experiments on the above crops in the State and the expenditure shown against the Scheme

is intended to cover the cost of establishment under the Scheme as also the honoraria and labour charges to be paid for the field work.

6. I. National Income Unit :

The Bureau prepares estimates of State Income and per capita income generated in Andhra Pradesh for each of the years. The State Income estimate is an important indicator to assess the growth in the economy of the State. During 1972-73 provisional State Income Estimates for 1970-71 and quick estimates for 1971-72 will be released. It is also proposed to bring out a "Brochure on State Income Estimates" (Revised series) for the years 1960-61 to 1969-70.

7. M. Setting up of Official Statistics, Labour Statistics and Economic Research Wing :

These three units were established during the Third Five-Year Plan period for collection and compilation of Official Statistics available with the various Government Departments as a by-product of administration, disseminating the same through the periodical publications like the Hand Book of Statistics and the Annual Statistical Abstract of Andhra Pradesh, etc., and preparation of analytical reports for publication in the quarterly Bulletin issued by the Bureau.

8. N. State's participation in the Third Sub-sample of the National Sample Survey :

This is also a Third Five-Year Plan Scheme designed to enable the States' participation with the National Sample Survey on a full matching basis so that accurate data on Socio-Economic Characteristics may be obtained with the required degree of accuracy at the State level. The National Sample Survey meets 50 per cent of the recurring expenditure on this scheme.

9. P. Scheme for setting up of a Public Finance Unit :

The Public Finance Unit was established in the Bureau of Economics and Statistics in the year 1966-67 for conducting studies designed to facilitate resources mobilisation. A State level Committee on Public Finance has been constituted by the Government to advise the unit on the type of studies to be taken up by it. The unit is engaged in the collection of information on tax rates in different States, preparation of Economic and Functional classification of

the Budget and also some studies pertaining to tax evasion, working of commercial undertakings of the Government, etc. During 1971-72 the Unit has released a publication on "Economic and Functional Classification of the State Budget for the year 1970-71." A publication on "Comparative Statistics, Andhra Pradesh and other States 1968" was also released. Similar publications for the latest years will be brought out during 1972-73.

10. Debt and Investment Survey in additional matching sample (R. B. I.):

During 1971-72, at the instance of Reserve Bank of India, a survey has been taken up on Debt and Investment as part of National Sample Survey in 336 rural and 384 urban samples in the State. Data regarding assets possessed by the households, liabilities, extent of debt and investment would be collected during the survey both in rural and urban areas. The Survey would be completed by the end of November, 1972. The results of the Survey would be useful in estimating the requirements of credit in rural and urban areas. During 1972-73 an amount of Rs. 2.62 lakhs is proposed to meet the expenditure of the staff employed under the scheme.

II. PLAN SCHEMES

Under the State Plan a provision of Rs. 2.88 lakhs is proposed for the implementation of four Plan Schemes *viz.*, (1) conduct of Family Living Surveys, (2) Survey of Distributive Trade, (3) collection of Housing Statistics and (4) conduct of Live-stock Census. Family Living Surveys have been conducted during 1970-71 and 1971-72 among industrial workers at Visakhapatnam, Rajahmundry, Adoni, Warangal, Kagaznagar and Shakkarnagar with a view to revise the weighting diagram for the compilation of Consumer Price Index Numbers for industrial working class. During the current year, the results of the survey are being tabulated and report will be finalised.

Under Survey on Distributive Trade, data relating to assets and liabilities, employment, profit margin etc., of the traders registered under Andhra Pradesh Sales Tax Act are being collected. During 1971-72, a Pilot Survey has been conducted and during 1972-73, a detailed survey is being taken up.

Under the Scheme "Housing Statistics", data on market rates of building material and rates of wages of labour engaged in construction activity are being collected. Quarterly Reports containing the above data are being

sent to National Building Organisation, Government of India, on a regular basis.

During 1971-72, the 11th Quinquennial Live-stock Census was organised in the State as part of All-India Programme. During 1972-73, the data received from the districts will be compiled and tabulated and the State Report on Live-stock Census and Fisheries finalised.

Apart from the above four State Plan Schemes, provision is also made in the Budget for 1972-73 for the implementation of the four Centrally Sponsored Schemes, namely, (1) the Scheme for conducting Assessment Surveys on High Yielding Varieties, (2) the Scheme for the conduct of a survey of the Small Scale Industries in the un-organised sector, (3) Scheme for the conduct of World Agricultural Census in Andhra Pradesh and (4) Timely Reporting of Agricultural Statistics. The High Yielding Varieties Scheme is designed to throw light on the spread of High Yielding Varieties and also overall yield of High Yielding Varieties as compared to the other varities. Under the Small Scale Industries Scheme, during the year 1971-72, a detailed survey of Small Scale Industries in urban areas has been taken up and during the current year, the survey results will be tabulated, analysed and report prepared. Under the World Agricultural Census, information on the number and size of holdings, holding-wise land utilisation, irrigation and cropping pattern has been collected during 1971-72 in respect of all operational holdings in Andhra Pradesh. The data reported in Holding forms are being scrutinised, coded and transferred to Punch Cards. The tabulation and processing of the data will be done with the assistance of the Computer. The provision proposed during 1972-73 is intended to meet the cost of supervisory staff, Punch Operators, Coders and hire charges of the Computer.

The Timely Reporting of Agricultural Statistics Scheme is designed to reduce the time-lag in the release of area and out-turn data of important crops grown in the State together with particulars of irrigation and area under High Yielding Varieties of crops in the State.

CONCLUSION

Apart from the schemes which were initiated in the earlier plans to improve the data base for planning and policy purposes, some of the important new schemes which were taken up in the last 2 or 3 years and for which some provision has been made in the budget for 1972-73 are the following.

Sate Plan Schemes :

1. Survey on distributive trade.
2. Family living surveys among industrial working class in six industrial centres of the State.

Centrally Sponsored Schemes :

1. The rural debt and investment survey.
2. Scheme for timely reporting of agricultural statistics.
3. Survey on small scale industrial units.
4. World Agricultural Census.

The scheme for timely reporting of agricultural statistics ensures the timeliness of the estimates of area and production of principal crops which would be useful for formulating production and procurement policies, while all the other schemes were designed to provide essential information required for planning and policy purposes. The World Agricultural Census which would provide information on operational holdings in the State would be useful both in formulating land reforms policies as well as agricultural development programmes.

(b) PRESERVATION AND TRANSLATION OF ANCIENT MANUSCRIPTS

The State Archives is a repository of the administrative and historical records of the State. Its activities include the publication of rare and ancient manuscripts. It helps research scholars in salvaging the heritage of the past from the old records. It offers fellowships for research in various topics. It has been decided to offer three full-time and three part-time fellowships every year for research bearing on topics of administration in collaboration with the three Universities in this State. On the preservation side it has a mending and binding section, carton box manufacturing section and Photographic wing. A regional office of State Archives will be opened at Tirupati during the current year. The Oriental Manuscripts Library and Research Institute which was established in 1968 has been collecting rare and valuable manuscripts in the entire State and making them available for research scholars. It has also undertaken the publication of several ancient manuscripts. A sum of Rs. 7,54,700 has been provided under non-Plan and Rs. 2,40,000 under Plan during this year for State Archives and Oriental Manuscript Library and Research Institute.

ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనికేషన్లు, భవనాలు

సభాపతి మహాశయా :

డిమాండు "XXXIII పబ్లిక్ వర్క్స్" క్రింద రూ. 19,59,74,000 లకు మించని మొత్తాన్ని "LI పబ్లిక్ వర్క్సుపై పెట్టుబడి వినియోగం" క్రింద రూ. 5,48,46,900 లకు మించని మొత్తాన్ని 1972-73 సంవత్సరానికి మంజూరు చేయవలసిందిగా సభవారిని కోరుతున్నాను.

ఈ డిమాండ్లలో ప్రణాళికేతర ఖర్చు క్రింద రోడ్ల నిర్వహణ కోసం రూ. 594,10 లక్షలు, భవనాల నిర్వహణకోసం 101.22 లక్షలు, ప్రణాళిక ఖర్చు క్రింద రోడ్లకు సంబంధించిన మౌలిక పనులకోసం రూ. 846.00 లక్షలు భవనాలకు సంబంధించిన మౌలిక పనులకోసం రూ. 127.80 లక్షలు కేటాయించబడింది.

కమ్యూనికేషన్లు

రోడ్ల విషయంలో రాష్ట్ర రహదారులు, పెద్దతరహా జిల్లా రోడ్లు, ఇతర జిల్లా రోడ్లు, రాష్ట్ర రోడ్లు, వంతెనలకుతోడు జాతీయ రహదారుల నిర్మాణానికి, నిర్వహణకు సంబంధించిన పనులను శాఖ చూస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల నిడివి :

31-3-1971 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారులలో సహా మొత్తం రోడ్ల నిడివి 14,316 మైళ్లు ఉన్నది. వాటి వివరాలు ఏవంటే :

	ఆంధ్ర	తెలంగాణా	మొత్తం
జాతీయ రహదారులు	962	494	1.456
రాష్ట్ర రోడ్లు	9,370	3,490	12,860

జాతీయ రహదారులు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగుండా 5 జాతీయ రహదారులు పోతున్నాయి. ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన రోడ్లు. జాతీయ రహదారుల పనులను నిర్వహించడంకోసం రాష్ట్రానికి ఏజెన్సీ ఖర్చుల క్రింద 7½ శాతం చెల్లించబడుతున్నది. వీటికోసం కేటాయించిన నిధులకు రాష్ట్ర ఆర్థిక, వ్యవహారాలకు సంబంధం లేదు కాబట్టి వీటిని రాష్ట్ర బడ్జెటులో చూపలేదు.

ప్రస్తుతం రాష్ట్రంలోని జాతీయ రహదారుల పరిస్థితి సంతృప్తికరంగా లేదు. కేంద్ర ప్రభుత్వం చాలినన్ని నిధులను కేటాయించనందువలన వీటి అభివృద్ధివల్ల ఎక్కువ శ్రద్ధ చూపడానికి వీలులేకపోయింది. 1947 కు పూర్వం రాష్ట్రంలోని స్థానిక సంస్థల నియంత్రణలో ఈ రోడ్లు ఉండేవి. నిధులు లభించిన మేరకు రోడ్ల ప్రమాణం బొటాబొటిగా నిర్వహించబడుతుండేది. ఆంధ్రప్రాంతంలోని జాతీయ

రహదారుల సక్రమ నిర్వహణ, అభివృద్ధికి సంబంధించిన ఆర్థిక బాధ్యతలను 1947 లో కేంద్ర ప్రభుత్వం చేపట్టింది; హైదరాబాదు రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణా ప్రాంతంలో కూడ 1950 లో ఈ బాధ్యత చేపట్టబడింది. జాతీయ రహదారుల నిర్వాహణ, అభివృద్ధి సంబంధించిన ఆర్థిక బాధ్యతలను స్వీకరించిన తర్వాతకూడ జాతీయ రహదారుల సరియైన ప్రమాణానికి ఈ రోడ్లను తీసుకురావడానికి వీలులేకపోయింది.

1968 లో జాతీయ రహదారుల్లో ఉన్న లోటుపాట్లను గురించి పెద్ద ఎత్తున నిర్ధారణలు జరిపారు. కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇంజనీర్ల బృందం సంయుక్తంగా ఒక్కొక్క రోడ్డును గురించి పరిశీలన జరిపి, లోటుపాట్ల విషయంలో సమగ్రమైన విశ్లేషణ చేశారు. తక్కువ స్థాయి రోడ్లు, సరిపోని నిర్మాణాలు, ఇరుకైన బాటలు, బలం తక్కువ ఇరుకు ఎక్కువగల కల్వర్టులు, బలహీనమైన వంతెనలు, అక్కడక్కడ కలవని రోడ్లు, వంతెనలు లేకపోవడం మున్నగు వివిధ రకాలైన లోటుపాట్లు కనిపించాయి. 1968 లో నిర్ధారణ చేసిన ఈ లోటుపాట్లను ఆధారం చేసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ రహదార్ల అభివృద్ధి పనులకోసం రూ. 40 59 కోట్లు ఖర్చు కాగల నాల్గవ ప్రణాళికా ముసాయిదా నొకదానిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖకు సిఫారసు చేసింది. అయితే నాల్గవ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో రూ. 37.00 కోట్లు ఖర్చు కాగల కార్యక్రమాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం సూచించింది. నాల్గవ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వజూపే రూ 37 00 కోట్లు ఈ క్రింద ఉద్దేశించిన కార్యక్రమాల మీద ఖర్చు చేయడం జరుగుతుంది :

వరుస సంఖ్య	పథకం పేరు	రోడ్డు నిడివి లేదా నెంబర్లు	అంచనా ఖర్చు (రూ. లక్షలలో)
(1)	(2)	(3)	(4)
ఎ.	రోడ్డు పనులు		
1.	రోడ్లు కలవని తావులలో నిర్మాణం	లేదు	లేదు
2.	తక్కువ స్థాయి రోడ్లను మెరుగు పర్చడం	.... 34 మైళ్లు	36.00
3.	సింగిల్ లైను రోడ్డును డబుల్ లైనుగా వెడల్పు చేయడం, పటిష్టం చేయడం	.... 335 మైళ్లు	1,370.00
4.	ఇప్పుడు బలహీనంగా ఉన్న డబుల్ లైను భాగాలను పటిష్టం చేయడం	113 మైళ్లు	169.00
5.	డిప్పులు, కాజ్వేలకు బదులు క్రొత్తగా కల్వర్టులను నిర్మించడంతోసహా ఇప్పుడున్న కల్వర్టులను వెడల్పు చేయడం	2,991	216.00

(1)	(2)	(3)	(4)
6	రోడ్లను డబుల్ లైను రోడ్డుగా వెడల్పు చేయడం (పటిష్ఠం చేయకుండానే)	376 మైళ్లు	470.00
7	జన సమ్మర్దంగా ఉన్న పట్టణాల చుట్టూ బైపాస్ నిర్మాణం	11	234.00
8.	క్రొత్తగా ఎగువ/దిగువ వంతెనల నిర్మాణంతోసహా రైల్వే లెవల్ క్రాసింగులకు బదులు ఎగువ/దిగువ వంతెనల నిర్మాణం	9	108.00
9.	రోడ్లను నాల్గు లేన్ల రోడుగా వెడల్పు చేయడం	25 మైళ్లు	250.00
10	వివిధ పద్దులు	—	ఏక మొత్తం
11.	రోడ్ల నిర్మాణంలో ఉపయోగించే యంత్రాంగం, సరంజామా	—	ఏక మొత్తం

బి. వంతెన పనులు

(1)	(2)	(3)	(4)
12.	కొట్టుకుపోయిన పెద్ద తరహా వంతెనల నిర్మాణం....	1	35.00
13.	మునిగిపోయే వంతెనలు/కాజ్వేలు/డిప్పులు బదులు ఎత్తైన వంతెనల నిర్మాణం	7	130.00
14.	ఇప్పుడు బలహీనంగా ఉన్న పెద్ద తరహా వంతెనలు తిరిగి నిర్మించడం/వెడల్పు చేయడం	16	257.00
15.	చిన్న తరహా వంతెనలు తిరిగి నిర్మించడం/వెడల్పు చేయడం	284	183.00
	మొత్తం		3,768.00
	లేదా ఇంచు మొత్తం		37.00 (కోట్లు)

నాల్గవ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు మంజూరు చేసిన వాటిలో ప్రధానమైన పెద్దతరహా వంతెనలు, బైపాసులు కొన్ని ఈ దిగువ తెలుపబడ్డాయి :

(రూ. లక్షలలో)

1.	అనంతపూరు జిల్లాలోని బి.సి.సి. రోడ్డు 71/3-7 మైలు దగ్గర పాటిడివద్ద పెన్నా నదిమీద వంతెన	44.17
2.	శ్రీకాకుళం జిల్లాలో ఎం.సి.రోడ్డు 550/0 మైలువద్ద నాగావళి మీద వంతెన	82.50
3.	విశాఖపట్టణం జిల్లాలో ఎం. సి. రోడ్డు 508/3 మైలు వద్ద గోస్తనీ మీద వంతెన	36.01
4.	తూర్పు గోదావరి జిల్లాలో ఎం. సి. రోడ్డు 124/1-2 మైలువద్దకు కలుపు రోడ్డుతోసహా తాండవ మీద వంతెన.	32.75
5.	గుంటూరువద్ద ఎన్. హెచ్. నెం. 5 మీద బైపాసును నిర్మించడం, కంకర వేయడం	53.18
6.	18/0 నుండి 30/0 వరకు హైదరాబాదు షోలాపూర్ రోడ్డును వెడల్పు చేయడం, పటిష్ఠం చేయడం.	39.11
7.	హైదరాబాదు-కర్నూలు రోడ్డులో 50/0 మైలునుండి 75/0 వరకు రెండు లైన్లలో వెడల్పు చేయడం, పటిష్ఠం చేయడం. ..	30.65
8.	ఎన్.హెచ్.వి రోడు ఎన్.హెచ్ 9 లో ఉన్న డబుల్ లైను విభాగాన్ని 52/0 మైలునుండి 74/2 వరకు పటిష్ఠం చేయడం.	65.36
9.	యం. సి. రోడ్డు ఎన్. హెచ్. 5 ను 565/0 మైలు నుండి 575/0 వరకు వెడల్పు చేయడం, పటిష్ఠం చేయడం.	34.88
10.	యం. సి. రోడు ఎన్. హెచ్. 5 ను 532/0 మైలు నుండి 514/0 వరకు వెడల్పు చేయడం, పటిష్ఠం చేయడం.	40.09
11.	యం. సి రోడు ఎన్. హెచ్. 5 ను 585/0 మైలు నుండి 595/0 వరకు వెడల్పు చేయడం. పటిష్ఠం చేయడం. ..	36.49
12.	యం. సి. రోడ్డు ఎన్. హెచ్. 5 ను 33/0 మైలు నుండి 52/0 వరకు వెడల్పు చేయడం, పటిష్ఠం చేయడం.	44.63
18.	హైదరాబాదు-కర్నూలు రోడ్డును 100 మైలు నుండి 125/0 వరకు రెండు మార్గాలకు క్యారేజి మార్గాన్ని వెడల్పు చేయడం. ...	24.09

పై వాటికి అదనంగా, 4వ ప్రణాళికలో ఈ క్రింది బైపాసులు, పెద్ద తరహా వంతెనలు చేర్చబడినాయి :

	(రూ. లక్షలలో)
1. ఎన్. హెచ్. 5 పై అనకాపల్లివద్ద బైపాసుతోసహా శారదపై వంతెన.	50.00
2. హైదరాబాదు-నాగపూర్ రోడ్డు 157.1 మైలులో కడెంపై వంతెన.	30.00
3. ఎన్. హెచ్. 7 పై అనంతపూరువద్ద బైపాసు ఏర్పాటు చేయడం, కంకర వేయడం.	45.00
4. ఎన్. హెచ్. 5 పై నెల్లూరువద్ద బైపాసు ఏర్పాటు చేయడం, కంకర వేయడం.	25.00
5. విజయవాడవద్ద ఎన్. హెచ్. నెం. 5, 9 లను కలిపే బైపాసు రోడ్డు.	50.00

నాలుగవ ప్రణాళికలో నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం మద్రాసు-బెంగుళూర్ రోడ్డు ఎన్. హెచ్. నెం. 4, మద్రాసు-కలకత్తా రోడు ఎన్. హెచ్. నెం. 5. షోలాపూర్-విజయవాడ ఎన్. హెచ్. నెం. 9, కొంతవరకు ఎన్. హెచ్. నెం. 43. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మేరకు విజయనగరం-జగదలపూరురోడ్డు—ఇవన్నీ రెండు లేన్ల రవాణామార్గంగా మార్చబడ్డాయి. ఎన్. హెచ్. నెం. 7, ఎన్. హెచ్. నెం. 43 కు సంబంధించిన బకాయి పనులు 5 వ ప్రణాళికలో చేపట్టబడతాయి.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటి 3 సంవత్సరాలలోను ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ రహదార్ల అభివృద్ధికోసం రూ. 8.308 కోట్లు ఖర్చయింది. కేంద్ర ప్రభుత్వం ఏటేటా చేసిన కేటాయింపులు ఈ క్రింద తెలుపబడ్డాయి :

	కేటాయించిన పైకం (రూ. లక్షలలో)	ఖర్చుచేసిన పైకం (రూ. లక్షలలో)
1969-70	77.69	72 74
1970-71	203.00	239 23
1971-72	550.00	564.81

జాతీయరహదార్ల అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1972-73 లో రూ. 10.00 కోట్లకు తక్కువకాకుండా గ్రాంటును విడుదల చేయవచ్చునని ఆశించబడుతున్నది.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోను ఈ క్రింద వంతెనల పని పూర్తయింది:

	(రూ. లక్షలలో)
1. ఎన్. హెచ్. నెం. 7 హైదరాబాదు—నాగపూర్ రోడ్డులో 36/7 మైలు వద్ద కాజ్వేబదులు వంతెన నిర్మాణం.	8.95
2. ఎన్. హెచ్—ఎం. సి. రోడ్డు 628/1—2 మైలువద్ద రోడ్డు డిప్పుమీద వంతెన నిర్మాణం.	6.49
3. ఎన్. హెచ్. 5 ఎం. సి. రోడ్డు 628/5—6 మైలు వద్ద రోడ్డు డిప్పుమీద వంతెన నిర్మాణం.	6.35
4. ఎన్ హెచ్. ఎం. సి. రోడ్డు 219/4 మైలువద్ద వంతెన నిర్మాణం.	5.01
5. హైదరాబాదు—విజయవాడ రోడ్డు 77/8 మైలు వద్ద వంతెన నిర్మాణం.	5.23

ప్రణాళికేతర పథకం (మౌలిక) కేంద్ర రోడ్డు నిధి పనులు:

కేంద్రప్రభుత్వం కేంద్ర రోడ్డు నిధిని ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం విధించే మోటారు స్పిరిటు పన్నులతో ఈ నిధి యేర్పడుతుంది. ఆ విధంగా సమకూరిన పైకాన్ని కేంద్ర ప్రభుత్వం తాను ఆమోదించిన పనులగురించి ఒక్కొక్క రాష్ట్రానికి విడుదల చేస్తుంది. నాల్గవ ప్రణాళికాకాలంలో కేంద్ర ప్రభుత్వం రూ. 246.57 లక్షలు ఖర్చయ్యే ఈ క్రింద తెల్పిన 12 క్రొత్త పనులను ఆమోదించింది.

పని పేరు	అంచనా ఖర్చు (రూ. లక్షలలో)
1. మారేడుమిల్లి—చింతూరు రోడ్డును మెరుగుపర్చడం.	22.20
2. రాజమండ్రి—మారేడుమిల్లి రోడ్డులో 49/1 మైలువద్ద వంతెన, మారేడుమిల్లి—చింతూరు రోడ్డులో 7/8, 9/5, 10/0 మైళ్ళవద్ద కల్వర్టుల నిర్మాణం.	5.46
3. మధిర—యెర్రుపాలెం రోడ్డులో 9/2 మైలు వద్ద కట్లేరు మీద వంతెన నిర్మాణం.	16 521
4. పోతలపేట—నాయిడుపేట రోడ్డు 0/4 మైలువద్ద వంతెన నిర్మాణం.	4.746
5. హైదరాబాదు—బెంగుళూరు రోడ్డులో గిల్లుసాగర్ (మంత్రాలయం)వద్ద తుంగభద్రమీద వంతెన నిర్మాణం.	44 75

		అంచనా ఖర్చు (రూ. లక్షలలో)
6. ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరునుండి మధ్యప్రదేశ్‌లోని కుంటవరకు సి. డి. పనులతోసహా రోడ్డు నిర్మాణం.	....	10.84
7. ఏలూరు కైకలూరు రోడ్డులో పెదయెర్రగాడిమీద వంతెన నిర్మాణం.	....	36.62
8. చింతూరు_నెల్లిపాక రోడ్డుమీద చిన్న వంతెనల నిర్మాణం.	....	9.52
9. గొల్లగుట్టనుంచి బిరవోలు మీదుగా నంచివర్గం వరకు రోడ్డు నిర్మాణం.	....	8.00
10. ఆసీఫాబాద్_సిర్పూరు రోడ్డులో 4 వ మైలులో సిహెచ్. 187 వద్ద పెద్దవాగుమీద ఒక్కొక్కటి 105 అడుగుల ఎడంలో 9 అరల ఆర్.సి.సి.టి./బీము వంతెన నిర్మాణం.	....	45.00
11. కడప_బల్లపల్లి రోడ్డును 86/0 కి. మీటర్ల నుంచి 111/0+13 వరకు మెరుగుపరచడం.	....	17.50
12. గుంటూరు_అమరావతి రోడ్డులో 8/4 మైలు నుంచి తాడికొండ, రాయపూడి మీదుగా మంగళగిరి వరకు గల రోడ్డును మెరుగుపరచడం.	....	29.90

ఈ కార్యక్రమంక్రింద ఈ క్రింది ప్రధానమైన పనులు కొనసాగుతున్నాయి :

(1) మారేడుమిల్లి_చింతూరు రోడ్డును మెరుగుపర్చడం.

(2) ఏలూరు_కైకలూరు రోడ్డులో పెదయెర్రగాడిపైన వంతెన నిర్మాణం.

(3) కంచెకచర్లనుండి కుదాలి మీదుగా వత్సవాయి రోడ్డును వేయడం, కంకర వేయడం.

(4) ఉండియాల_మరిగాల రోడ్డు నిర్మాణం.

అంతరాష్ట్ర లేదా ఆర్థిక ప్రాధాన్యంగల రాష్ట్ర రోడ్లు :

ఈ పథకం క్రింద 100% ఆర్థిక రుణ సహాయంగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం సహాయక గ్రాంటు అదంజేస్తుంది. పని పూర్తికాని మూడు పథకాలను పూర్తి చేయటానికి గాను కేంద్ర ప్రభుత్వం నుంచి 1970_71 లో రూ. 38.39 లక్షల రుణం తీసుకోబడింది. ఈ పనులు కొనసాగుతున్నాయి.

100% ఋణ సహాయం నుండి సహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం క్రొత్తగా ఈ క్రింది మూడు పథకాలను ఆమోదించింది :

1.	యాదగిరి—రాయచూరు రోడ్డు	20.00 లక్షలు
2.	అశ్వారావుపేట—భద్రాచలం రోడ్డు	25.00 ,,
3.	కొత్తగూడెం—లంకంపల్లి రోడ్డు	25.00 ,,
		70.00 ,,

సవివరమైన పర్యాప్తులు జరిపిన మీదట ఈ పనులన్నిటినీ ఈ ఏడాదే నిర్వహించడం జరుగుతుంది.

ప్రభుత్వ రోడ్లకు సంబంధించి రాష్ట్ర ప్రణాళిక :

1971-72 సంవత్సరం ప్రణాళికలో పి.డబ్ల్యు.డి. రోడ్లకోసం రూ. 273.03 లక్షలు కేటాయించబడింది. తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకాలకోసం కేటాయించిన రూ. 10 లక్షలు కూడా పై మొత్తంలో చేరి వున్నది. కాగా ప్రాంతంవారీ చేసిన ఖర్చులు ఈ క్రింది విధంగా వున్నాయి :

ప్రాంతం	మామూలు ప్రణాళిక కేటాయింపు ఖర్చు రూ. లక్షలలో	ప్రత్యేక అభివృద్ధి కేటాయింపు ఖర్చు రూ. లక్షలలో	మొత్తం
ఆంధ్ర :	218 03	—	218.03
తెలంగాణా :	50.00	10.00	60.00
	268.03	10 00	278.03

ఆంధ్ర ప్రాంతానికి చేసిన రూ. 218.03 లక్షల కేటాయింపులో రాజమండ్రి వద్ద గోదావరి మీద నిర్మించిన రోడ్డు రైలు వంతెనకు చేసిన రూ. 103 లక్షలు కేటాయింపు చేరుతుంది.

1971-72 లో క్రింది ప్రధానమైన వంతెనలు పూర్తి చేయబడ్డాయి :

(రూ. లక్షలలో)

(1)	కరీంనగరు జిల్లా వెంకటాపూరు—మహదేవపూరు రోడ్డులో మానేరు నదిపై వంతెన నిర్మించడం	40.50
(2)	కృష్ణా జిల్లా ఏలూరు — కైకలూరు రోడ్డుపై చినఎడ్లగాడివద్ద వంతెన నిర్మాణం	14.81
(3)	తూర్పు గోదావరి జిల్లా పెనుగుదురు—నర్సాపురపేట రోడ్డు ⅛ మైలు వద్ద వంతెన	2.40
(4)	వరంగల్లు జిల్లా జనగామ—దుద్దెడ రోడ్డుపై మిగులు సి. డి. పనులు.	4.50

1972-73 వార్షిక ప్రణాళికలో రూ. 286 లక్షలు కేటాయించబడింది. దీనికి సంబంధించిన వివరాలు ఏమిటంటే —

(రూ. లక్షలలో)

(ఎ)	రాజమండ్రివద్ద రోడ్డు-రైలు వంతెన	..	88.00
(బి)	కోస్తా ఆంధ్రప్రాంతంలో ప్రణాళికా పనులు	....	94.16
(సి)	రాయలసీమ ప్రాంతంలో ప్రణాళికా పనులు	....	44.69
(డి)	తెలంగాణా ప్రాంతంలో ప్రణాళికా పనులు	...	59.15
		మొత్తం	286.00

ఈ క్రింది ప్రధానమైన పనులు సాగుతున్నాయి :

(రూ. లక్షలలో)

విశాఖపట్నం జిల్లా

1. గాజువాక-పంచదర్ల-ఎలమంచిలి రోడ్డుపై కొత్తూరు గ్రామం దగ్గర శారదానదిపై కాజువే 12.00
2. అనకాపల్లి-మాడుగుల రోడ్డును మెరుగుపర్చటం 5.00
3. అనకాపల్లి-చిట్టివలస రోడ్డును మెరుగుపర్చటం 10.00

తూర్పు గోదావరి :

4. రాజమండ్రివద్ద గోదావరినదిపై రోడ్డు-రైలు వంతెన కలుపు రోడ్డు వేయటం 160.00

కృష్ణా :

5. గుడివాడ, చల్లపల్లి, నాగాయలంక రోడ్డులో పామర్రు-చల్లపల్లికి మధ్య రోడ్డు మెరుగుపర్చటం 19.11

గుంటూరు :

6. పాత మద్రాసురోడ్డు 18/4 మైలువద్ద వంతెన 9.00

ఒంగోలు :

7. మూసీనదిపై ఒంగోలు-నంద్యాల రోడ్డు 148/5 మైలువద్ద వంతెన 12.37

(రూ. లక్షలలో)

కర్నూలు :

8.	చిత్తూరు-కర్నూలు రోడ్డు 247/4 కి.మీ. నుండి 281/4 కి.మీ. వరకు మెరుగుపర్చటం	....	18.00
9.	ఢోన్ నుండి రాయలచెరువుకు రోడ్డు వేయడం	....	7.00
10.	కోడుమూరునుండి లద్దగిరి మీదుగా ఎల్దుర్తి రోడ్డులో హంద్రి నదిపై కాజ్‌వే	....	12.53

కడప :

11.	కడప-కోడూరు, రేణిగుంట రోడ్డును మెరుగు పర్చటం	....	15.00

ఖమ్మం :

12.	మునేరు నదిపై వంతెన నిర్మాణంతోసహా బయ్యారం నుండి గుండ్రాత్తి మడుగు రోడ్డు నిర్మాణం	....	14.00
13.	మారేడుమిల్లి-చింతూరు రోడ్డులో శబరిపై వంతెన	....	47 00
14.	భద్రాచలం, చంద్రుపట్ల రోడ్డు 30/3-6 మైలువద్ద తలిపెరపై కాజ్‌వే	....	6.95
15.	బూర్గుంపాడు-మేటూరు నాగారం రోడ్డు నిర్మాణం	...	38.10

నల్గొండ :

16.	నిడిమనకల్లు నుండి దంతాలపల్లికి రోడ్డు వేయడం	....	20.00

మహబూబ్‌నగరు :

17.	వనపర్తి రోడ్డులోను, ఆత్మకూరు-కొత్తపల్లి-వడ్డమాను రోడ్డుపై వడ్డమాను వద్దను, కాజ్‌వేల నిర్మాణం	....	5.50

నిజామాబాద్ :

18.	నవీపేట-నందిపేట రోడ్డులో 9/6 మైలు వద్ద పులాంగు నదిపై కాజ్‌వే	....	4.78

ఆదిలాబాద్ :

19.	పెంబి వద్ద కడం నదిపై వంతెన	....	12.00
20.	ఉట్నూరు నుండి ఇందనపల్లికి రోడ్డువేయడం	....	26.00
21.	జవల నుండి పోనారికి రోడ్డు నిర్మించడం	....	9.62

రాకపోకలు అధికంగా ఉండే ప్రస్తుతంఉన్న ప్రధానమైన రోడ్లను పటిష్టవంతం చేయడానికి, మరికొన్ని వంతెనలు నిర్మించడానికి 1971-72లో 70 క్రొత్త పనులు వార్షిక ప్రణాళికలో చేర్చబడ్డాయి. 72-73 ప్రణాళికలో మరి ఆరు క్రొత్త పనులు చేర్చబడ్డాయి.

చక్కెర ఫ్యాక్టరీలకు రోడ్లు :

3.103 మైళ్ళ మొత్తం పొడవు చక్కెర ఫ్యాక్టరీ మండల ప్రాంతాల క్రిందికి వస్తుంది. వీటిలో 1,546 మైళ్లు జిల్లా పరిషత్తు రోడ్లు. 1.557 మైళ్లు ప్రభుత్వ రోడ్లు.

1971-72 లో చెరకు కొనుగోలు పెస్సునుండి 1.51 లక్షల బడ్జెటు కేటాయించబడింది. చెరకు సెస్సునుండి, చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతాలలో ఉండే రోడ్ల అభివృద్ధికోసం ప్రభుత్వం రూ. 50.00 లక్షలు కేటాయించడం జరుగుతున్నది. చెరకు ప్రాంతంలో ప్రభుత్వ రోడ్లకుగాను ఈ మొత్తం నుండి యీ సంవత్సరం (72-73 నుండి) రూ. 10.00 లక్షల కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పథకం క్రింద సమకూర్చబడిన నిధులతో, రాకపోకల తీవ్రత చాలా అధికంగా వుండే ప్రధానమైన కొన్ని రోడ్లకు సిమెంటు కాంక్రీటు వేయడానికి ప్రతిపాదించబడింది. 1971-72 లో చేపట్టి 1972-73 లో కూడా కొనసాగిస్తున్న పనులు ఈ దిగువ యివ్వబడ్డాయి :

1. సామర్లకోట-ప్రత్తిపాడు రోడ్డులో 0/0 మైలు నుండి 5/0 మైలువరకు సిమెంటు కాంక్రీటింగు,
2. 4/0 నుండి 8/0 వరకు దమ్మెన - లంకలకోడేరు రోడ్డు సిమెంటు కాంక్రీటింగు.
3. 0/0 నుండి 5/1 మైలువరకు వల్లూరు - ఉయ్యూరు రోడ్డు సిమెంటు కాంక్రీటింగు.

ఈ పథకం క్రింద 1972-73 లో రూ. 10 లక్షలు వ్యయపరచడానికి ప్రతిపాదించబడింది.

జిల్లా పరిషత్తు రోడ్లను రోడ్లు, భవనాలశాఖ నియంత్రణలోనికి తీసుకురావడం :

1970 లో మొత్తం 502 మైళ్ళ పొడవుగల రోడ్లు జిల్లా పరిషత్తుల నుండి రోడ్లు, భవనాలశాఖ నియంత్రణ క్రిందకు తీసుకోవడానికి ఉత్తరువు చేయబడింది. 1971 లో 13 మైళ్ళ పొడవు మొత్తం స్థానిక సంస్థలనుండి యీ శాఖ నియంత్రణ క్రిందకు తీసుకోవడానికి ఉత్తరువు చేయబడింది.

ఈ రోడ్ల స్థాయిని పెంచడానికి రూ. 431.19 లక్షం అనావృత గ్రాంటు. వాటి నిర్వహణకు సంవత్సరానికి రూ. 22.82 లక్షం గ్రాంటు అవసరమవుతుంది,

నిర్వహణ గ్రాంటుతోబాటుగా రోడ్ల బదిలీకి అంగీకరిస్తూ జిల్లా పరిషత్తుల నుండి తీర్మానాలు అందని కారణంగా శాఖ ఈ రోడ్లను నియంత్రణ క్రిందకు తీసుకోవడంలో వాస్తవంగా కొంత జాప్యం జరిగింది. ఇంతవరకు 13 జిల్లా పరిషత్తులు మాత్రమే తీర్మానాలను ఆమోదించాయి. ఈ జిల్లా పరిషత్తులనుండి రోడ్లను తీసుకోవడానికి చర్య తీసుకోబడింది. త్వరలోనే రోడ్లను నియంత్రణ క్రిందికి తీసుకోవడానికి మిగతా జిల్లా పరిషత్తులనుండి తీర్మానాలు పొందడానికి చర్యలుకూడా తీసుకోబడుతున్నాయి.

నియంత్రణ క్రిందకి తీసుకోబడిన రోడ్లను అభివృద్ధి చేయడం కోసం నిధులు సమకూర్చడానికి ప్రభుత్వం మార్గాలకు అన్వేషిస్తున్నది. రోడ్లను మెరుగుపర్చడానికి నిర్వహణకు నిధులు కేటాయించబడని కారణంగా స్థానిక సంస్థలనుండి మరికొన్ని రోడ్లను తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడుతున్నది.

లెవెలు క్రాసింగుల స్థానే రైల్వే ఎగువ/దిగువ వంతెనల నిర్మాణం :

రోడ్లపై వాహనాల రాకపోకలు అధికమవడంతో రైల్వే లైన్లకు అడ్డంగా వుండే లెవెలు క్రాసింగులు అవరోధాలుగా వుంటూ, రోడ్లపై రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఈ ఇబ్బందిని తొలగించడానికి, లెవెలు క్రాసింగులవద్ద ప్రమాదాలను నివారించడానికి ఎగువ/దిగువ వంతెనల నిర్మాణం చేపట్టబడింది రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికిగాను, "రైల్వే భద్రతా నిర్మాణాల నిధి" అని పిలువబడే ఒక నిధిని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1971-72 సంవత్సరాంతానికి మన రాష్ట్రానికి ఈ నిధి క్రింద జరిగిన కేటాయింపు సుమారు రూ. 92.70 లక్షలు. ఈ క్రింద స్థలాల్లో రూ. 96.63 లక్షల అంచనా విలువతో ఎగువ/దిగువ వంతెనల నిర్మాణంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పథకాలను మంజూరు చేసింది :

1. అనకాపల్లి వద్ద దిగువ వంతెన నిర్మాణం.
2. చిత్తూరు–పుత్తూరు రోడ్డుపై ఎగువ వంతెన నిర్మాణం.
3. సామర్లకోట వద్ద ఎగువ వంతెన నిర్మాణం.
4. తాడేపల్లిగూడెం వద్ద ఎగువ వంతెన నిర్మాణం.
5. కొండపల్లి వద్ద ఎగువ వంతెన నిర్మాణం.
6. కుప్పం వద్ద దిగువ వంతెన నిర్మాణం.
7. ఆదోని వద్ద ఎగువ వంతెన నిర్మాణం.

పై వాటికి అదనంగా ఈ క్రింది పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని తయారు చేసింది.

1. కాకినాడలో ఎగువ వంతెన నిర్మాణం.
2. ఖాజీపేటలో ఎగువ వంతెన నిర్మాణం.
3. వికారాబాదులో ఎగువ వంతెన నిర్మాణం.

4. నెల్లూరు దక్షిణ రైల్వే స్టేషను దగ్గర ఎగువ వంతెన నిర్మాణం.
5. హైదరాబాదు-హనుమకొండ రోడ్డులో (జనగాం దగ్గర 58/4 మైలు వద్ద ఎగువ దిగువ వంతెన నిర్మాణం.
6. శ్రీకాకుళం-పాలకొండ రోడ్డులో ఆముదాలవలస దగ్గర 7/6 మైలు వద్ద ఎగువ దిగువ వంతెన నిర్మాణం.

1971-72 బడ్జెటు అంచనాలలో రూ 11 లక్షలు కేటాయించబడింది. 1972-73 లో రూ. 36.76 లక్షలు ఖర్చు చేయడానికి ప్రతిపాదించబడింది.

శాఖ పరంగా పనుల నిర్వహణ :

రిట్రెంచి అయిన ఇంజనీర్లలో కొంత మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు, పనుల నాణ్యత పెంచేందుకు గాను రోడ్లు, భవనాల శాఖ ద్వారా కొన్ని పనులు జరిపించాలని 1968-69 లో ప్రభుత్వం ఉత్తరువు చేసింది. 1970-71 సంవత్సరానికి రూ. 250.00 లక్షల ఖర్చుతో శాఖ పరంగా పనులు అమలుపరచబడినాయి. 1971-72 లో అధిక టెండర్లు పంపిన లేక టెండర్లు లేనటువంటి పనులకు సంబంధించి శాఖ పరంగా పనుల నిర్వహణ పరిమితం చేయబడింది.

ఆదివాసీ ప్రాంతాలలో రోడ్లు :

1971-72 కు, ఆదివాసీ అభివృద్ధి ప్రణాళిక క్రింద కొనసాగుతున్న పనులపై ఖర్చు చేయటానికి గాను ఆంధ్ర ప్రాంతానికి రూ. 27.10 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి 9.00 లక్షలు కేటాయించబడింది. తెలంగాణా ప్రాంతంలో ఈ పనులకు గాను గ్రాంటుల కేటాయింపుకు ఆంధ్రప్రదేశ రోడ్డు రవాణా సంస్థ అంగీకరించనందు మూలంగా పనులు ఆపుచేయబడ్డాయి. ఆంధ్ర ప్రాంతంలో కొనసాగుతున్న పనులు, తెలంగాణా ప్రాంతంలో ఆపుచేయబడిన పనులు ఈ దిగువ ఇవ్వబడ్డాయి :

ఆంధ్ర ప్రాంతం :

	అంచనా మొత్తం (రూ. లక్షలలో)
విశాఖపట్నం జిల్లా :	
1. శరభన్న పాలెంనుండి పెదవలసకు రోడ్డును వేయడం, కంకర వేయడం	7 22
2. పాడేరునుండి అరకుకు మామూలు కాలంలో పనికివచ్చే రోడ్డు వేయడం	9.00
3. పాడేరునుండి లోతుగడ్డ వరకు రోడ్డుకు కంకర వేయడం. ...	12.24
శ్రీకాకుళం జిల్లా :	
1. ముశిగూడనుండి దొడ్డికల్లు – చిన గీవర, బొడ్డిడి, గోపికమీదుగా మీరపాడుకు రోడ్డు	17.40

		అంచనా మొత్తం (రూ. లక్షలలో)
2. కురుపాం_గునుపురం రోడ్డును కలుపుతూ మీగడనుండి రోడ్డును వేసి కంకర వేయడం	....	7 00
3. వీరఘట్టం_దొన్నాయి రోడ్డుకు మరమ్మత్తులు	....	18.20
4. అవిరి_పెదగొత్తిలి రోడ్డు వేయడం, కంకర వేయడం (8 మైళ్ళు)	....	9.26
5. కేసారపురం నుండి వంగరకు రోడ్డు వేయడం, కంకర వేయడం (3 మైళ్ళు)	....	5.80
6. వంగర_కేసరి రోడ్డు వేయడం, కంకర వేయడం (2 మైళ్ళు)	...	5.00
7. అమితి_శివలస 0/0 కి మీ నుండి 3/2 కి.మీ వరకు రోడ్డు వేయడం, కంకర వేయడం	....	4 00
8. గుమడ_కరం రోడ్డు వేయడం, కంకర వేయడం	....	4.06
